RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సి ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 61 పేజీలు: 08 శనివారం 16 ఆగస్టు 2025

## స్త్రీ శక్తి పథకంతో

### మహిళలకు ఆర్థిక భరోసా



ప్రజా గొంతుక డెస్క్ విద్యార్థినులకుగాని, మహిళలకుగాని ఉచిత బస్సు ప్రయాణం పథకంతో నెలకు రూ.1500 నుంచి రూ.2 వేల మేర పొదుపు చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం. మహిళలతో మాట్లాడుతున్నపుడు వారి కళ్లలో ఆనందం చూస్తున్నాం.'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం అంటే కేవలం రవాణా మాత్రమే కాదు.. వారి భద్రతకు తగిన విధంగా భరోసా ఇచ్చే గొప్ప పథకం అని, అందుకే ఈ పథకానికి స్త్రీ శక్తి పథకంగా పేరు పెట్టడం జరిగింది'అని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చెప్పుకొచ్చారు. సూపర్ సిక్స్ హామీలో కీలకమైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం అయిన స్త్రీ శక్తి పథకాన్ని సీఎం చంద్రబాబు నాయుడుతో కలిసి పవన్ కళ్యాణ్ శుక్రవారం ప్రారంభించారు

## ఎవరికీ తలొగ్గం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ పోరాటమే నీటి కోసం జరిగిందని, కృష్ణ, గోదావరి జలాలలో తమకు రావాల్సిన వాటా కోసం పోరాటం చేస్తామని, ఈ పోరాటంలో ఎవరి ఒత్తిడికి లొంగేది లేదని స్పష్టం చేశారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల పక్షాన తాను నిలబడి కృష్ణ గోదావరి జనాల కోసం కొట్లాడతానని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.



## చైనాలో రోబో ఒలింపిక్స్




ప్రజా గొంతుక డెస్క్ మనుషులకేనా.. మాకూ ఉల్లాసం కావాలంటున్నాయేమో మర మనుషులు. అందుకేనేమో చైనాలో హ్యూమనాయిడ్ రోబోలకు ఒలింపిక్ క్రీడలు నిర్వహిస్తున్నారు.తొలిసారి జరుగుతున్న వరల్డ్ హ్యూమనాయిడ్ రోబో గేమ్స్‌లో 16 దేశాలకు చెందిన దాదాపు 280 జట్లు పాల్గొన్నాయి. వీటిలో రోబోలు ఫుట్‌బాల్, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, టేబుల్ టెన్నిస్‌తోపాటు.. ఔషధాలను గుర్తించడం, వస్తువులను తీసుకెళ్లడం, క్లీనింగ్ సర్వీసెస్ వంటి విభాగాల్లో పాల్గొన్నాయి. బీజింగ్‌లోని ది నేషనల్ స్పీడ్ స్కేటింగ్ ఓవల్‌లో ఈ క్రీడలు ప్రారంభించారు.

## శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్




ప్రజా గొంతుక డెస్క్ శూన్యం నుంచి సునామీని సృష్టించిన నాయకుడు కేసీఆర్ అని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశంసించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను భారత పార్లమెంట్‌కు చేరేలా ఉద్యమ నిర్మాణాన్ని చేయడం ఆశామాషీ వ్యవహారం కాదు.తల్లికి జన్మనిచ్చిన తనయుడు ఇతడు' అని గోరటి వెంకన్న కేసీఆర్‌ను ప్రశంసించడం ఏమాత్రం అతిశయోక్తి కాదు అని కేటీఆర్ అన్నారు. మహేంద్ర తోటకూరి రచించిన ప్రజా యోధుడు పుస్తకాన్ని తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆవిష్కరించి మాట్లాడారు.

## తిరుమల, శ్రీశైలం ఆలయాలకు పెరిగిన భక్తుల రద్దీ

ప్రజా గొంతుక డెస్క్ ప్రముఖ ఆలయాలకు భక్తుల రద్దీ పెరిగింది. సెలవుల కారణంగా తిరుమల తో పాటు శ్రీశైలం ఆలయానికిభక్తుల తాకిడి రెట్టింపు అయ్యింది.తిరుమలలో కంపార్టుమెంట్లు అన్నీ నిండి శిలాతోరణం వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు. టోకెన్లు ఉన్న భక్తులకు 24 గంటల సమయం పడుతుందని టీటీడీ అధికారులు వివరించారు.

## తీజ్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించాలి




ప్రజా గొంతుక డెస్క్ తీజ్‌ను రాష్ట్ర పండుగగా గుర్తించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బంజార సంస్కృతిలో భాగమైన తీజ్‌ను ఫ్యూచర్‌లో రాష్ట్ర పండుగగా గుర్తించడానికి మా వంతు ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఇప్పుడున్న ప్రభుత్వం ఏమి పని చేయట్లేదని విమర్శలు గుప్పించారు. కనీసం ఇది వరకు మాదిరి నీరు, కరెంటు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. తీజ్‌ను రాష్ట్ర పండుగగా ప్రభుత్వం ప్రకటించకపోతే.. మళ్లీ అధికారంలోకి వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమేనని హాట్ కామెంట్స్ చేశారు. అప్పుడు తీజ్‌ను రాష్ట్ర పండుగా ప్రకటించుకుందామని తేల్చి చెప్పారు

## అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్లే



ప్రజా గొంతుక డెస్క్ అత్యధిక మరణాలు క్యాన్సర్ వల్ల వస్తున్నాయని బీజేపీ నేత, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ కీలక వ్యాఖ్యలు చేశారు.మనం టెస్ట్ చేసుకుంటే తప్ప బయటపడే ప్రసక్తి లేదు కాబట్టి మనం తప్పకుండా ఈ క్యాన్సర్ స్క్రీన్ టెస్ట్ చేసుకోవాలని సూచించారు. చిన్న మిషన్‌తో కూడా కాన్సర్‌ను గుర్తించవచ్చని, ఈ మధ్య కాలంలో కిడ్నీ, లంగ్, మౌత్ క్యాన్సర్లు ఎక్కువయ్యాయని పేర్కొన్నారు.

## లక్ష కోట్లతో కొత్త పథకం



ప్రజా గొంతుక డెస్క్ యువతకు ప్రధాని నరేంద్ర మోదీ గుడ్ న్యూస్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం నాడు కొత్త పథకానికి శ్రీకారం చుట్టారు. యువత కోసం రూ.లక్ష కోట్లతో కొత్త పథకం ప్రారంభించారు.దీనికి ప్రధాన మంత్రి వికసిత్ భారత్ యోజన అని పేరు పెట్టినట్లు చెప్పారు. కొత్తగా ఉద్యోగంలో చేరిన యువతకు రూ.15వేలు అందించనున్నట్లు తెలిపారు. యువత సరికొత్త ఆలోచనలతో ముందుకొస్తే అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అన్ని విషయాల్లో ఆత్మనిర్భర్ లక్ష్యమని మోదీ అన్నారు. దేశ ప్రజలకు దీపావళీ కానుక ఇస్తామని మోదీ తెలిపారు. ఈసారి డబుల్ దీపావళి అందిస్తామన్నారు. హైపవర్ కమిటీ ఏర్పాటు చేసి జీఎస్టీ సంస్కరణలు తీసుకొస్తామన్నారు. సామాన్యులకు ప్రయోజనం కలిగేలా..రోజువారీ వస్తువుల ధరలు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సంస్కరణల విషయంలో ప్రజలు తమకు మద్దతు పలకాలని మోదీ కోరారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025



# మాటూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ప్లేట్స్,షూ పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/ఆలేరు:మండలంలోని మాటూర్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్తుడు మంతపురి నవప్రసాద్ వారి తండ్రి స్వర్గీయ మంతపురి ఉప్పలయ్య జ్ఞాపకార్థం మాటూర్ అంగన్వాడీ, ప్రాథమిక,ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ భోజన ప్లేట్లను అందించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుగ్యాల లోకేష్ కుమార్ మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి,అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులు ప్రభుత్వ బడిలోనే ఉన్నారని,వీరి బోధనతో మాటూర్ విద్యార్థులు వరుసగా పదవతరగతి పరీక్షల్లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణులవుతున్నారని ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామస్తులు ప్రభుత్వ బడిలోనే తమ విద్యార్థులను చదివించాలని తెలిపారు.ప్రభుత్వ బడిలో చదివే విద్యార్థులకు తమ దాతృత్వం చాటుతూ ప్లేట్స్ పంపిణీ చేసిన మంతపురి నవకుమార్ కు మరియు షూ సమకూర్చిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ సూదగాని భవిత,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్.శ్రీదేవి, యన్.శ్రీదేవి,ఇల్లెందుల నరేందర్,యం.గోవర్ధన్ , ప్రైమరీ స్కూల్ హెచ్ యం రమేష్ ,నీలిమ, గ్రామస్తులు,యువత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.కార్యక్రమ అనంతరం అందరికీ మిఠాయి పంచారు.

# వంగవీడు పాఠశాల నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామంలో గల మండల పరిషత్ ఉన్నత ప్రాథమిక పాఠశాల నందు 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల కృషి ఫలితమే నేడు మనం జరుపుకునే ఈ స్వతంత్ర వేడుకలు అని ఈ స్వాతంత్రం సిద్ధించడానికి ఎందరో




తమ ప్రాణాలను ఫలంగా పెట్టారని ఆ త్యాగ మూర్తులను స్మరించుకున్నారు. అలాగే మన భారతదేశం గొప్పదని పిల్లలందరూ కుల మత భేదం లేకుండా సోదర భావంతో మెలగాలని దేశ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. రాబోయే కాలానికి యువత ఈ పిల్లలేనని అన్నారు. కనుక పిల్లలు మంచిగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తేవాలన్నారు. అలాగే పాఠశాలలో గల సమస్యలను గ్రామ పెద్దల దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం పిల్లలకు స్వీట్స్ చాక్లెట్స్ బిస్కెట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దర్శి శాంతి కుమారి గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్ గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి- వీరారెడ్డి మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి ఓబుల లక్ష్మారెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు ఐలూరి జనార్దన్ రెడ్డి ప్రతాప్ రెడ్డి గుడిద నరసింహా రావు దర్శి పుల్లయ్య పాఠశాల ఉపాధ్యాయులు రుద్రపోగు శ్రీనివాసరావు జనార్దన్ రావు ఉపాధ్యాయురాలు చల్ల స్నేహిత పాఠశాల సిబ్బంది పంచాయతీ సిబ్బంది పిల్లలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# వలిగొండలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వలిగొండ ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలలో.తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్దశరథ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎంపీవో కేదీశ్వర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై యుగంధర్ గౌడ్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అంజనీదేవి ఎం ఈ ఓ కార్యాలయంలో ఎంఈఓ భాస్కర్. ఆర్.ఐ నగేష్.ఆర్.ఐ కరుణాకర్.రెడ్డి.రాజకీయ నాయకులు వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమానాయక్ కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ మాజీ సర్పంచ్ బొల్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ పాశం సత్తిరెడ్డి చిలుగూరి సత్తిరెడ్డి కాసులవెంకన్న. బత్తిని లింగయ్య. బంధారపు లింగస్వామి సాయిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# మాకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్లు మా హక్కు మేము ఎవరికీ పైసాకూడా ఇవ్వలేదు

ప్రజా గొంతుక భీమారం మండల రిపోర్టర్: బీమారం మండలం ఖాజిపల్లి గ్రామం లో ఇందిరమ్మ కమిటీ సభ్యుడు షడంశెట్టి రమేష్ ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎవరిదగ్గర ఒక్క రూపాయి కూడా తీసుకోలేదు అని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తేల్చి చెప్పారు.షడంశెట్టి రమేష్ ప్రజలకు చేస్తున్న సేవ ను ఎదుగుదలను ఓర్చుకోలేక , విషప్రచారం చేస్తూ షడంరమేష్ ను బద్నాం చేస్తున్నారు అని తెలిపారు. మాకు ఇండ్లు ఇచ్చిన గౌరవ మంత్రి వర్యులు డా వివేక్ వెంకటస్వామి గారి కి , గౌరవ %వీూ% వంశీ కృష్ణ గారికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారికి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియ చేసారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలు

వలిగొండ ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని గోపరాజు పల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి నవనీత మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతో మంది మహనీయులు పోరాటాలు చేసి అమరులయ్యారని వారి పోరాట ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని ఆమె కొనియాడారు అలాగే ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయురాలు రేవతి అంగన్వాడి పాఠశాలలో టీచర్ మన్నెమ్మ ఘనంగా వేడుకలు నిర్వహించారు.గ్రామ ప్రజలు.తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా జెండా పండుగ కార్యక్రమం

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు15:మెదక్ జిల్లా. శివంపేట మండలం, పిల్లుట్ల గ్రామంలో 15 ఆగస్టు 79వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన బిజిఆర్ వ్యవస్థాపకులు బీసీ నాయకులు కాంగ్రెస్ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ ఆధ్వర్యంలో త్రివర్ణ పథకాన్ని మూడు రంగుల జాతీయ జెండా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నాగేష్ తన కరములచే త్రివర్ణ పథకాన్ని ఎగరవేయడం జరిగింది. ఎందరో మహానుభావులు స్వసంత్రం గురించి పోరాడి ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొంది స్వతంత్రం వచ్చిన రోజు స్వతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం.కాబట్టి వాళ్ళ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి ఫోటోకు పూలు పూలమాల వేసి సమరయోధుల పోరాటబలం అమరవీరుల త్యాగఫలం స్వతంత్ర సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని భారతజాతి విముక్తి పొందిన రోజు చరితాత్మకమైన రోజు,నర్సాపూర్ నియోజకవర్గం ప్రజలందరికీ పిల్లుట్ల గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల గ్రామ ప్రజలు,విద్యార్థినీ,విద్యార్థులు యువ నాయకులు బిజిఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# 79 వ,స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించిన మర్రిగూడ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):

మర్రిగూడ మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పార్టీ కార్యాలయం లో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.. స్వేచ్ఛ,సమానత్వం, ప్రజాస్వామ్యం,రాజ్యాంగ స్ఫూర్తిని చాటుతున్న ప్రజా ప్రభుత్వం దేశం కోసం జీవితాలు అర్పించిన దేశ అమరుల త్యాగాలను స్మరించుకుంటూ మర్రిగూడ మండల ప్రజల%శీ%దరికి 79వ ,స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పార్టీ కార్యాలయం లో స్వీట్లు, మిఠాయిలు, చాక్లేట్ పంచుకుని, స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమం లో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేతరీ యాదయ్య,మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ నక్క శ్రీనివాస్ యాదవ్,మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, గంట మల్లేష్, మాజీ సర్పంచ్ లు మారనేని ఉడాదయ్య, మాడెం వెంకటయ్య, దండేటికార్ అంజయ్య,జంగిలి రవి, ఐతపాక జంగయ్య,వెన్నమళ్ళ నర్సింహా,మాజీ ఎంపీటీసీలు వెంకటంపేట బాలయ్య,అందుగుల ముత్యాలు,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొడాల ఆల్వాల్ రెడ్డి, ఉపధ్యక్షులు ఉడుతల లవకుమార్,,గ్రామ శాఖ అధ్యక్షులు కురంపల్లి జంగయ్య, కోలుకులపల్లి శంకర్, సలవోజు బిక్షమాచారి, మండల నాయకులు,అజ్జిలాపురం ,ఎలిమినేటి సత్తి రెడ్డి, బొచ్చు సత్తయ్య,రావుల రాములు,మాతంగి నవీన్, వల్లపు భాస్కర్, సిలువేరు యాదయ్య,గ్యార వెంకటేష్, ఐతపాక జంగయ్య, కొట్టం శ్రీనివాస్ యాదవ్,మెండే లింగయ్య,మారనేని ప్రశాంత్, దండేటికార్ మల్లికార్జున్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎండ్



# నిరుపేదలకు సీఎంఆర్ చెక్కు వరం లాంటిది.

పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్. శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు15: మెదక్ జిల్లా.శివంపేట మండలం,పిల్లుట్ల గ్రామానికి చెందిన మంగలి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం ప్రమాదం కావడంతో మెరుగైన వైద్యచికిత్స పొందడం జరిగింది. శుక్రవారం రోజున వారికి మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎం రిలీఫ్ ఫండ్) 60,000 వేల రూపాయల చెక్కును రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మరియు నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మరియు మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో పిల్లుట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు రాఘవరెడ్డి మరియు యువ నాయకుడు బుర్ర మురళి గౌడ్ చేతుల మీదగా చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంద్ర లస్మయ్య, బుర్ర రామ గౌడ్, గాండ్ల లక్ష్మయ్య, పోచ గౌడ్, మోహన్ రెడ్డి, గుర్రాల బాలేష్ పిల్లి మధు, పెద్దపులి సతీష్ కరుణాకర్ రెడ్డి, దినేష్ రెడ్డి పిల్లుట్ల ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్,పిల్లుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింలు గౌడ్,యూత్ ఉపాధ్యక్షులు రవీందర్, కమ్మరి వినయ్,పిల్లి నరేష్, పిల్లి సుధాకర్, మస్కూర్ కన్నయ్య, బండారి శ్రీకాంత్, సంద్ర విష్ణు,అందే నరసింహులు, కమ్మరి శివ శంకర్, బుర్ర వినయ్,విష్ణు వర్ధన్ రెడ్డి, పిల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# 79వ ,స్వాతంత్ర దినోత్సవం మర్రిగూడ మండల ప్రభుత్వ ఆఫీసులలో.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ,మండల పరిషత్ ,పోలీస్ స్టేషన్, ప్రభుత్వ దవాఖాన, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79 వ, పంద్రాగస్టు వేడుకలు ఘనంగా పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక ఆటలు చూ ప రు లను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో తహసిల్దార్ జక్కర్తి శ్రీనివాస్, ఎంపీడీవో మున్నయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఎస్సై కృష్ణారెడ్డి, అదేవిధంగా కుదబాక్షపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి మొదటి ర్యాంకు సాధించినటువంటి గోల్కొండ శ్రావణి కి 5116 లు, రెండవ ర్యాంకు సాధించిన బిచ్చుల విగ్నేశ్వరి 3016, మర్రిగూడెం మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు వారి టాలెంట్ ను కనిపెట్టిమాతంగి నవీన్ వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్ది విఠల్ రెడ్డీ, పాశం యాదగిరి, లచ్చయ్య, ఇస్త్రారి ,నరసింహ ,కిరణ్ ,యాదగిరి ,హరీష్ ,మహేష్ ,నాగరాజు ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

శనివారం 16 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






## అంబేద్కర్ సంఘ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం తిరుమలాపురం గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవా వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అమరులు ప్రాణాలు అర్పించిన ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా మన భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగింది. వారందరినీ ఒక్కసారి స్మరించుకుంటూ జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు పెద్దలు పంచాయతీ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ స్కూల్ టీచర్ అంగన్వాడ్ టీచర్ ఆయాలు సి ఈ ఓ లు ఆశలు ప్రజా ప్రతినిధులు అన్ని కుల సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో ఉత్సహంగా పాల్గొన్నారు స్వీట్లు పంచుకుంటూ పెద్ద ఎత్తున స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంబేద్కర్ సంఘం పెద్దలు యువకులు జరుపుకోవడం జరిగింది.



## చౌటుప్పల్ కోర్టు లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ కోర్టు లో నిర్వహించడం జరిగింది. చౌటుప్పల్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జ్ మహంతి వైష్ణవి గారి చేతుల మీద జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది. అనంతరం బార అసోసియేషన్ లో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఎందరో త్యాగంలో పోరాట ఫలితంగా భారతదేశానికి వచ్చిన స్వాతంత్రో ఫలాలు అందరికీ అందాలని మరియు దేశ సమగ్రతని, సార్వభౌమాధికారాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరుల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, ప్రధాన కార్యదర్శి పడమటి మహిపాల్ రెడ్డి కోశాధికారి జల్ల రమేష్, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ దేశగోని శ్రీశైలం,లేడీ రిప్రజెంటేటివ్ నకరికంటి జ్యోతి కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూంపాషా, మాజీ అధ్యక్షులు ఎలమోని శ్రీనివాస్ ఉడుగు శ్రీనివాస్ గౌడ్ వాకిటి నరసింహారెడ్డి న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి తాడూరి పరమేష్ కానుగు వెంకటయ్య గంగాదేవి రవీందర్ పాల పరమేష్ చామట్ల జంగయ్య జ. శ్రీశైలం శ్రీకాంత్ మేడి సత్యనారాయణ గోపాల్ కోర్టు సిబ్బంది మరియు పోలీసు వారు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి మండల పార్టీ కార్యాలయం వద్ద

## జాతీయ పతాకావిష్కరణ



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ 79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఈరోజు జాతీయ పతాకావిష్కరణ భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరవకొండ అశోక్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దూడల బిక్షం గౌడ్ ముత్యాల భూపాల్ రెడ్డి ఉడుగు యాదయ్య గౌడ్ భారతరాజు సాయిలు,శాగ చంద్రశేఖర్ రెడ్డి యాస అశోక్ రెడ్డి పబ్బతి శేఖర్ గౌడ్ గుర్రం రవీందర్ వనం ధనుంజయ కంచర్ల వెంకట్ రెడ్డి బద్దం రవీందర్ ఎన్నపల్లి శ్రీకాంత్ రెడ్డి కనకా చారి కసోజు మహేందర్ రెడ్డి శివ చారి జెల్లా పాండు బొంగు వెంకటేశం గౌడ్ దేవేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### మిర్యాలగూడ చేనేత సహకార సంఘ భవనంలో

## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15

మిర్యాలగూడ చేనేత సహకార సంఘ భవనంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగినాయి చేనేత సహకార సంఘం అధ్యక్షులు గుంటి సత్యనారాయణ చే జాతీయ పతాక ఆవిష్కరణ జరిగినది ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం ప్రధాన కార్యదర్శి. విప్ప వీరయ్య, కోశాధికారి రాపోలు కృష్ణమూర్తి , చేనేత సహకార సంఘం డైరెక్టర్లు పెండెం స్వరాజ్యం రాపోలు రాములు గడ్డం రమణయ్య చేనేత సంఘ సభ్యులు మరియు పారిశ్రామికులు పాల్గొన్నారు



## 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ పట్టణం లో గల గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.భారతదేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న మత, కుల, జాతి, వర్ణ భేదాలు లేకుండా నిర్వహించుకునే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను చౌటుప్పల్ పట్టణ పరిధిలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల యందు నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల చైర్ పర్సన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి పతాకావిష్కరణ గావించారు, విద్యార్థులు నిర్వహించిన మార్చ్ ఫాస్ట్ అందరిని అలరించింది. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు భారతదేశ స్వాతంత్ర్య ఔనత్యాన్ని గురించి చక్కని ఉపన్యాసాన్ని ఇచ్చారు. దేశ నాయకుల మరియు భారతమాత వేషధారణలో విచ్చేసిన విద్యార్థిని విద్యార్థులు ఆకట్టుకున్నారు పాఠశాల ఆవరణమంతా అలంకరణతో శోభను కనబరిచింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఎస్ లక్ష్మి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాల్గొని విజయవంతం చేశారు

### హాలియా మున్సిపాలిటీ కార్యాలయఆవరణలో

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15 నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ కార్యాలయ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాలియా పట్టణ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, మున్సిపల్ సిబ్బంది మరియు పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.మొదటగా మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. రామదుర్గారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం దేశభక్తి గీతాలు ఆలపించడంతో పాటు, స్వాతంత్ర్య సంగ్రామ యోధులను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యత నెరవేర్చాల్సిన అవసరాన్ని ప్రస్తావించారు.కార్యక్రమంలో పట్టణ శుభ్రత, పచ్చదనం, పారిశుద్ధ్య పరిరక్షణలో విశేష కృషి చేసిన మున్సిపల్ సిబ్బంది మరియు సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న స్వచ్ఛంద సేవకులను సన్మానించారు.పట్టణంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు ఈ వేడుకల్లో భాగస్వామ్యమై స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింత బలోపేతం చేశారు. చివరగా జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది.



### నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఘనంగా

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం నిడమనూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో సబ్ రిజిస్టర్ దేవానంద్ మరియు కార్యాలయ సిబ్బంది దస్తావేజు లేఖర్లు పాల్గొన్నారు

### మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి

## దేశంగా అభివృద్ధి చెందబోతుంది



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ 79 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు లోని అధికారిక క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు మునుగోడు నియోజకవర్గం నలుమూలల నుండి నుండి హాజరైన కార్యకర్తలు నాయకులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి మాట్లాడుతూప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.మన కోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం కూడా ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలని అన్నారు.మన ప్రభుత్వం ద్వారా పేద ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందించాలనిప్రతి ఒక్కరూ కర్తవ్యం గా మనకోసం మన దేశం కోసం పని చేసినట్లయితే రాబోయే రోజుల్లో మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందుతుంది దేశ స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు దేశ భవిష్యత్తు బాలలపైనే ఉంది బాలలను తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది స్వాతంత్ర ఫలాలను భావిభారత పౌరులకు అందించాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర వేడుకలు



భువనగిరి ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి భువనగిరి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర వేడుకలను భువనగిరి మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇన్చార్జి పైల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగఫలమే స్వతంత్ర దినోత్సవమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా మండల్ నాయకులు పాల్గొన్నారు

## ఉత్తమ అధికారిగా అవార్డు అందుకున్న సూర్యప్రకాష్ రెడ్డి



ప్రజా గొంతుక ప్రతినిధి(మల్దకల్)ఆగస్టు15:మల్దకల్ మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా పనిచేసే సూర్య ప్రకాష్ రెడ్డి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీ సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి విజయుడు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ అవార్డు మల్దకల్ మండల ప్రజల కొరకు మరింత బాధ్యతలు పెంచింది అని ఆయన తెలిపారు.

### ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 100 స్పోర్ట్స్ డ్రెస్సులు

## అందజేసిన ఎన్నెపల్లి శ్రీకాంత్ రెడ్డి మహేందర్ రెడ్డి సోదరులు



ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల - ఆరెగూడెం లో స్వాతంత్ర్య దినోత్సవం ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరెగూడెం గ్రామ వాస్తవ్యులు అయిన ఎన్నెపల్లి శ్రీకాంత్ రెడ్డి మరియు ఎన్నెపల్లి మహేందర్ రెడ్డి సోదరులు మా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు రూ. 60,000/-వేలు విలువ కలిగిన సుమారు 100 స్పోర్ట్స్ డ్రెస్సులు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా మా పాఠశాల బృందం వారిని శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే వేణు గోపాల్ జిఎచ్ఎం గ్రామ కార్యదర్శి సురేష్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ మునగాల అఖిల అమరేందర్ రెడ్డి పల్సం జ్యోతి.ఉపాధ్యాయులు నల్లెంకి శంకర్.రాగిశెట్టి నగేష్., శ్వేత., విజయ్ ప్రతాప్., రామలింగయ్య., శ్రీనివాస్., యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వర్గీయ శ్రీ వాకిటి లక్ష్మారెడ్డి 26 వర్ధంతి.

హాజరై ఘన నివాళులర్పించిన శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు.శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 15: మెదక్ జిల్లా. శివంపేట మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ముందుగా ఉన్న కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా ఘనంగా పూలమాల నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి శివంపేట మండల జడ్పిటిసిగా, గోమారం గ్రామ సర్పంచిగా, నర్సాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన నేతగా కొనియాడారు.చిన్నతనం లోనే రాజకీయ నాయకుడిగా ప్రజల గుండెల్లో సుస్థిరమైన స్థానం సంపాదించిన నేతగా పేరు ప్రఖ్యాతలు పొందడం జరిగింది. స్వర్గీయ వాకిటి లక్ష్మారెడ్డి ఆశయ సాధనలో తాము ఎల్లప్పుడూ లక్ష్మారెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని శివంపేట మండల బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తాజా మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ శివంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణా గౌడ్,తాజా మాజీ ఉప్ప సర్పంచ్ పద్మా వెంకటేష్, శివంపేట గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య,తాజా మాజీ సర్పంచ్ లు బాబురావు,చేన్ననాయక్,వార్డ్ మెంబర్లు నాయకులు పాపమోలా యాదగౌడ్, మండల మాజీ కో ఆప్షన్ లాయక్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025

# ఉసిరిక పల్లి లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం.

విద్యార్థులకు, గ్రామస్తులకు జాతీయ జెండాల పంపిణీ. కార్యక్రమం నిర్వహించిన బిజెపి యువ నాయకులు అశోక్ సాదుల్ల. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 15 : మన భారతదేశ 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి పిలుపుమేరకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా ప్రతి భారతీయ పౌరుని ఇంటిపై జెండాను ఎగరవేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందులో భాగంగా మెదక్ జిల్లా శివంపేట మండలంలోని ఉసిరికపల్లి గ్రామంలో భారతీయ జనతాపార్టీ యువ నాయకులు అశోక్ సాదుల గ్రామ పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు జాతీయ జెండాలను ఇవ్వడం జరిగింది. అలాగే గ్రామంలో కూడా ఇంటింటికి జాతీయ జెండాలను అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశ ప్రజలందరూ కూడా వారి యొక్క ఇళ్లపై జాతీయ జెండాలను ఎగురవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి లత , పంచాయతీ కార్యదర్శి సుష్మ గారు, అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి , ఆశా వర్కర్ గోపమ్మ, పాఠశాల చైర్మన్ కృష్ణ, మాజీ సర్పంచ్ బాబురావు, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, నాయకులు కృష్ణారావు, సత్య గౌడ్, బాలేష్, మాజీ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# చిన్న గొట్టముక్కల గ్రామంలో పబ్బ మహేష్ గుప్తా ఆర్థిక సహాయం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,ఆగస్టు 15: మెదక్ జిల్లా.శివంపేట మండలం,చిన్న గొట్టిముక్కల గ్రామంలో సయ్యద్ గౌస్ ఇంటి పై కప్పు కూలిన విషయం తెలిసిన వెంటనే ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త ఆ కుటుంబానికి వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపిటిసి నర్సింగరావు ,మాజీ ఎంపిటిసి దశరథ, పట్నం శ్రీనివాస్,వడ్ల పాపయ్య చారి, పట్నం రాహుల్,హుస్సేన్, భీమ్రావు, గుద్దటి నర్సింలు, కర్రె నర్సింలు, గొల్ల ఆంజనేయులు, కర్రె సైదులు,షాబు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# ట్రినిటీ హైస్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ట్రినిటీ హైస్కూల్లో ఈరోజు 79వ స్వాతంత్ర దినోత్సవా వేడుకలను ఘనంగా నిర్వహించారు వివిధ వేషధారణలో అలంకరించారు. డైరెక్టర్ కం ప్రిన్సిపాల్ డాక్టర్ ఉజ్జిని మంజుల జాతీయ జెండా ఎగురవేశారు విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే జాతీయ సమైక్యత దేశ భక్తి చాటి చెప్పి వివిధ జాతీయ నాయకుల వేషధారణలో పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ ఉద్యమ మంజుల మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలన్నారు మరియు స్వాతంత్ర పోరాటంబ్ గురించి వివిధ జాతీయ నాయకులు చేసిన పోరాటాల గురించి విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కే వి బి కృష్ణారావు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వంగవీడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండలం వంగవీడు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు 79 వ స్వతంత్ర దినోత్సవ%ూ% సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి సాయికుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితంగా ప్రాణ దానాల ఫలితంగా మనకు స్వతంత్రం లభించిందని దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహానుభావుల త్యాగాలను గుర్తు చేస్తూ గ్రామ ప్రజలందరికీ ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తాజా మాజీ సర్పంచ్ బొగ్గుల పద్మావతి- వీరారెడ్డి తాజా మాజీ ఉపసర్పంచ్ దర్శి మురళి గ్రామ పెద్దలు రిటైర్డ్ టీచర్ ఐలూరి నారాయణరెడ్డి మాజీ సర్పంచ్ మహేశ్వర్ రెడ్డి మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు పెద్దలు ఓబుల జానకిరామ్ రెడ్డి ప్రతాపరెడ్డి లక్ష్మారెడ్డి ఐలూరి జనార్దన్ రెడ్డి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మర్రి కృష్ణయ్య ఉపాధ్యాయులు రుద్రపోగు శ్రీనివాసరావు అంగన్వాడి టీచర్లు మోదుగు వెంకటరమణ షేక్ జాన్ బి ఆశా కార్యకర్త దొండపాటి పద్మ పంచాయతీ సిబ్బంది మోదుగు రాజా దర్శి నాగరాజు సిద్దిపోకు మల్లయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో జాతీయ జెండాల ఆవిష్కరణ

బిఎంఎస్ ఆటో %డ% టాక్సీ ఆధ్వర్యంలో పలు స్టాండ్‌లలో ఘనంగా జెండా ఉత్సవంప్రజా గొంతుక.శంషాబాద్: మున్సిపాలిటీ పరిధిలోని వివిధ స్టాండ్‌లలో జాతీయ జెండాల ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని బిఎంఎస్ ఆటో %డ% టాక్సీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా, ఉపాధ్యక్షుడు ఎండి సయ్యద్, జగదీష్, రవి, నరేందర్, చారి, రఘు, మల్లేష్, ఆఫీస్, శంకర్, రాజు, మహేష్, శేఖర్, రంజిత్, దర్శన్, కృష్ణ, బండి, శీను, చింటూ, శ్రీకాంత్, సుమన్, హర్ష, శివ, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.రాష్ట్ర అధ్యక్షుడు చింతల నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ, "జాతీయ జెండా ప్రతి భారతీయుడికి స్వాతంత్ర్య భావాన్ని, దేశభక్తిని గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం ద్వారా యువత, కార్మికులు, స్థానికులు జాతీయ చైతన్యం పెంపొందించుకోవాలి. ప్రతి స్టాండ్‌లో జెండా ఆవిష్కరణ ద్వారా స్వాతంత్ర్యమే కాకుండా సామాజిక చైతన్యాన్ని కూడా ప్రోత్సహిస్తున్నాం," అని అన్నారు.కార్యక్రమం సజావుగా, ఉత్సాహభరిత వాతావరణంలో పూర్తయింది. స్థానికులు, స్టాండ్ నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని గర్వంగా వీక్షించారు.

# గ్రామపంచాయతీ కార్యాలయంలో

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక (మెదక్ ఆగస్టు 15 ) మెదక్ మండలం పాతూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయతీ స్పెషల్ ఆఫీసర్ తలారి శ్రీకాంత్ మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎంతో మంది మహనీయులు పోరాటాలు చేసి అమరులయ్యారని వారి పోరాట ఫలితమే స్వాతంత్ర దినోత్సవం అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనొయిస్ ఫాతిమా, గ్రామ పెద్దలు మైలి బాలయ్య, గ్రామ ప్రజలు, మహిళలు యువజన నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# షైన్ హై స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు బోనకల్ స్థానిక షైన్ హైస్కూల్ నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోనకల్ ఎస్ ఐ వెంకన్న విచ్చేసి జాతీయ పతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన భారత దేశం గొప్పదని పిల్లలందరూ కుల మత బేధం లేకుండా సోదర భావం తో మెలగాలని దేశ అభివృద్ధి కి తోడ్పడాలని అన్నారు.రాబోయే కాలానికి యువత పిల్లలే అని దేశ అభివృద్ధి వారి చేతుల్లోనే ఉందని అన్నారు.పిల్లలు ఎటువంటి వ్యసనాలకు లోనవద్దని దేశ భక్తిని నర నరాల్లో నింపుకోవాలని అన్నారు.అనంతరం పాఠశాల కరెస్పాండంట్ అన్సార్ పాషా మాట్లాడుతూ మన దేశం లో భిన్న కులాలు భిన్న జాతులు భిన్న మతాలు ఉన్నాయని అయినప్పటికి భారతీయులం అందరం కలిసి మెలిసి ఉంటామని అందరం ఒక్కటే అని అన్నారు.ఈ కార్యక్రమం లో బోనకల్ ఎస్ ఐ వెంకన్న కరెస్పాండంట్ అన్సార్ పాషా డైరెక్టర్ లాల్ మహమ్మద్ ప్రిన్సిపాల్ ఎ.శ్వేత అడ్మినిస్ట్రేషన్ పి. నాగేశ్వరావు ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి తండాలో రక్షిత త్రాగునీటి కేంద్రంప్రారంభం

తర్నికల్ తండాలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా ఉచిత వాటర్ ప్లాంట్ ఆవిష్కరణ ప్రజా గొంతుక. కల్వకుర్తి మండలం తర్నికల్ తండాలో ప్రజలకు రక్షిత త్రాగునీటిని అందించే ఉచిత శుద్ధి కేంద్రాన్ని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ప్రారంభించడంతో స్థానికులు ఉత్సాహంతో పాల్గొన్నారు. ఈ వాటర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఐక్యత ఫౌండేషన్ తో కలిసి రూ.1,50,000 (ఒకలక్ష యాభై వేల) వినియోగించారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయగా, ఫ్లోరైడ్ సమస్య కారణంగా తండా వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు ఉచిత త్రాగునీటి ప్లాంట్ల ఏర్పాటు జరుగుతున్నదని తెలిపారు. ప్రతి తండాను ఫ్లోరైడ్ రహితంగా మార్చే లక్ష్యంతో ఈ ప్రయత్నం కొనసాగుతుందని, తండాలో నిర్మాణంలో ఉన్న కొత్త దేవాలయానికి అభివృద్ధి సహకారం అందిస్తానని పేర్కొన్నారు.స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, తండా అభివృద్ధికి, ఆరోగ్య పరిరక్షణకు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అందిస్తున్న సహకారానికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకులు పవన్ కుమార్ రెడ్డి, మాజీ సర్పంచ్‌లు సోమ్లు నాయక్, రాజు నాయక్, దీప్లు నాయక్, యువజన కాంగ్రెస్ నాయకులు రాజునాయక్, గోపాల్, చిన్నా, వినోద్, గణేష్, మునియా, తులసిరామ్, ప్రవీణ్, పవన్, ఆనంద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కీర్తి శేషులు వాకిటి లక్ష్మారెడ్డి కి ఘన నివాళులు

వర్ధంతి సందర్భంగా రక్తదాన చేసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు15// నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి భర్త కీర్తి శేషులు వాకిటి లక్ష్మారెడ్డి కి ఘన నివాళులు అర్పించారు. కీర్తి శేషులు వాకిటి లక్ష్మారెడ్డి 26వ వర్ధంతి సందర్భంగా నర్సాపూర్ పట్టణంలోని లైన్స్ క్లబ్ ఆవరణలో గల వాకిటి లక్ష్మారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. లక్ష్మారెడ్డి వర్ధంతి నేపథ్యం లో నర్సాపూర్ పట్టణంలోని కంజర్ల శంకర్ యాదవ్ ఫంక్షన్ హాల్ లో రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్త దానం ప్రాణ దానంతో సమానమని రక్తం ఇవ్వడం వల్ల తిరిగి కొత్త రక్తం ఉత్పత్తి అవుతుందని ఆమె అన్నారు.ఇలా రక్త దానం చేయడం వల్ల ఎంతో మంది ప్రాణాలు కాపాడిన వారమవుతామని తెలిపారు.10వ తరగతి లో ఫస్టు క్లాస్ లో పాసైన విద్యార్థిని విద్యార్థులకు నగదు బహుమతులు అందచేశారు. తమ భర్త కీర్తి శేషులు వాకిటి లక్ష్మారెడ్డి ఆశయాలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు, మండల యువ నాయకుడు తుమ్మల పల్లి కిషోర్, జిల్లా నాయకుడు అంబటి అర్జున్,నాయకులు శివ శంకర్ రావు,శేఖర్,అగ్రమాది జగదీష్, రామ చంద్రా రెడ్డి,రామ్ రెడ్డి,నర్సాపూర్ మాజి వైస్ చైర్మన్ నయీముద్దీన్, సత్యం గౌడ్, సూరారం నర్సింలు, వినయ్,మన్సూర్,తైతరులు పాల్గొన్నారు



# హనుమాన్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్ చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామం లో హనుమాన్ యువజన సంఘం కన్వీనర్ అత్తాపురం రాజురెడ్డి ఆధ్వర్యంలో సంఘ సీనియర్లు మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా పొట్లపల్లి శివశంకర్ గౌడ్ ని అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది.కార్యవర్గ కమిటీ. ఉపాధ్యక్షుడిగా అత్తాపురం వంశీధర్ రెడ్డి కార్యదర్శి సుంకరీ శ్రీకాంత్ గౌడ్ జనరల్ సెక్రెటరీ రామస్వామి యశ్వంత్ రెడ్డి సహాయ కార్యదర్శి దేవ మచ్చేందర్ ముదిరాజ్సాంస్కృతిక కార్యదర్శి ఎండి జానీ ఆటల కార్యదర్శి మల్కాజ్గిరి శ్రీకాంత్ తదితరులు ఎన్నికైనారు.



# కేటీఆర్ ఆహ్వానం: జగన్మోహన్ కుమారుడి వివాహానికి

మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ప్రత్యేక ఆహ్వానంప్రజా గొంతుక.షాద్‌నగర్: షాద్ నగర్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి కుమారుడి వివాహానికి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ఆహ్వానించారు. ఈ వివాహం ఈనెల 17న, ఆదివారం, శంషాబాద్ క్లాసిక్ 3 ఫంక్షన్ హాల్‌లో రాత్రి 10:51 గంటలకు జరగనుంది.మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి కేటీఆర్ ను సన్మానిస్తూ, తన కుమారుడి వివాహానికి తప్పకుండా హాజరు కావాలని కోరారు. ఈ వివాహానికి కేటీఆర్ హాజరై పాల్గొనే తీరును ఆయన ఇప్పటికే తెలిపినట్లు సమాచారం.



# టైమ్ స్కూల్‌లో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్:ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గంస్థానిక హాలియా టైమ్ స్కూల్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆగస్టు 15న దేశభక్తి జ్వాలల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు మందా నరేంద్ర రెడ్డి ,కోటి రెడ్డి, ప్రిన్సిపల్ వర్షా మేడం నేతృత్వం వహించగా, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలు చేసి దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రధాన అతిథులు విద్యార్థులకు దేశ సేవా భావం, క్రమశిక్షణ, ఐక్యత ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో 200 మీటర్ల పొడవైన జాతీయ పతాకాన్ని పట్టుకుని విద్యార్థులు పుర వీధులలో శోభాయాత్రగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన స్థానిక ప్రజలను ఆకట్టుకుని, స్వాతంత్ర్య స్ఫూర్తిని మరింత ఉట్టిపడేలా చేసింది. దేశభక్తి గీతాలు, విద్యార్థుల ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకకు విశేష ఆకర్షణగా నిలిచాయి.కార్యక్రమం చివర్లో స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ముగించారు.



శనివారం 16 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు　　చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు జి. వివేక్ వెంకటస్వామి పోలీసుల గౌరవ వందనం స్వీకరణలి ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి ఆగస్టు 15**







79వ స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ డివి శ్రీనివాసరావు,అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవిడిఆర్ఓ భుజంగరావు, వివిధ శాఖలకి చెందిన జిల్లా స్థాయి అధికారులు, వారి సిబ్బంది.79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు, ప్రజా ప్రతినిధులకు, పురప్రముఖులకు, జిల్లా ప్రజలకు, అధికారులకు, విద్యార్థినీ, విద్యార్థులకు, పాత్రికేయులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలుజాతిపిత మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రు, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్, సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఎందరో మహనీయుల త్యాగాలతో దేశానికి స్వాతంత్ర్యం సాధించుకున్నాం. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి అధ్వర్యములో రూపొందించ బడిన రాజ్యాంగం మన దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచేలా చేసింది. మన ఆకాంక్షలను అర్థం చేసుకొని, మన సమస్యలను పరిష్కరించే ప్రజాస్వామ్య భారతదేశాన్ని రూపొందించుకున్నాం. భారత జాతి స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు పోరాడిన త్యాగ ధనులందరికి ఈ సందర్భంగా జోహార్లు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పోరాటాలు చేసిన తెలంగాణ వీరులకు జేజేలు పలుకుతు, ఈ పోరాటంలో తమ ప్రాణాలు త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులకు ఘనమైన నివాళులు అర్పిస్తున్నాను.తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనే ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. ఎ. రేవంత్ రెడ్డి గారు ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.మన మెదక్ జిల్లాలో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాల సమాచారం మీ ముందు ఉంచుతున్నాను.రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థమహాలక్ష్మి:మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 3 కోట్ల 02 లక్షల సార్లు మహిళలు ఈ ఉచిత రవాణా సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 83 కోట్ల 50 లక్షల రూపాయల లబ్ది చేకూరింది.విద్యుత్ శాఖగృహజ్యోతి:మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 27 వేల 393 విద్యుత్ వినియోగదారులకు 200 యునిట్ల లోపు జీరో బిల్లు జారి చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వం మన జిల్లాలో ఇప్పటివరకు 65 కోట్ల 03 లక్షల సబ్సిడి అందచేసింది.వ్యవసాయ శాఖరైతు భరోసా:వానాకాలం 2025 సంవత్సరమునకు గాను మొత్తం 2,62,043 రైతుల ఖాతాల్లో 220 కోట్ల 84 లక్షల రూపాయలు అందజేయడం జరిగింది.రైతు రుణమాఫీ:మెదక్ జిల్లాలో రైతు రుణమాఫీ పథకం ద్వారా ఇప్పటి వరకు మొత్తం 87 వేల 491 మంది రైతన్నలకు 645 కోట్ల 41 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.వైద్య మరియు ఆరోగ్య శాఖరాజీవ్ ఆరోగ్యశ్రీ:రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచి అమలు చేస్తున్నాము. ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో 18 వేల 626 మంది పేదలు చికిత్సలు పొందగలిగారు, అందుకు గాను ప్రభుత్వం 49 కోట్ల 71 లక్షల రూపాయలు ఖర్చు చేసింది.జిల్లాలో కొత్త మెడికల్ కాలేజి మరియు నర్సింగ్ కాలేజిలను ప్రారంభించడం జరిగింది. కొత్త మెడికల్ కాలేజి బిల్డింగ్ కొరకు 180 కోట్ల రూపాయలు మరియు నర్సింగ్ కాలేజీ బిల్డింగ్ కొరకు 26 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.పౌర సరఫరా శాఖ:500 రూపాయలకే వంట గ్యాస్:ఈ పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 1 లక్ష 26 వేల 796 మంది వినియోగదారులకు 4 లక్షల 68 వేల 195 గ్యాస్ సిలిండర్లు 500 రూపాయలకే పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 13 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ అందించింది.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో 2 లక్షల 16 వేల 716 కుటుంబాలకు చౌక ధర దుకాణాల ద్వారా జూన్ 2025 నుండి ఇప్పటి వరకు మూడు నెలలకు సరిపడే 13 వేల 923 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం ఉచితంగా ఒకే సారి పంపిణి చేయడంజిల్లాలో 9964 కొత్త రేషన్ కార్డులు మంజురు చేయడం జరిగింది. మరియు కార్డులలో పిల్లలను చేర్చుట తదితర మ్యుటేషన్లు వంటి 34 వేల 730 దరఖాస్తులను విచారణ జరిపి ఆమోదించడం జరిగింది. వీరికి సెప్టెంబర్ 2025 మాసంలో సన్నబియ్యం ఇవ్వడం జరుగుతుంది.యాసంగి 2024-25 సీజన్లో జిల్లాలోని రైతులందరికీ నిర్దేశించిన మద్దతు ధర కల్పించుటకై, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి 3 లక్షల 19 వేల 144 మెట్రిక్ టన్నుల వరి ధాన్యంను 80 వేల 873 మంది రైతుల నుండి కొనుగోలు చేసి ఇప్పటివరకు 740 కోట్ల 42 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది. 14,994 మంది రైతుల నుండి 62,747 మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం సేకరించటం జరిగింది. వీరికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చొప్పున మొత్తం 31 కోట్ల 37 లక్షల రూపాయలు రైతుల ఖాతాలో త్వరలోనే జమ చేయడం జరుగుతుంది.విద్యా శాఖ:మెదక్ జిల్లాలోని 74 వేల 265 విద్యార్థులకు రెండు జతల ఏక రూప దుస్తులను మరియు పాఠ్య పుస్తకాలను, వర్కుబుక్లు మరియు నోట్ బుక్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం నుండి 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు గల 32 వేల 773 విద్యార్థులకు కూడా నోట్ బుక్లు ఉచితంగా పంపిణీ చేయడం జరిగినది. అన్ని రెసిడెన్షియల్ పాఠశాలలో మరియు హాస్టల్ లలో డైట్ చార్జీలు పెంచి నాణ్యమైన పోషకాలతో కూడిన భోజనం అందిస్తున్నాము.ప్రభుత్వ జూనియర్ కాలేజీల మరమత్తుల కొరకు 3 కోట్ల 26 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది.జిల్లాలో కొత్తగా 200 కోట్ల రూపాయలలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరు చేయడం జరిగింది.గృహ నిర్మాణ శాఖఇందిరమ్మ ఇండ్లు :మెదక్ జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా మొదటి విడతలో 456 కోట్ల 25 లక్షల వ్యయంతో 9 వేల 125 ఇండ్లు మంజూరు కాగా ఇందులో అత్యధికమైన ఇండ్ల నిర్మాణ పనులు వివిధ దశలలో కలవు మరియు ఇండ్ల నిర్మాణ ప్రగతిని బట్టి ఇప్పటి వరకు 1302 లబ్దిదారులకు 13 కోట్ల 42 లక్షల రూపాయలను వారి ఖాతాలలో జమ చేయడం జరిగింది.రెవిన్యూ శాఖభూభారతి చట్టం :కొత్త భూభారతి చట్టాన్ని పకడ్బందీగా అమలుపరచడానికి ప్రతి రెవిన్యూ గ్రామంలో ప్రజల వద్దకే వెళ్లి రెవిన్యూ సదస్సులు నిర్వహించి 37,817 వేల అర్జీలు సేకరించడం జరిగింది. ఈ అర్జీలను చట్టప్రకారం విచారణ చేసి అతి త్వరలో పరిష్కరించబోతున్నాము.అటవీ శాఖ:జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమం ద్వారా ఈ సంవత్సరం 37 లక్షల మొక్కలు నాటుట లక్ష్యం కాగా ఇప్పటి వరకు 23 లక్షల 24 వేల మొక్కలు నాటడం జరిగింది.జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థఇందిరా మహిళా శక్తి భవనానికి 5 కోట్ల రూపాయలు కేటాయించి పనులు ప్రారంభించడం జరిగింది. ఇందిరా మహిళ శక్తి పథకం ద్వారా గడచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా 110.53 కోట్ల రూపాయలతో 7758 మహి సభ్యులకు చిన్న తరహ వ్యాపారాలు పెట్టించి వారి ఆర్థిక ప్రగతికి తోడ్పడడం. జరిగింది. వడ్డీ లేని రుణాల కింద 10 వేల 574 మహిళ సంఘాలకు 21.69 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ మంజూరి చేయడం జరిగింది.పంచాయతీ రాజ్ శాఖఏడుపాయల వనదుర్గ అమ్మవారి పరిసరాల అభివృద్ధి కొరకు 35 కోట్ల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభించడం జరిగింది.మెదక్ చర్చి పరిసరాల అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల రూపాయలు మంజూరు చేసి పనులు ప్రారంబించడం జరిగింది.విద్య, వైద్యం, ఉపాధి, వ్యవసాయం, మహిళా మరియు శిశు సంక్షేమం, రోడ్లు, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీలు, మునిసిపాలిటులు, వాటర్ సప్లై, వెటర్నరీ మరియు ఇతర అన్ని శాఖలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాదించడం జరగిందని చెప్పడానికి ఆనందిస్తున్నాను.పోలీస్ శాఖశాంతిభద్రతల పరిరక్షణలో, నేరాలు నిరోధించడంలో, రహదారుల ప్రమాదాల నివారణలో, మత్తు పదార్థాల మరియు సైబర్ నేరాల నియంత్రణ కొరకు కృషి చేస్తున్న పోలీస్ యంత్రాంగానికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి విజయవంతం చేస్తున్న అధికారులకు, ఉద్యోగులకు అభినందనలు జిల్లాను అన్ని రంగాలలో మొదటి స్థానంలో నిలుపుటలో ప్రజలు, ఉద్యోగులు, ప్రతి ఒక్కరు పనిచేయాలనీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం.....అమీర్అలి ఫౌండేషన్




(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15 అమీర్అలి ఫౌండేషన్చేసిన పలు సేవా కార్యక్రమాలు లో వారి విలువైన సమయాన్ని మరియు చిరు సహాయం కేటాయించి సేవా దృక్పథం తో నిస్సహాయులకు మీరు చేసిన సేవా అభినందనీయం భవిష్యత్తు లో కూడా నిస్వార్థంగా సేవ చేసినమిత్రులకు శ్రేయోభిలాషులకు మన ఫౌండేషన్ నుండి పురస్కారం ఉంటుందని తెలియచేసుకుంటూఅమీర్అలి ఫౌండేషన్ ధన్యవాదాలు

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన పిఎసిఎస్ చైర్మన్ డిసిసిబి డైరెక్టర్ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ౹ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలకవర్గం గడువును మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భంగా,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పిఎసిఎస్ చైర్మన్,డిసిసిబి డైరెక్టర్ శ్రీ గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మన్ యధా కుమారస్వామి,పాలకవర్గ సభ్యులు బొడ్డు లెనిన్, పోలుమారి విజయ, బిల్లా అమరేందర్ రెడ్డి, బేరే వీరయ్య,పొట్లపల్లి కృష్ణారావు,మాచర్ల కనుకరాజు,చాడ విజయ వెంకట్రాంరెడ్డి,మడికంటి రాజయ్య,శామాల రమేష్ రెడ్డి,జంగా వీరయ్య పాల్గొన్నారు.అలాగే పిఎసిఎస్ ధర్మసాగర్ సెక్రటరీ పింగిలి రాజిరెడ్డి,ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి,బొడ్డు ప్రభుదేవ్,కలకోటి మురళీకృష్ణ బొడ్డు వివేక్,రైతులు,హమాలీలు మరియు ఇతరులు హాజరయ్యారు...




## విద్యార్థులకు నగదు బహుమతులు అందజేసిన రమణగోని శంకరయ్య

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ చౌటుప్పల్ మున్సిపాలిటీ లింగోజిగూడెం మూడవ వార్డు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల 2024-2025 సంవత్సరానికి గాను 10వ తరగతి ఉత్తీర్ణైనటువంటి విద్యార్థులకు 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకరయ్య విద్యార్థులకు మొదటి బహుమతిగా 5000 రూపాయలు,ద్వితీయ బహుమతిగా 2000 రూపాయలు, మిగతా విద్యార్థులకు ఒక్కొక్కరికి 1000 రూపాయల చొప్పున నగదు అందజేయడం జరిగింది. ఇదేవిధంగా విద్యార్థులు చదువులలో ఉత్తీర్ణులు కావాలని కోరుకోవడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్ జనసేన మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి లింగోజిగూడెం మాజీ సర్పంచ్ రమణ గోని దీపిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూరెళ్ళ శ్రీనివాస్ కోమటిరెడ్డి మాధవరెడ్డి పర్నే అంజిరెడ్డి బత్తిని దాసు కడారి ఐలయ్య మరియు అధ్యాపకులు గ్రామ పెద్దలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఘనంగా జాతీయ పతాక ఆవిష్కరణ

మన దేశం ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా అభివృద్ధి చెందబోతుంది స్వాతంత్రం కోసం లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారు స్వాతంత్ర ఫలాలను భావితరాల పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది డాక్టర్ వాకిటి శ్రీహరి మక్తల్ప్రజా గొంతుక ప్రతినిధి: మక్తల్:- 15/08/2025 మక్తల్ నియోజకవర్గం %-% ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంమక్తల్ నియోజకవర్గంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నేడు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ౹స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛాయుత భారతదేశంలో జీవించగలుగుతున్నాం. వారి సేవలను ఎప్పటికీ మరిచిపోకూడదు," అని తెలిపారు.అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సమానత్వ లక్ష్యాలతో కృషి చేస్తుందని, రైతులు, యువత, మహిళలు తదితర అన్ని వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వివరించారు.జాతీయ పతాకం కింద మనమంతా ఐక్యంగా ఉన్నామనే సందేశాన్ని గుండెల్లోనూ, చర్యల్లోనూ నిలుపుకోవాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యం," అని మంత్రి గారు పేర్కొన్నారు.కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, విద్యార్థులు, మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



## మహనీయుల త్యాగఫలితమే స్వాతంత్ర్యం

మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రం పెద్దగేట్ అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో మండల దళిత సంఘం అధ్యక్షులు కర్రె భరత్ కుమార్,ప్రధాన కార్యదర్శి గుండుమల్ల పెద్ద నర్సిములు ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను సంఘం ముఖ్య నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు.బాబాసాహెబ్ అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తర్వాత జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహనీయుల త్యాగఫలమే మనకు స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. వారు చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని కొనియాడారు.నేటి సమాజంలో ఉన్న యువత ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని తెలిపారు.యువత మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా,మండల దళిత సంఘం ముఖ్య నాయకులు,స్థానిక రాజకీయ పార్టీలకు అతీతంగా ముఖ్య నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## నర్సాపూర్ మండలం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు..

ప్రజా గొంతుక//నర్సాపూర్ ఆగస్టు15//నర్సాపూర్ మండలం కేంద్రం తో పాటు ఆయా గ్రామాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మొదట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి జాతీయ జండా ను ఎగురవేశారు.అదే విధంగా తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీఓ మహిపాల్ పోలీసుస్టేషన్ లో సిఐ జాన్ రెడ్డి,ఆయా ప్రభుత్వ కార్యాలయాల వద్ద సంబంధిత అధికారులు జండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండలంలోని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలో అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ జండా ను ఎగురవేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగ ఫలమే మన భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, ఆ మహనీయుల మనమందరం ఈ రోజు మనం స్వేచ్ఛగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యం గౌడ్, సూరారం నర్సింలు, వినయ్, నర్సింగ్ రావు,నయీముద్దీన్,శేఖర్,శివ కుమార్,వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16
ఆగస్టు 2025

# మురిసిన మువ్వన్నెల జెండా...

భారత స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు బోధించాలి.కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో ఘనంగా 79వ,స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసప్ప. కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల పరిధిలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మావూరుగల్ల బసప్ప ఆధ్వర్యంలో 79వ,స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు.ఈ జాతీయ జెండా వేడుకలకు గ్రామంలోని గ్రామ పంచాయతీ సిబ్బంది, యువజన సంఘాల ముఖ్య నాయకులు,గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి మా పాఠశాలలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.భారత స్వాత్రంత్ర పోరాటంలో ఎందరో మహనీయులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి దేశానికి స్వాతంత్రం అందించారని అన్నారు.తర్వాత మహాత్మా గాంధీ జీ,రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్,మరియు మహనీయుల చిత్రపటాలకు పూజా నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బసప్ప మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి 1947న స్వాతంత్రం వచ్చిందని అన్నారు.వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని పేర్కొన్నారు.అహింసా మార్గంలో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించి పెట్టారని కొనియాడారు.అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు.తర్వాత పాఠశాల ఉపాధ్యాయులు పలువురు మాట్లాడుతూ ఈ దేశంలో పుట్టిన మనం అందరం దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులందరికీ రుణపడి ఉండాలని అన్నారు.అదేవిధంగా ప్రతి ఒక్కరు బాధ్యత గల పౌరులుగా దేశం కోసం,సమాజం కోసం పని చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు,హాస్టల్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్ 79వ భారతస్వాతంత్ర దినోత్సవ%శీ దీ=ూ% పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శుక్రవారం రోజున చౌటుప్పల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయం ఆవరణలో 79 వ భారత స్వాతంత్రదినోత్సవ%శీ% ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ మున్సిపాలిటీ కన్వీనర్ బొమిరెడ్డి వెంకటరెడ్డి బిఆర్టియు జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్న%శీ% బాలరాజు కురుమ మున్సిపాలిటీ యువత అధ్యక్షులు మునుకుంట్ల నరసింహాగౌడ్ మాజీ కౌన్సిలర్ తాడూరి పరమేష్ నాయకులు సుర్కంటి శ్రీధర్ రెడ్డి మునుకుంట్ల సత్యనారాయణగౌడ్ రమణగొని రఘు బోరేం ప్రకాష్ రెడ్డి ఎండి ముర్షద్ చిన్న%శీ% మల్లేష్ వీరమల్ల సతీష్ గౌడ్ పార శ్యామ్ జువ్వి శివ బత్తుల సింహాచలం చీమకండ్ల కిష్టయ్య దొర్నాల నరేష్ బాలకృష్ణ ఖధీర్.మునీర్. తదితరులు పాల్గొన్నారు



# వసంత్ విహార్ ఫేజ్-1లో ఘన జాతీయ జెండా ఆవిష్కరించిన-

మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మన సాక్షి గొంతుక.బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వసంత్ విహార్ ఫేజ్-1, ఫేజ్-2, శ్రీమారుతి నగర్, శ్రీకృష్ణ, చంద్రవిహార్, మాతృశ్రీ నగర్, జనప్రియ, శ్రీనిలయం వంటి వివిధ కాలనీల సంయుక్త ఆధ్వర్యంలో ఏస్ ఆర్ జిమ్ వద్ద 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్, బీఎంసీ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాలనీ అధ్యక్షులు, అసోసియేషన్ సభ్యులు ఆయనకు శాలువా కప్పి సత్కరించారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. భీమ్ రెడ్డి, అమడపురం రాజు గౌడ్, హర్ష, నారీమల్ల శ్రీనివాస్, పర్వతయ్య, ఇంద్రకంటి శ్రీనివాస్ గౌడ్, కిట్టు, శివ, రమేష్ బాబు, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ ముదిరాజ్, కొండల్ రెడ్డి, బాల్ రెడ్డి, నారా శ్రీశైలం, సాయి రామ్, ప్రకాష్ రావు, నారాయణ, చారి, శ్రీశైలం, నవీన్, శ్రీనివాస్, జితేంద్ర తదితరులు పాల్గొన్నారు.కాలనీ అధ్యక్షుడు యెన్నం కిష్టా రెడ్డి మాట్లాడుతూ, “కాలనీ అభివృద్ధి, శుభ్రత, రహదారి, నీటి సదుపాయాల కోసం అందరం కలసి కృషి చేస్తాం. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన మాజీ కార్పొరేటర్ అర్జున్‌కి మన కాలనీ తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం” అని అన్నారు.మాజీ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం అంటే కేవలం చరిత్ర కాదు, మన బాధ్యత. ప్రతి కుటుంబంలో దేశభక్తి భావన పెంపొందించడమే ఈ జెండా ఆవిష్కరణ ఉద్దేశ్యం. వసంత్ విహార్ ఫేజ్-1 సహా పరిసర కాలనీల అభివృద్ధికి ఎప్పుడూ ముందుంటాను. యువత, శ్రామికులు జాతీయ చైతన్యాన్నిపెంపొందించాలి” అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు అర్జున్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, ఆయన చూపిన చొరవను ప్రశంసించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది.





# 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతియాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్

కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహానుభావుల తమ ప్రాణాలను పలంగా పెట్టారని ఎందరో మహానుభావులు స్వతంత్రం గురించి పోరాడి ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొంది స్వతంత్రం వచ్చిన రోజు స్వతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం కాబట్టి వాళ్ళ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి ఫోటోకు పూలమాలలు వేసి సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం స్వతంత్ర సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని భరతజాతి విముక్తి పొందిన చారిత్రకైనా రోజు అని తెలిపారు కోరపెల్లి గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య సారు రవీందర్ విద్యార్థినీ విద్యార్థులు యాదవ కులస్తులు అందరు పాల్గొన్నారు

# గాయత్రి స్కూల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్), 15 ఆగస్టు 2025.మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడ మండలం, సాదిరెడ్డిపల్లి గ్రామంలో గల గాయత్రి అప్పర్ ప్రైమరీ స్కూల్ లో 79 వ. స్వాతంత్ర వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ వి.విష్ణు బాబు మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం జరుపుకుంటామని, ఎంతోమంది మహనీయుల త్యాగ ఫలితంగా మనకు స్వాతంత్ర్యం లభించిందని, బ్రిటిష్ వారిని ఎదిరించిన మహనీయుల త్యాగం వృధా కాకూడదని, భవిష్యత్తుపై దృష్టి సాధించాలని, గొప్ప మహనీయుల త్యాగ ఫలితంగా లభించిన స్వాతంత్రాన్ని కాపాడుకొని దేశాభివృద్ధికై పాటుపడాలని, ఆర్థిక సామాజిక ,నైతిక స్వాతంత్రం ప్రతి ఒక్కరికి ముఖ్యమని, తమ కర్తవ్యాలను బాధ్యతలను నిర్వర్తించాలని, అందరితో కలిసి మెలిసి అభివృద్ధికై పాటుపడాలని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి. అమర్ రాజ్, ఎం. ప్రియాంక , సి హెచ్. మమత మరియు కృష్ణ , దేవేందర్, నరసమ్మ పాల్గొన్నారు.




# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు15: మెదక్ జిల్లా. శివంపేట మండల వ్యాప్తంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కమలాద్రి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, పోలీస్ స్టేషన్లో మధుకర్ రెడ్డి, ప్రభుత్వ దావకానాలో సాయి సౌమ్య, ఎంఈఓ కార్యాలయం వద్ద ఎంఈఓ బుచ్చా నాయక్, ప్రభుత్వ గిరిజన వసతి గృహంలో వార్డెన్ యాదగిరి, పశు వైద్యశాల వద్ద సంధ్య, ప్రాథమిక సహకార వ్యవసాయ కార్యాలయం వద్ద చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా త్రివర్ణ పతాకం. ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల, కృషి ఫలితాల ప్రతిఫలమే స్వాతంత్ర దినోత్సవం. బ్రిటిష్ పాలకుల పతనానికి అల్లూరి సీతారామరాజు,మహాత్మా గాంధీ,సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,చంద్రశేఖర్ ఆజాద్ ఇలా ఎందరో మహానుభావులు ప్రాణాలను పణంగా పెట్టి భారతదేశాన్ని బ్రిటిష్ పాలకుల చేతుల్లో సంకెళ్లుగా బంధింపబడిన భారతదేశానికి విముక్తి, కోసం అనేకమైన, పోరాటాలను, ఉద్యమాలను, నిర్విరామంగా, పెద్ద ఎత్తున, ప్రజల్లో చైతన్యం కలిగించి, అనేక పోరాటాల ద్వారా బ్రిటిష్ పాలకుల చేతిలో నుండి భారతదేశాన్ని ఆగస్టు 15న 1947 సంవత్సరంలో భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించింది. భారతదేశాన్ని అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతగా, భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి, కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పుకోవచ్చు.





# హత్నూర మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు 15// హత్నూర మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఘనంగా 79వ. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ పర్వీన్ షేక్. ఎంపీడీవో కార్యాలయం వద్ద. ఎంపీడీవో శంకర్.పోలీస్ స్టేషన్ లో ఎస్సై శ్రీధర్ రెడ్డి.జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలంపించారు. వివిధ విభాగాల ప్రభుత్వ కార్యాలయాల్లో.ప్రభుత్వ కళాశాల పాఠశాలలతో పాటు ప్రవేట్ పాఠశాల. అంగన్వాడీ కేంద్రాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు తమ తమ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు.అదేవిధంగాఈసందర్భంగా తహసిల్దార్ పర్వీన్ షేక్ మాట్లాడుతూ.ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని. ఆ మహనీయుల వల్ల మనమందరం ఈరోజు స్వేచ్ఛ వాయువును పీల్చుకుంటున్నామని. విద్యార్థి దశ నుండే పిల్లల్లో దేశభక్తితో పాటు ఆ మహనీయుల స్ఫూర్తిని నింపాలని సూచించారు. అనంతరం న్యూతేజ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్కులు. పెన్. పెన్సిల్స్.బహుమతిగా అందజేశారు.ఈ కార్యక్రమంలో.వివిధ విభాగాల ప్రభుత్వ అధికారులు.కళాశాల పాఠశాల ఉపాధ్యాయులు. విద్యార్థులు నాయకులు గ్రామస్తులు యువకులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పొల్యూషన్ ఫ్రీ పటాన్చెరువు,

మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరులో నిర్వహించిన “2%ఖ% రన్. ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 15,పటాన్‌చెరు పట్టణంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ఆధ్వర్యంలో “2%ఖ% రన్ %-% పొల్యూషన్ ఫ్రీ పటాన్‌చెరు” కార్యక్రమం శుక్రవారం ఉత్సాహంగా జరిగింది. పటాన్‌చెరు శాసనసభ్యులు శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి , మాదిరి ప్రిథ్వీరాజ్ తో కలిసి జెండా ఊపి 2%ని% రన్‌కు శ్రీకారం చుట్టారు.కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో స్థానిక యువత, మహిళలు, విద్యార్థులు, సీనియర్ పౌరులు, అలాగే ప్రభుత్వ ఉద్యోగులు, పరిశ్రమల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు. పటాన్‌చెరు, బీరంగూడ, రుద్రారం, ముత్తంగి, వివిధ ఫ్యాక్టరీ ఏరియాల నుండి వచ్చిన వందలాది మంది పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పర్యావరణ హిత నినాదాలతో పాల్గొన్న పిల్లలు కార్యక్రమానికి చైతన్యం నింపారు.ఈ సందర్భంగా ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ “మన ప్రాంతంలో పెరుగుతున్న పారిశ్రామిక మరియు వాహన కాలుష్యం ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ సమస్యపై ప్రజల్లో అవగాహన పెంచి, పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరాన్ని గుర్తు చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం. వృక్షారోపణ, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, శుభ్రత నిర్వహణలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం తప్పనిసరి” అని తెలిపారు. అలాగే ఆయన, “ప్రతీ పౌరుడు పర్యావరణ పరిరక్షణలో తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. కాలుష్యరహిత పటాన్‌చెరు కోసం మనం తీసుకుంటున్న చర్యలకు సమాజం కూడా తోడ్పాటు అందించాలి” అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుడెం మధుసూదన్ రెడ్డి, అందరి అశోక్, పోచారం కృష్ణ, ఆంజనేయులు , శాంతినగర్ అసోసియేషన్ అధ్యక్షులు అంజి రెడ్డి , పాల్గొన్న వారందరికీ ధ్రువపత్రాలు మరియు మొక్కల నాటేందుకు మొక్కలు అందజేశారు. చిన్నారులు పర్యావరణంపై నినాదాలు చేస్తూ పాదయాత్రలో చురుకుగా పాల్గొన్నారు. చివరగా, ప్రిథ్వీరాజ్ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.



RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

# వలిగొండలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

వలిగొండ ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలలో. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్దశరథ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జలంధర్ రెడ్డి ఎంపీవో కేదీశ్వర్ పోలీస్ స్టేషన్లో ఎస్సై యుగంధర్ గౌడ్ వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో అంజనీదేవి ఎం ఈ ఓ కార్యాలయంలో ఎంఈఓ భాస్కర్. ఆర్.ఐ నగేష్.ఆర్.ఐ కరుణాకర్.రెడ్డి.రాజకీయ నాయకులు వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమానాయక్ కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి వలిగొండ మాజీ సర్పంచ్ బొల్ల శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు పబ్బు ఉపేందర్ బోస్ పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య.చిలుగూరి సత్తిరెడ్డి కాసులవెంకన్న. బత్తిని లింగయ్య. బంధారపు లింగస్వామి సాయిని యాదగిరి తదితరులు పాల్గొన్నారు



# శివన్న గూడెం మాజీ సర్పంచ్ మేకలమారమ్మ మృతి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలం శివన్నగూడ గ్రామానికి చెందిన కామ్రేడ్ మాజీ సర్పంచ్ మేకల మారమ్మ అనారోగ్యంతో బాధపడుతూ స్వగ్రామం లో మృతి చెందారు. శివన్న గూడెం మేజర్ గ్రామపంచాయతీలో 1995లో శివన్నగూడ సర్పంచిగా పనిచేశారు .భర్త మర్రిగూడ మండల సిపిఐ కార్యదర్శిగా ఉన్న కామ్రేడ్ మేకల రాములు మర్రిగూడ మండలం సిపిఐ మహాసభకు పోయి వస్తున్న సమయంలో మెట్ట వేసి శివన్నగూడ గ్రామంలో అతి కిరాతకంగా హత్య చేయడం జరిగింది. మేకల రాములు చనిపోయిన ఐదు సంవత్సరాల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు రాగా మేకలు మారెమ్మ సర్పంచ్ గా పోటీ చేసి అఖండ విజయం సాధించారు.



# పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం.

గ్రామ తాజా మాజీ సర్పంచ్ బుడ్డా స్వర్ణలత భాగ్యరాజ్.శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు15:మెదక్ జిల్లా. చేగుంట మండలం,చందాయిపేట గ్రామ ప్రజలకు,పెద్దలకు 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న తాజామాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలతభాగ్యరాజ్,గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ మాట్లాడుతూ 15 ఆగస్టు సందర్భంగా ఉపాధ్యాయులు ఆటల పోటీలు పాల్గొని గెలుపొందిన వారికి సర్పంచ్ తన సొంత డబ్బులతోనే సుమారు 8500 వేల రూపాయలు ప్రైస్లను తీసుకొని తన చేతిలో మీదుగా గిఫ్ట్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కిషన్ సార్ వార్డ్ మెంబర్స్ కోఆప్షన్ మెంబర్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బాల బాలికలు గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొనడం జరిగింది.






# 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- భారత 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా దేశ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు బీజేపీ రాష్ట్ర నాయకులు మండికారి బాలాజీ తెలిపారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం వల్లే ఈ రోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామన్నారు. దేశ అభివృద్ధి, సమైక్యత, సామాజిక సమానత్వం కోసం ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశం గౌరవం, సమృద్ధి కోసం యువత ముందుండాలని, రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా అందరూ పనిచేయాలని బాలాజీ కోరారు. స్వాతంత్ర్యం కేవలం పండుగలా కాక, బాధ్యతల దినంగా గుర్తుంచుకోవాలని ఆయన పేర్కొన్నారు.





# బాల నృత్య కళాకారిణికి దుబాయి వారధి సంఘం ఆర్థిక సత్కారం

రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ నీ గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు,గ్రామ నాయకుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు.ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని,వికలాంగురాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు.విద్యార్థులు,బాలికలు అంజన శ్రీ లాగా తాను ఎంచుకున్న కళలో రాణించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా కళాకారిణి అంజన శ్రీ ని దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి రూ.10 వేలతో పాటు,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్లు వాసరి రవి,దశ మందం వెంకటేశ్వర్లు,బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరు నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,మై విలేజ్ షో యు ట్యూబ్ ఫేం అంజిమామ,ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,కిరణ్,ప్రతాప్,రమ,జ్యోతి,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,గ్రామ నాయకులు రాములు, తిరుపతి,వెంకటేష్,గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్ కుమార్,యువజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుక

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర మండల పరిధిలో గల కిష్టాపురం నందు గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకులం (ముదిగొండ) లో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐనల సైదులు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పిల్లలను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం స్వతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాల మరియు పాఠశాలలో నిర్వహించిన గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అత్యపకులు సత్యం రాములు మోసే ఉపాధ్యాయులు నాగేశ్వరరావు సంజీవ్ సుధాకర్ విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ పతాకాన్ని అవమానించిన ఫారెస్ట్ అధికారి అఖిలేష్.

(బూట్లు విప్పకుండా జాతీయ జెండా ఆవిష్కరణ:)(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య)మర్రిగూడ: ఎన్నో త్యాగ ఫలితాలు స్వాతంత్ర సమరయోధుల వీర మరణాల అనంతరం 1947 ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవాన్ని సాధించుకున్నాము. భారతదేశ పట్ల భారత రాజ్యాంగం పట్ల భారతీయ పౌరులుగా ప్రతి ఒక్కరు బాధ్యతగా భారతదేశ త్రివర్ణ పతాకాన్ని గౌరవించడం ప్రాథమిక విధి. జెండా పండుగ వస్తే చిన్నపిల్లాడు సైతం బాధ్యతగా నమస్కరిస్తూ దేశ జాతీయ గీతాన్ని, గేయాన్ని ఆలపిస్తాడు. మరి అటువంటి సందర్భంలో అధికారులు తప్పులు చేస్తే దీన్ని ఏ విధంగా తీసుకోవాలి. భారత స్వాతంత్రం గురించి జాతీయ త్రివర్ణ పతాక గొప్పతనాన్ని గురించి భావి భారత పౌరులకు చెప్పాల్సిన అధికారులే తప్పులు చేస్తే ఎలా అనే ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే మర్రిగూడ మండల ఫారెస్ట్ సెక్షన్ అధికారి అఖిలేష్ మహోన్నత చరిత్ర కలిగిన భారత త్రివర్ణ పతాకాన్ని కాళ్లకు బూట్లు వేసుకొని ఆవిష్కరించడం విమర్శలకు తావిస్తోంది. కంచె చేను మేసే విధంగా మిగతా పౌరులకు బుద్ధులు చెప్పాల్సిన అధికారులే తప్పులు చేస్తే ఎలా..? ఏమాత్రం భారత స్వాతంత్రం పై అవగాహన లేకుండా బాధ్యతారహితంగా ఫారెస్ట్ అధికారి వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

# శ్రీ అక్షర గ్రామర్ స్కూల్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు

మహమ్మదాబాద్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం దేశాయిపల్లి ఎక్స్ రోడ్ లో గల అక్షర గ్రామర్ స్కూల్ లో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించబడింది. పాఠశాల కరస్పాండెంట్ %ఁ% ప్రిన్సిపాల్ ప్రహ్లాద్ రెడ్డి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో. దేశాయిపల్లి మాజీ సర్పంచ్ రఘు యాదవ్ పాఠశాల చైర్మన్ మోహన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ు"స్వాతంత్ర్యం మన పూర్వీకుల త్యాగఫలితం. పిల్లలలో దేశభక్తి, క్రమశిక్షణ, సమాజ సేవాభావం పెంపొందించాలి" అని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరిని ఆకట్టుకున్నాయి శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారి విద్యార్థిని విద్యార్థులు చిన్ని కృష్ణుని గా, గోపికమ్మ గా, వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో. ఉపాధ్యాయులు, రాజు, ప్రవళిక, సువర్ణ, రాధ, కృష్ణమ్మ, మనిషా, షాజిదా బేగం, అస్మిత, రాజేశ్వరి, నాగలక్ష్మి, అర్చన, తిరుమలయ్య, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు





# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 15 ఆగస్టు 2025.చెన్నారావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్దేన రమేష్ మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం, అమర వీరుల త్యాగఫలం, బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయమని,మన స్వాతంత్య దినోత్సవం,సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చారిత్రాత్మకమైన రోజు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రతినిధులు, నియోజకవర్గ మరియు మండల నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు, మహిళా నాయకులు, యువజన నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# పది లక్షల రూపాయల చెక్కును అందించిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు చింతకాని మండలం చిన్నమండవ గ్రామ%శీ% లో మున్నేరులో పడి ఇటీవల ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చనిపోవడం జరిగినది. వారి కుటుంబానికి మన రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు భట్టివిక్రమార్క కృషితో ఖమ్మం పరేడు గ్రౌండ్ లో భట్టివిక్రమార్క ఖమ్మం జిల్లా కలెక్టర్ చేతులమీదుగా 10,00,000 (పది) లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబానికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామ్ రెడ్డి వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చిన్నమండవ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పర్చుగాని వెంకట్రాములు మరీదు రామకృష్ణ గౌడ్ పర్చాగాని తిరుపతి రావు పర్చుగాని సతీష్ నిమ్మతోట ముత్తయ్య మోచర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025

# పల్లె దవఖాన నందు స్వతంత్ర వేడుకలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 ( ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం లోని పాలవాయి గ్రామము లో పల్లె దవాఖాన దగ్గర 79 వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్య క్రమం లో ఏఎన్ఎం లు మనోహరమ్మ ,పద్మమ్మ, పంచాయతీ కార్యదర్శి ఖాజమీర్, మాజీ సర్పంచ్ శివరామి రెడ్డి,మాజీ ఎంపిటిసి జీవన్ రెడ్డి,వన్ ఫర్ వన్ సంస్థ సభ్యులు హనుమన్న, మనోజ్, మరియు ఆశ వర్కర్స్ పద్మమ్మ,సరోజమ్మ, పీరమ్మ గ్రామస్తులు చింతలన్న అశోక్ లు పాల్గొన్నారు.




# అవార్డు మరింత బాధ్యతలు పెంచింది...మల్దకల్ మండల ఇంచార్జ్ తహసిల్దార్ ఝాన్సీ రాణి

ప్రజా గొంతుక ప్రతినిధి(మల్దకల్)ఆగస్టు15: మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఝాన్సీ రాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి , విజయుడు, జిల్లా కలెక్టర్ బి ఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.




# జాతీయ పతియాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్



ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహానుభావుల తమ ప్రాణాలను పలంగా పెట్టారని ఎందరో మహానుభావులు స్వతంత్రం గురించి పోరాడి ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొంది స్వతంత్రం వచ్చిన రోజు స్వతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం కాబట్టి వాళ్ళ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి ఫోటోకు పూలమాలలు వేసి సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం స్వతంత్ర సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని భరతజాతి విముక్తి పొందిన చారిత్రకైనా రోజు అని తెలిపారు కోరపెల్లి గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య సారు రవీందర్ విద్యార్థినీ విద్యార్థులు యాదవ కులస్తులు అందరు పాల్గొన్నారు

# శత్రువులపై గాంధీ పోరాడితే.. అంతర్గత శత్రువులపై నెహ్రూ పోరాడారు

స్వతంత్ర వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..... ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు ఖమ్మం :గాంధీజీ సారధ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.అహింసే ఆయుధంగా మహాత్ముని నేతృత్వంలో బయట శత్రువులైన బ్రిటీషర్లపై యుద్ధం గెలిచామని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ సారధ్యంలో అంతర్గత శత్రువులైన పేదరికం,అసమానతలు అస్పృశ్యత అంటరానితనంపై పోరాటానికి నాంది పలికామన్నారు.రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పాటయ్యాక అనేక సంక్షేమ అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టామని వెల్లడించారు.స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని సుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించామన్నారు.యువతను రక్షించుకుంటేనే తెలంగాణకు భవిత అని యువత ఉద్యోగ ఉపాధికి పెద్ద పీట వేస్తున్నామన్నారు.బాధ్యతలు స్వీకరించిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించామని 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు చేశామని భట్టి స్పష్టం చేశారు.



# మత్తడి పోస్తున్న పాకాల సరస్సు పూజలు చేసిన ఎమ్మెల్యే



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) 15 ఆగస్టు 2025నర్సంపేట నియోజకవర్గం గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో నర్సంపేట నియోజకవర్గం లోని పాకాల సరస్సు అలుగుపోవడంతో, గౌరవ ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి పాఖాల కట్ట మైసమ్మకు కుంకుమ పసుపులతో పూజలు చేసి, అనంతరం పాఖాల అలుగులో ప్రవహిస్తున్న గంగమ్మకు కుంకుమ పసుపు పుష్పాలను సమర్పించి, గంగమ్మ తల్లిని శిరస్సుపై చల్లుకొని అభివందనం చేశాడు.అనంతరం పాకాల మత్తడి పోస్తుండగా, చూసేందుకు వచ్చిన పర్యాటకులంతా ఎంతో ఆహ్లాదకరంగా గౌరవ శ్రీ దొంతి మాధవరెడ్డి సెల్ఫీలు ఫోటోలు దిగారు. అనంతరం గౌరవ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ, అధికారికంగా 25 వేల ఎకరాలు, అనధికారికంగా 35 వేల ఎకరాల భూమికి సాగు నీరు అందించే ఈ పాఖల సరస్సు నాటి కాకతీయులు ఇచ్చిన వరమని, దానికి ప్రతి ఏటా వర్ణుడు తోడై ఈ ప్రాంత ప్రజలకు మాకు ఆశీర్వాదం అందిస్తున్నారని, అత్యధిక దిగుబడినిస్తూ ప్రతి సంవత్సరం రెండు పంటలతో ఈ ప్రాంతం విరసిల్లే విధంగా సాగుతుందని అన్నారు .అతి త్వరలో పాకాల ఆయకట్టు కాలువలను అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు ఇబ్బందులు కలగకుండా నీరందించేందుకు కృషి చేస్తామని అన్నారు .ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఖానాపురం మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోకారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకుతమవంతు ప్రోత్సాహం

బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ వలిగొండ ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి. వలిగొండ మండలంలోని గోకారం గ్రామంలో 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఏలే చంద్రశేఖర్ ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి అత్యధిక మార్కుల సంపాదించిన విద్యార్థినిలకు ప్రధమబహుమతి 5,000 ద్వితీయ బహుమతి 3,000 తృతీయ బహుమతి 3,000 చొప్పున అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలలో చదివిన చాలామంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగారని అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉంటారు కావున తల్లిదండ్రులు అందరు గమనించి ప్రభుత్వ పాఠశాలకి పిల్లల్ని చేర్చాలని కోరారు




# 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతియాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట/ ప్రతినిధి/ రాజు యాదవ్ కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన యాదవ సంఘం అధ్యక్షుడు బక్కతట్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మనకు స్వాతంత్రం వచ్చి నేటికి 79 సంవత్సరాలు దేశ స్వతంత్రం కోసం పోరాడిన మహానుభావుల తమ ప్రాణాలను పలంగా పెట్టారని ఎందరో మహానుభావులు స్వతంత్రం గురించి పోరాడి ప్రాణాలు అర్పించి బ్రిటిష్ పరిపాలన నుండి విముక్తి పొంది స్వతంత్రం వచ్చిన రోజు స్వతంత్ర దినోత్సవంగా మనం జరుపుకుంటున్నాం కాబట్టి వాళ్ళ అమరవీరుల త్యాగాలను గుర్తు చేస్తూ వారి ఫోటోకు పూలమాలలు వేసి సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం స్వతంత్ర సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకొని భరతజాతి విముక్తి పొందిన చారిత్రకైనా రోజు అని తెలిపారు కోరపెల్లి గ్రామ ప్రజలందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజయ్య సారు రవీందర్ విద్యార్థినీ విద్యార్థులు యాదవ కులస్తులు అందరు పాల్గొన్నారు



# పి ఏ సి ఎస్ చైర్మన్ పదవి కాలం పొడగింపులోభాగంగా పల్లాభిషేకం

గండీడ్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం తెలంగాణ ప్రభుత్వం పి.ఐ.సి. చైర్మన్‌ల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి.వ్యవసాయ శాఖ మంత్రి.తుమ్మల నాగేశ్వరరావు కి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి , హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేస్తు. పి ఏ సి ఎస్ గండీడ్ సహకార సంఘం బ్యాంకు ఆవరణలో పల్లాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పి ఏ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు. కమతం మమత, ఈ.దశరత్ గౌడ్,కె.చెంద్రయ్య, ఈ.రాంరెడ్డి,జె,వెంకటయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది





# కరీంనగర్ జిల్లాలో ఉత్తమ వైద్య సేవలు అందించిన 108 ఎమర్జెన్సీ మెడికల్‌టెక్నీషియన్‌బక్కతట్లఐలయ్య

ఎంతోమంది నిరుపేద ప్రాణాలకు పురుడు పోసిన ఐలయ్య ప్రజా గొంతుక న్యూస్ / వీణవంక ప్రతినిధి/ రాజు యాదవ్ 79 వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగాకరీంనగర్ జిల్లాలో 108 సేవలను అందించిన ఉత్తమ %జూఅశ్రీశీ.జువ్% లనుగుర్తించి అవార్డులు అందించిన జిల్లా వైద్యాధికారి డిఎంహెచ్వో వెంకటరమణ గారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వీణవంక మండలంలో 108 %జువ్% గ పనిచేస్తున్న బక్కతట్ల ఐలయ్యను ప్రశంసింప చేశారు తను ఏనలేని సేవలు అందిస్తూ ఎంతోమంది ప్రాణాలను కాపాడి తను చేస్తున్న వైద్య సేవలను గుర్తించి కరీంనగర్ జిల్లాలో ఉత్తమ %వవ్% ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గా గుర్తించి సత్కరించారు ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా 108 ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ గారు జిల్లా మేనజర్ ఇమ్రాన్ గారు పాల్గొన్నారు ఏనలేని వైద్య సేవలు అందిస్తున్న బక్కతట్ల ఐలయ్యకు ప్రశంసలు తెలీయజేసారు



# యేసు క్రీస్తు సహవాస కమిటీ ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు






ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలో అపోస్తులిక్ ప్రేయర్ హౌస్ చర్చి ఆవరణంలో యేసు క్రీస్తు సహవాస కమిటీ వారు పెద్దలు పాస్టర్లు పాస్ట్రమ్మలు మరియు సువార్తికులు సంఘ సభ్యులు పిల్లలు పెద్దలు అందరూ కలిసి 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్ని ఆనందంతో సంతోషంతో ఘనంగా జరుపుకున్నరు.అలాగనే దేశం కోసం వారి ప్రాణాలను త్యాగం చేసి స్వాతంత్ర పోరాటంలో వారు చేసిన కృషిని జ్ఞాపకం చేసుకొని మూడు రంగుల జెండా ఆవిష్కరించడం జరిగింది.మరియు దేశ సమైక్యత కోసం కోసం మూడు గంటలు ప్రార్థన జరిగింది.ఈ కార్యక్రమంలో,కమిటీ,ప్రెసిడెంట్ పూజారి.సాల్మన్,గౌరవ సలహాదారులు అపోస్తులు వై. లాజర్ ,కే.బర్నబాస్,కమిటీ పాస్టర్స్ పాస్టర్ అమ్మ,సువార్తికులు. తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు..

## జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ....

వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక )ఆగస్టు15



79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను ఆయన మాట్లాడుతూ.... అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, హాజరయ్యారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు....పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాలోని మెప్మా మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు. జిల్లాలో కొత్తగా 17వేల 490 రేషన్ కార్డులను జారీ ఈ ఏడాది జులై 14 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. చేతిలో రేషన్ కార్డుతో రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. జిల్లాలో కొత్తగా 17,490 రేషన్ కార్డులను జారీచేయడం జరిగింది. ప్రస్తుతం వున్న కార్డుల్లో కొత్తగా 29,858 మందిని చేర్చడం జరిగింది. ఏప్రిల్ నెల నుండి దొడ్డు బియ్యానికి బదులుగా సన్న రకం బియ్యాన్ని రేషన్ కార్డులో ఉన్న ప్రతి సభ్యునికి అందచేయడం జరుగుతుంది.జిల్లాలో రైతు రుణమాఫీ పథకంతో 60,545 రైతులకు రుణ విముక్తిగత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి ఈ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసింది. జిల్లాలో రైతు రుణమాఫీ పథకం కింద మొత్తం 60వేల 545 మంది రైతులకు 480 కోట్ల 91 లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది.ఇందిరమ్మ రైతు భరోసా కింద ఎకరాకు రూ.12 వేల పెట్టుబడి సాయం ప్రకటించాం. పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశాం. జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశాం. రాష్ట్రంలోని 70 లక్షల, 11 వేల, 184 మంది రైతులకు ఈ సాయం అందించాం. కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించాం. జిల్లాలో యాసంగి సీజన్ కు 1,75,869 మంది రైతులకు రూ.205.9 కోట్లను వారి ఖాతాలలో జమచేయడం జరిగింది. జిల్లాలో గత ఏడాది 4.99కోట్ల టన్నుల ధాన్యం కొనుగోలులి7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం. సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాం. జిల్లాలో గత ఏడాది 388 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి 4 కోట్ల 99 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగింది.వ్యవసాయానికి ఉచిత విద్యుత్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. దీని కోసం రూ.16,691 కోట్ల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నాం. జిల్లాలో వ్యవసాయ ఇతర రంగాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్ అందించేందుకు జిల్లాలో కొత్తగా 29, 33/11 కె వి ఉపకేంద్రాలను రూ.45.43 కోట్ల వ్యయంతో పని ప్రారంభించబడి పురోగతిలో ఉన్నాయి.ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి రూ.1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశామన్నారు.లిఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ లో రాష్ట్రంలోనే జిల్లా 10వ స్థానంలితొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి రూ.22,500 కోట్లు వెచ్చిస్తున్నాం. ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నాం. జిల్లాలో 6,538 మంది లబ్దిదారులను ఇందిరమ్మ కమిటీల ద్వారా ఎంపిక చేయడం జరిగింది. ఇందులో 52% ఇండ్ల నిర్మాణలను ప్రారంభించడం జరిగింది. గ్రౌండింగ్ లో మన జిల్లా రాష్ట్రంలో 10 స్థానంలో ఉండేటట్లు కృషి చేసిన అధికారులను, సిబ్బందిని అభినందిస్తున్నాను.స్థానిక సంస్థలలో విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించిందన్నారు.లిసుప్రీంకోర్టు తీర్పునకు అనుగుణంగా రాష్ట్రంలోని ఎస్సీల్లో ఉన్న 59 ఉప కులాలను మూడు గ్రూపులుగా విభజించి గ్రూప్- 1 లో 15, గ్రూప్ -2 లో 18, గ్రూప్ -3 లో 26 కులాలను చేర్చాం. ఆరోగ్యశ్రీ పెంపుతో ప్రజలకు భరోసాలి ఆరోగ్య శ్రీ ప్రభుత్వానికి కీలకమైన స్కీం. బాద్యతలు స్వీకరించిన వెంటనే ఆరోగ్య శ్రీ పరిధిని రూ.5 నుండి 10 లక్షలకు పెంచాం. జిల్లాలో ఏప్రిల్ 2024 నుండి నేటివరకు 14 వేల 484 మంది లబ్దిదారులకు 36 కోట్ల 59 లక్షల రూపాయలను ఖర్చు చేయడం జరిగింది.వైద్య రంగానికి ప్రభుత్వం పెద్దపీటలి27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నాం. రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నాం. ఈ ప్రభుత్వం వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేసింది. జిల్లాలో ఉన్న 330 పడకల ఆసుపత్రిని 530 పడకల ఆసుపత్రిగా మార్చడం జరిగింది. పెబ్బేర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా మార్చేందుకు ముఖ్య మంత్రి జిల్లా పర్యటన సందర్భంగా శంకుస్థాపన చేశారు. జిల్లాలో డయాబెటిస్ వ్యాధిని నియంత్రించేందుకు “మిషన్ మధుమేహ కార్యక్రమం ద్వారా 30 సంవత్సరాలు దాటిన 3 లక్షల 10 వేల మందికి పరీక్షలు నిర్వహించి, 19 వేల 643 మందికి డయాబెటిస్ వ్యాధి ఉన్నట్లుగా గుర్తిందాము. అలాగే డయాబెటిస్ రోగులకు అవసరమైన చికిత్స మరియు మందులు సకాలంలో పంపిణీ చేయటం జరుగుతుంది.మహాలక్ష్మి పథకంతో ఇటీవల 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి సాధనలిఈ ప్రభుత్వం వచ్చిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ. 6790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల 38లక్షల 68వేల మంది మహిళలు ప్రయాణించి 97కోట్ల 54లక్షల రూపాయల లబ్దిపొందడం జరిగింది. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా రూ.46,689 కోట్లు సమకూర్చింది. రూ. 500లకే వంటగ్యాస్ సరఫరాలి వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 84వేల 934 మందికి గాను 2లక్షల 34వేల 879 సిలిండర్లను పంపిణీ చేసి రూ.6.56కోట్ల లబ్ది చేకూర్చడం జరిగింది. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి ద్వారా 2025-26 సంవత్సరానికి గాను ఇప్పటివరకు 62కోట్ల 21లక్షల రుణాలను అందించడం జరిగింది. అలాగే రూ.13.06 కోట్ల వడ్డీ లేని ఋణము మంజూరు చేయడం జరిగింది. జిల్లాలో 10 మండల మహిళా సమాఖ్యలకు ఒక్కొకటి చొప్పున 10 ఆర్టీసీ బస్సులను అందించడం జరిగింది. వీటి ద్వారా ప్రతి మండల మహిళా సమాఖ్యకు నెలకు దాదాపుగా 69వేల ఆదాయం వస్తుంది. మహిళా సంఘాల ద్వారా 2025-26 సంవత్సరానికి గాను 30వేల 210 మంది విద్యార్థులకు ఒకొక్కరికి రెండు జతల దుస్తులు కుట్టించడం జరిగింది.20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ యువత ఉద్యోగ, ఉపాధికి పెద్ద పీట వేస్తున్నాం. ఈ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణం టీజీపీఎస్సీని సంస్కరించింది. 20 నెలల కాలంలో దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం.తెలంగాణ మాగాణాలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీపడబోదు. శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుంది. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 15 ఆగస్టు 2025. చెన్నారావుపేట మండల కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న గారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బాల్నే వెంకన్న మాట్లాడుతూ,స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం, అమర వీరుల త్యాగఫలం, బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం,మన స్వాతంత్య దినోత్సవమని, సామ్రాజ్యవాదుల సంకెళ్ళు తెంచుకుని భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన దినోత్సవమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్క అశోక్,సొసైటీ చైర్మన్లు చింతకింది వంశీ,మాజీ జెడ్పిటిసి రామ్ రెడ్డి,మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీ,మండల ఉపాధ్యక్షులు,కుసుమ నరేందర్. చెరుకుపల్లి విజేందర్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ గఫర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు, అనుముల కుమారస్వామి, కొండవీటి ప్రదీప్ కుమార్, అమ్మ రాజేష్, సొసైటీ డైరెక్టర్లు, జున్నుతుల మహేందర్ రెడ్డి,భూక్య రవి,సాదు నర్సింగ్ రావు,ప్రచార కార్యదర్శి గట్ల కిష్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు కందగట్ల సాంబయ్య,మండల నాయకులు హంస విజయరామరాజు,ములుక సాంబయ్య, మాజీ సర్పంచ్ కుండే మల్లయ్య,మాజీ ఎంపిటిసి మాదాసి కుమారస్వామి,మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్,అడుప అశోక్. బాపూరావు. అన్వేష్. మండల మాజీ ప్రజా ప్రతినిధులు,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,గ్రామాల పార్టీ అధ్యక్షులు,మాజీ వార్డ్ మెంబర్లు, గ్రామ కమిటీ నాయకులు,మండల నాయకులు,ముఖ్య కార్యకర్తలు,బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు. తదితరులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# గంగాపుత్ర సంఘం ఆధ్వర్యంలో జెండ ఆవిష్కరణ.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి

జిల్లా.రామారెడ్డి.మండలం మద్దికుంట గ్రామంలో గంగా పుత్ర సంఘం ఆధ్వర్యంలో 79వ. స్వాతంత్ర్య దినోత్సవం నాడు సంఘం అధ్యక్షుడు. ఆధ్వర్యంలో జెండ ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం సబ్యులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వోడితల ప్రణవ్ జన్మదిన సందర్భంగా

# రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది



ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు యాదవ్హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు జన్మదినాన్ని పురస్కరించుకొని, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ నిర్వహణలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారి సౌజన్యంతో మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక వినాయక గార్డెన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూబీ వొడితల ప్రణవ్ బాబు హుజూరాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్నటువంటి ప్రజారంజక పథకాలను హుజూరాబాద్ ప్రజలకు అందిస్తున్నటువంటి ప్రణవ్ బాబు గారి జన్మదినం ఒక వేడుకగా మాత్రమే కాకుండా, ఈ సమాజానికి ఉపయోగపడే విధంగా ఒక మహత్తర రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించినందుకు యువజన కాంగ్రెస్ సైనికులుగా గర్వపడుతున్నామని అన్నారు.ప్రాణాన్ని మించింది ఇంకొకటి లేదు. ప్రాణాన్ని రక్షించేది రక్తదానం అలాంటి ఈ పుణ్యకార్యంలో యువజన కాంగ్రెస్ సైనికులు అందరూ తమ విలువైన సమయం, శక్తి రక్తదానం చేసి మరొక ప్రాణాన్ని రక్షించే గొప్ప సేవ చేయడం జరిగిందన్నారు. ఈ రోజు మనం రక్తదానం చేస్తున్నామంటే, రేపు అనాథలకో లేదా ఆకస్మాత్తుగా ప్రమాదానికి గురైన వారికో, ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికో కొత్త జీవితాన్ని అందించడంలో ఈ రక్తదానం గొప్ప సంజీవని అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నామని అన్నారు. ఇదే మానవత పథంలో యువత అంతా కూడా ఏకమై సమాజసేవలో పాలుపంచుకోవాలని కోరుకుంటూ వొడితల ప్రణవ్ బాబు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నిత్యం సేవ చేసేందుకు ఆ భగవంతుని కృప ఉండాలని, రాబోయే రోజుల్లో గొప్ప గొప్ప పదవులు అధిరోహించి, హుజురాబాద్ నియోజకవర్గ ప్రజల మన్నలను మరింత గొప్పగా పొందాలని కోరుకుంటున్నామని అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ తెలిపారు. ఈ రక్తదాన శిబిరాన్ని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు గారు సందర్శించి రక్తదానం చేసిన రక్త దాతలు అందరికీ ప్రత్యేక అభినందనలు మరియు కృతజ్ఞతలు తెలిపి, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల కమిటీకి ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. అలాగే, మానవత్వ ధోరణితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసినటువంటి యువజన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి వైద్య సిబ్బందికి, రక్తదాతలందరికీ బుడిగె శ్రీకాంత్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.



# స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలంలోని రంగదాముని పల్లెగ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణల79వ, స్వాతంత్ర్య దినోత్సవా వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి స్రవంతి జాతీయ పతాకాన్ని ఎగురవేసి, ఆనాటి భారత జాతి విముక్తికోసం పోరాడిన అమరవీరుల గుర్తు చేసుకిని స్వేచ్ఛ స్వతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించి పరస్పరం శుభాకాంక్షలు తెల్పుకుని మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సిబ్బంది గ్రామప్రజలు స్కూల్ టీచర్ అంగన్వాడ్ టీచర్ ఆశ లు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025



## జాతీయ జెండాను ఆవిష్కరించిన సిఐటియు జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్ ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ భారతదేశ స్వతంత్ర పోరాటం కేవలం ఒక ఉద్యమం కాదని అది ఒక అపారమైన త్యాగాలకు ప్రతీక అని ఒకవైపు గాంధీజీ చూపించిన హింస మార్గం, కోట్లాదిమంది ఒక కొత్త స్ఫూర్తిని నింపిందని మరోవైపు సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ రాజ్ గురు చంద్రశేఖర్ ఆజాద్ లాంటి విప్లవ వీరులు సాయుధ పోరాటంతో కమ్యూనిస్టు బాటలో యువతను ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి యువతను స్వతంత్ర పోరాటంలో జాగృతం చేశారని ఆనాటి స్వాతంత్ర పోరాటంలో హిందువులు ముస్లింలు సిక్కులు జైనులు బౌద్ధులు సోషలిస్టులు సెక్యులర్ వాదులు మాత్రమే స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని ఆరెస్సెస్, దాని అనుబంధ సంస్థలు సావర్కర్, హెగ్డే వార్ లాంటి మితవాదులు స్వాతంత్ర పోరాటానికి దూరంగా ఉన్నారని అరెస్టయినా సావర్కర్ బ్రిటిష్ ప్రభుత్వానికి దాదాపు 12 క్షమాభిక్ష ఉత్తరాలు వ్రాసాడని క్షమాభిక్ష తర్వాత కూడా బ్రిటిష్ వాళ్ళకి అనుకూలంగా పనిచేశాడని అన్నారు రాజ్యాంగాన్ని నమ్మని తాతకు స్వాతంత్రం వచ్చి 72 సంవత్సరాల వరకు కూడా నాగపూర్ లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండాను ఎగరవేయలేదని చెప్పారు

# జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్........





వనపర్తి జిల్లా (ప్రజా గొంతుక) ఆగస్టు 15వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో 79వ స్వాతంత్ర్యదినోత్సవం వేడుకల్లో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ శుక్రవారం రోజు ఉదయం 8:30 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎస్పీ మాట్లాడుతూ జిల్లా ప్రజలకు, పోలీస్ సిబ్బందికి 79వ స్వాతంత్ర్య దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. "బ్రిటీష్ పాలన నుండి మనకు స్వాతంత్ర్యం లభించి నేటితో 78 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సుదీర్ఘ ప్రయాణంలో దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి సాధించింది. ఈ శుభ సందర్భంలో మన స్వాతంత్ర్య సమరయోధుల గొప్ప త్యాగాలను మనం తప్పకుండా గుర్తు చేసుకోవాలని ఆయన అన్నారు. దేశ, రాష్ట్ర అభివృద్ధిలో శాంతి భద్రతల ప్రాముఖ్యతను తెలిపినారు. "పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యత, నిబద్ధతతో పనిచేయాలి. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి. ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్థకత లభిస్తుంది" అని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా, భారతదేశం "భిన్నత్వంలో ఏకత్వం" అనే గొప్ప సిద్ధాంతానికి ప్రతీక అని, వివిధ భాషలు, జాతులు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరం ఒకే తాటిపై నడుస్తున్నామని ఆయన గుర్తు చేశారు. "భారతీయులుగా జన్మించినందుకు మనమందరం గర్వపడాలి. ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించి, ప్రజల మన్ననలు పొందాలి" అని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు పోలీసు కార్యాలయం సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్యారమ్స్ డబుల్స్ విజేతలుమొదటి బహుమతి1) సుదర్శన్, ఏ ఆర్, హెడ్ కానిస్టేబుల్2) హరుంబాషా, ఏ ఆర్ కానిస్టేబుల్ ద్వితీయ బహుమతి1) నవీన్, కానిస్టేబుల్ కంట్రోల్ 2) రూమ్ రాఘవేందర్, కానిస్టేబుల్ కంట్రోల్ రూమ్చదరంగం విజేతలుమొదటి బహుమతి 1) అవినాష్ ట్రాఫిక్ కానిస్టేబుల్ ద్వితీయ బహుమతి 2)రాము, జూనియర్ అసిస్టెంట ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఇతర పోలీసు ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఛలో..పరిగి ఎమ్మార్పీఎస్ సభ



ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కొడుదుటి భాను ప్రకాష్ మాదిగ పత్రిక ప్రకటన చేస్తూ ఈ విదంగా అన్నారు.నేడు పరిగి కేంద్రంలోని ప్రభుత్వ గెస్ట్ హౌస్ వద్ద పరిగి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఉంటుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ వస్తున్నారు.ముఖ్య విషయం వృద్ధులు వితంతువులు మరియు ఒంటరి మహిళలు,బీడీ కార్మికుల పెన్షన్ 2000 నుంచి 4000 వేలకు పెంచాలని అదేవిధంగా వికలాంగుల పెన్షన్ 4000 నుంచి 6000 పెంచాలని కండరాల క్షీణతతో బాధపడుతున్న వారికి పదిహేను వేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ, సెప్టెంబర్ 3న,హైదరాబాదులోని ఎల్బి స్టేడియంలో జరగబోయే వృద్ధులు వితంతువులు వికలాంగుల మహా గర్జన సభను విజయవంతం చేసుకోవడంలో భాగంగా నేడు పరిగి లోని శారదా గార్డెన్ లో మధ్యాహ్నం 2 గంటలకు చేయూత వికలాంగుల పెన్షన్ దారులతో సన్నాహక సదస్సు కార్యక్రమానికి వృద్ధులు వితంతువులు వికలాంగులు భారీగా తరలివచ్చి విజవంతం చేయాలని కోరినారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ఉప్పల్ ప్రజా గొంతుక ప్రతినిధిచిలుక నగర్ మాల సంక్షేమ సంఘం నందు ఏర్పాటుచేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు స్థానిక కార్పొరేటర్ పొన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేయడం జరిగినది. వీరికి చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాస శేఖర్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించడం జరిగినది. అనంతరం జండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఇంకా ఈ కార్యక్రమంలో చిలుక నగర్ మాల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మంచినీళ్ల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు అన్నముల వీర జాయింట్ సెక్రెటరీ శ్రీనివాసరావు, అనిల్ ,సుదర్శన్ ,సంఘం సలదారులు కోంద్ర రాములు, పడిగం రామ్ నర్సయ్య ,కొంగర రామచంద్రం, దేవుళ్ళ పురుషోత్తం, బెజ్జం రవికుమార్ ,సాయి, అర్జున్,బన్నీ బాబురావు ,రామకృష్ణ ,ఇంకా సీనియర్ రిపోర్టర్ అంజన్ కుమార్, కొంద్ర లింగస్వామి తదితరులు పాల్గొనడం జరిగినది

## మునుగోడు క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగరేసి స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనకోసం మనం ఎంత ఆలోచిస్తామో దేశం కోసం ఆలోచించి దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవాలన్నారు. స్వాతంత్ర సమరయోధుల పోరాట బలం అమరవీరుల త్యాగఫలం ,బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం మన స్వాతంత్ర దినోత్సవమని పొందిన చారిత్రాత్మకమైన దినోత్సవ మనీ పేర్కొన్నారు. వివిధ మండల అధ్యక్షులు గ్రామ కార్యకర్తలు కార్యదర్శిలు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.అదేవిధంగా మర్రిగూడ మండలం లింకలపల్లి గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ ఎందరో త్యాగ పోరాటం ఫలితంగా భారతదేశానికి వచ్చిన స్వాతంత్ర ఫలాలు అందరికీ అందించాలనే దేశ సమగ్రతని సౌరభౌమధికారాన్ని కాపాడవలసిన బాధ్యత దేశ పౌరుల మీద ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్వాడిటీచర్లు, గ్రామ సెక్రెటరీ, ప్రతినిధులు, ఆయలు ఆశా వర్కర్లు , అంబేద్కర్ కమిటీ కార్యకర్తలు,అన్ని కుల సంఘాల పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహం దగ్గర జెండా ఆవిష్కరించారు.

## చర్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల పరిదిలోని 78 వ బూత్ లో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన స్వాతంత్రోద్యమ నాయకులను స్మరించుకోవడం జరిగినది.అలాగే ఆపరేషన్ సిందూర్ విజయం గురించి,కేంద్ర ప్రభుత్వ పధకాలను వివరించడం జరిగింది.అనంతరం మిటాయిలు, చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్,మాజీ మండల అధ్యక్షులు నక్కా కన్నా రావు,సీనియర్ నాయకులు సాధం లొకనాధం, శ్రీధర రామ చంద్ర రావు, దినసరపు తరుణ్ రెడ్డి, పుగాకు పూర్ణ చందు,బత్తుల వెంకటేశ్వర్లు,చిడెం గోపి, ఆలెం సమ్మయ్య,కొండేటి చంద్ర శేఖర్,బీబీసి జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు,కుమార స్వామి,కల్లూరినవదీప్,నాగరాజు,జి.రామారావు,ప్రేమ్,యు.రామారావు తదితరులుపాల్గొన్నారు.

## మూసి పై గుంటలు మున్నాల ముచ్చటేనా?



వలిగొండ ఆగస్టు 15 ప్రజాగొంతుక ప్రతినిధి వలిగొండ మండల కేంద్రంలో నుండి నల్లగొండకు వెళ్లే మెయిన్ రోడ్డు పైన మూసి వంతెన నిర్మించి కొద్ది సంవత్సరాలలే అవుతున్నప్పటికీ.ఇప్పటికీ అనేకసార్లు మూసి వంతెన పై గుంటలు పడడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడడం జరిగింది. చాలాసార్లు రిపేర్లు కూడా చేయడం జరిగింది కానీ ఎన్నిసార్లు రిపేర్ చేసినా మున్నాల ముచ్చట లాగానే మూసి పై గుంటలు పడడం వానదారులకు ఇబ్బంది ఎదురవుతుండడం పట్ల స్థానిక ఎమ్మెల్యే కుంభం.అనిల్ కుమార్ రెడ్డి నిన్నగాక మొన్న ఆరు నెలల క్రితమే 32 లక్షల రూపాయలతో మరమ్మతులు చేయించినప్పటికీ మళ్లీ యధావిధిగా గుంటలు ఏర్పడి వానదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు దీనికి శాశ్వతంగా గుంటలు పడకుండా వానదారులకు ఇబ్బందులకు కాకుండా చూడాలని ప్రజలు వాహనదారులు కోరుతున్నారు





## ప్యూరిఫైడ్ వాటర్ కోసం... 20వేలు అందజేసిన షాహాబుద్దీన్

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో... 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా... షాహాబుద్దీన్ ఖాన్ మాట్లాడుతూ.... విద్యార్థినీ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే... మంచినీటి సౌకర్యం ఉండాలి అంటూ.. ప్రస్తుతం ఉన్న వాతావరణం బట్టి మంచినీరు తాగకపోతే.. ఫుడ్ ఇన్ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉంటాయి.. అలాగే వాంతులు విరోచనాలు కలిగే అవకాశాలు ఉంటాయి కాబట్టి మంచి సంకల్పంతో పిల్లలందరూ ప్యూరిఫైడ్ వాటర్ తాగాలని ఒక మంచి నిర్ణయంతో.. అలాగే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్క యువకుడు మన ఊరు మనబడి మన పిల్లలు అంటూ తమకు తోచిన సహాయం చేసినట్లయితే స్కూల్లో పిల్లలకి ఎంతో మేలు చేసే వాళ్ళమైతాం కాబట్టి అందరూ ఇలాంటి సేవాభావాలకు ముందుకు రావాలని తెలియజేస్తూ.. స్కూల్ యజమాన్యానికి.. ప్రధానోపాధ్యాయులు.. వెంకటయ్య గౌడ్ కి 20వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేయడం జరిగిందికుండే కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ.. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికలలో.. మంచి వాళ్ళను చూసి ఎన్నుకోవాలని తమ తమ తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని ప్రజల పట్ల ఆలోచన చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని నిత్యం ప్రజల్లో ఉండే మనిషిని స్థానిక సంస్థలలో ఎంచుకోవాలని ఇప్పటి నుండే విద్యార్థిని విద్యార్థులు కూడా రాజకీయాల పట్ల అవగాహన ఉండాలని మంచి నాయకుడు ఉంటేనే గ్రామ అభివృద్ధి జరుగుతుందని కుండే కుమార్ తెలియజేయడం జరిగింది. యొక్క కార్యక్రమంలో... స్కూల్ చైర్మన్ స్రవంతి యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ పల్నాటి యాదయ్య, మాజీ వార్డు సభ్యులు బూర్గుల రాజు, తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

## ఉత్తమ సేవకు తగిన గౌరవం..



కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రానికి చెందిన ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయులు,వార్డెన్ సుందర్ రాజ్ కు గిరిజన అభివృద్ధి శాఖ తరపున ఉత్తమ సేవలకు తగిన గౌరవం రావడం అభినందనీయమని జిల్లా గిరిజన సంక్షేమ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి అన్నారు.79వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి,జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగి సేవలకు గుర్తింపుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ప్రతి ఉద్యోగి ఉన్నతంగా పనిచేసే ఉత్తమ సేవలను పొందాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు గ్రహీత సుందర్ రాజు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు చేసిన సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నాకు ఉత్తమ ఉద్యోగి అవార్డు ఇవ్వడం గర్వంగా ఉందని కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# పాఠశాలల్లో స్వతంత్రత వేడుకలు...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక ):జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల అమరవాయి గ్రామంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు విద్యార్థుల చేత ఆట పాటలతో,సృజనాత్మకతతో, సాంస్కృతిక కార్యక్రమాలు, స్వతంత్ర వేడుకలతోపాటు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులలో దేశభక్తి పెంపొందడానికి ఇటువంటి వేడుకలు దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేష్ అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవోత్సవ వేడుకలుగా ఈ స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఉపాధ్యాయులు విష్ణు, ఆక్షితుడు. సుమలత, అనిత, ఋషిరాజు, ధనుంజయ, ఆనంద్, సరిత,రవి,అరుణ, ఈరన్నలు పాల్గొన్నారు.



# జాతీయ జెండాను ఆవిష్కరించినా ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి జిల్లా ( ప్రజా గొంతుక) ఆగస్టు 1579వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను ఆవిష్కరించినా శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు అండగా నిలిచిందని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మాన్యశ్రీ రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లక్ష్మయ్య బి కృష్ణ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు బ్రహ్మచారి విభూతి నారాయణ నక్క రాములు రవి యాదవ్ చుక్క రాజు కో ఆప్షన్ షఫీ దేవన నాయుడు వెంకటేష్ కృష్ణ సోషల్ మీడియా వెంకటేష్ కాంగ్రెస్ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# సింగూర్ ప్రాజెక్ట్ వరద ప్రవాహ ఉధృతి ఏడుపాయల అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలన

ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 15 )భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు,శుక్రవారం పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ అమ్మవారి ఆలయ పరిసర ప్రాంతాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సింగూర్ ప్రాజెక్ట గేట్లు ఎత్తివేయడం వల్ల వరద ప్రవాహ ఉధృతితో ఏడుపాయల అమ్మవారి ఆలయం వద్దకు నీరు అధిక మొత్తంలో చేరిందని ఆలయం మూసివేయడం జరిగిందని పరిసర ప్రాంతాలను పరిశీలించి ప్రవాహ ఉధృతి బాగా ఉందని ప్రజల ఎవరిని అటువైపు వెళ్ళనీయకూడదని భద్రతపై దృష్టి సారించాలని పోలీస్ యంత్రాంగానికి సూచించడం జరిగింది అన్నారు.. వాతావరణ ప్రతికూల పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేస్తున్నామని ప్రస్తుత వాతావరణం నిర్మానుష్యంగా ఉందని ఎలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైన ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందన్నారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గం అంతటా మువ్వన్నెల పతాక రేపరేప




రాజేంద్రనగర్, ఆగస్టు 16 ప్రజా గొంతుక): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. బండ్లగూడ జాగీర్ నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన ఘనమైన వేడుకలో ఎమ్మెల్యే టీ. ప్రకాశ్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పారిశుద్ధ్య సిబ్బందికి సబ్బులు, యూనిఫాం, షూ, ఆయిల్, స్వెట్టర్, హ్యాండ్ గ్లౌజ్, రేడియం జాకెట్, రైన్‌కోట్లు పంపిణీ చేశారు. విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.కార్యక్రమంలో కమిషనర్ బి. శరత్ చంద్ర, ఏఎంసీ డి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, కాలనీ అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.శంషాబాద్‌లో ఘనోత్సవంశంషాబాద్ మున్సిపాలిటీలో ఉదయం నుంచే జెండా ఆవిష్కరణలతో వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆర్‌జిఐఎ ఎయిర్‌పోర్ట్ పోలీస్ స్టేషన్‌లో డీసీపీ రాజేష్, ఏసీపీ శ్రీకాంత్ గౌడ్, సీఐలు బాలరాజ్, ప్రమోద్ కుమార్, ఎస్సైలు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీందర్ దత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య శుభాకాంక్షలు తెలిపారు.సీపీఐ ఆధ్వర్యంలో ప్రత్యేక వేడుకశంషాబాద్ అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ నేతలు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కార్మికులకు, ప్రజలకు పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు, ఆర్. యాదగిరి, నర్రగిరి, అన్యపు ప్రభు తదితరులు పాల్గొన్నారు.స్వాతంత్ర్యం కేవలం జెండా ఆవిష్కరణకే పరిమితం కాకుండా హక్కుల పరిరక్షణకు, కార్మికుల శ్రేయస్సుకు దోహదం చేయాలని పాలమాకుల జంగయ్య పిలుపునిచ్చారు. కార్మికుల హక్కులు, సంక్షేమం మన ప్రాధాన్యత అని ఆర్. యాదగిరి పేర్కొన్నారు. నర్రగిరి మాట్లాడుతూ ప్రజాసేవ ప్రతి సందర్భంలో కొనసాగాలని, ఈ వేడుకల ద్వారా సామాజిక చైతన్యం పెరుగుతుందని తెలిపారు.




# మనస్తాపంతో మహిళ ఆత్మహత్య...



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 15 )మనస్తాపం చెందిన ఓ మహిళ పురుగు మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని అమ్రియా తండాలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం వివరాలు...అమ్రియాతండాకు చెందిన లునావత్ లక్ష్మి(40) భర్త గోపాల్ తో కలిసి కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు.గత కొన్ని రోజులుగా సంసార విషయంలో భార్యాభర్తల మధ్య చిన్నపాటి గొడవలు చోటు చేసుకుంటున్నాయి.ఈ క్రమంలో మనస్తాపం చెందిన లక్ష్మి గురువారం ఉదయం ఇంటి వద్ద పురుగు మందు సేవించింది.దీంతో కుటుంబీకులు వెంటనే గమనించి చికిత్స నిమిత్తం మెదక్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది.మృతురాలి తండ్రి లాల్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

## పి ఏ సి ఎస్ చైర్మన్ పదవి కాలం పొడగింపులో భాగంగా పల్లాభిషేకం చేసినగండీడ్ పి ఎ సి ఎస్

# చైర్మన్ లక్ష్మీనారాయణ.



గండీడ్ ఆగస్టు 15 ప్రజా గొంతుక మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం తెలంగాణ ప్రభుత్వం పి.ఐ.సి. చైర్మన్‌ల పదవీకాలాన్ని మరో 6 నెలలు పొడిగించిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి.వ్యవసాయ శాఖ మంత్రి.తుమ్మల నాగేశ్వరరావు కి,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి , హృదయపూర్వక కృతజ్ఞతలు. తెలియజేస్తు. పి ఏ సి ఎస్ గండీడ్ సహకార సంఘం బ్యాంకు ఆవరణలో పల్లాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. పి ఏ సి ఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, డైరెక్టర్లు. కమతం మమత, ఈ.దశరత్ గౌడ్,కె.చెంద్రయ్య, ఈ.రాంరెడ్డి,జె,వెంకటయ్య, తదితరులు పాల్గొనడం జరిగింది

# మద్దూరు మండల సంబంధిత గ్రామాల ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:15::



సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలానికి చెందిన గ్రామాలలో, గాగిల్లాపూర్ గ్రామ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు హరిప్రసాద్ అధ్వర్యంలో, సలాకపుర్ గ్రామం నుండి ఎమ్మార్పీఎస్ నాయకులు గడిపే రవి అద్వర్యంలో, మద్దూరు గ్రామ పాఠశాల నుండి ప్రధానోపాధ్యాయులు సర్వర్ మోహిద్దిన్ అధ్వర్యంలో మరియు గాగిళ్ళాపుర్ అంగన్వాడీ కేంద్రం నుండి దాసరి కళావతి అధ్వర్యంలో, సంబంధిత గ్రామాల పాఠశాలలో, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ రోజు కోసం సంబంధిత గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ముందుగానే సన్నాహాలు ప్రారంభించారు, మరియు పిల్లలందరూ డ్రెస్ కోడ్ తో ఉత్సాహంగా ఈ వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా ఆవిష్కరణ చేసిన తదుపరి "జాతీయ గీతం" వినిపించింది. మరియు "వందేమాతరం" "భారత్ మాతా కి జై" మరియు "జై హింద్" వంటి ఏకగ్రీవ నినాదాలు, అక్కడ ఉన్నవారందరి హృదయాల్లో దేశ భక్తిని పెంచాయి, అదేవిధంగా సంబంధిత గ్రామాల పాఠశాలలో విద్యార్థులు గత చరిత్రను ఉద్దేశించి స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యత గురించి అదేవిధంగా లాల్ బహదూర్ శాస్త్రి మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, జవహర్లాల్ నెహ్రూ, మరియు ఇతరుల గొప్ప స్వాతంత్ర్య సమరయోధుల గురించి తెలుసుకున్నారు. మద్దూరు మండల కేంద్రంలో పలు గ్రామాల పాఠశాలలో ప్రసంగించినప్పుడు ఇది స్పష్టంగా కనబడిన తరుణం. విద్యార్థిని విద్యార్థులు ఎంతో సంతోషంతో దేశభక్తి గీతాలు పాడుతూ అదేవిధంగా నృత్యాలు చేశారు. మరియు అక్కడ ఉన్న పిల్లలు మరియు తల్లి దండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులు, స్వీట్లు,చాక్లెట్లు మరియు స్నాక్స్ పంపిణీ చేయడంతో వేడుక ముగిసింది. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల కేంద్ర గ్రామాల పాఠశాలల ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

శనివారం 16 ఆగస్టు 2025



## పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్యకి ఉత్తమ అవార్డు

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15)రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం నందు పల్లి లో సేవలందిస్తున్న.. పంచాయతీ కార్యదర్శి ఎస్ జానయ్య కి ఉత్తమ అవార్డు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. అందుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తదితరులు ముఖ్య నాయకులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని.. నందు పల్లి పంచాయతీ కార్యదర్శి ని అభినందించడం జరిగింది

## తాసిల్దార్ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపెల్లి మండలం కేంద్రంలో 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను తాసిల్దార్ కార్యాలయంలో నూతనంగా వచ్చిన తాసిల్దార్ మహమ్మద్ అబ్దుల్ మజీద్ జెండా ఆవిష్కరణ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించరు. ఈ సందర్భంగా స్వాతంత్ర ఉద్యమంలో ఎంతో మంది అమరులు ప్రాణాలు అర్పించిన ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగా మన భారతదేశానికి స్వాతంత్రం రావడం జరిగింది. వారందరినీ ఒక్కసారి స్మరించుకుంటూ జెండా వందన కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది. 79 వ స్వాతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలియజేసి మన భారతదేశం స్వాతంత్రం వచ్చి నేటికీ 79 సంవత్సరాలు అవుతున్న. సందర్భంలో మనం ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన్నటువంటి భారత రాజ్యాంగం వల్ల మన విధుల్లో ఉన్నాం అన్నారు ముఖ్యంగా ఇప్పటివరకు మనం దేశంలో ఇంత స్వాతంత్రం గా ఉంటున్నామంటే దేశ రక్షణకై రాత్రులు పగళ్ళు నిద్ర మానుకొని మన జవాన్లు మన దేశం కోసం యుద్ధాలను సైతం ఎదుర్కొంటూ ఉన్నారు కాబట్టే మనం ఇక్కడ ఉంటున్నాం అన్ని తెలిపారు.అనంతరం స్వీట్స్ పంచుకొని జెండా ఆవిష్కరణకు వచ్చిన పిల్లలకు బహుమతులుగా పెన్ను నోటు బుక్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, యంఈఓ చెరుకు రాజన్న ఉపాద్యాలు ,రేషన్ డీలర్లు, ప్రజా ప్రతినిధులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనరు.

## భద్రాద్రి లీడింగ్ ఫైర్ మాన్ కి కేంద్ర హెూంశాఖ అవార్డు ప్రకటన



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఫైర్ స్టేషన్ నందు విధులు నిర్వహిస్తున్న లీడింగ్ ఫైర్ మాన్ ఎండీ సాదిక్ కి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మెరిటోరియస్ సర్వీసెస్ అవార్డు కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.భద్రాచలం ఫైర్ స్టేషన్ లో లీడింగ్ ఫైర్ మాన్ చేస్తున్న ఎండీ సాదిక్ కి కేంద్ర అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలిపారు.




## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్ షూస్ అందజేత

వలిగొండ, ఆగస్టు 15 ప్రజా గొంతుక ప్రతినిధి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని సంకల్పంతో యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లోని పులిగిల్ల గ్రామంలో దాతల సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పైళ్ల శేఖర్ రెడ్డి షూస్ లను, బుగ్గ మనోజ్ టై, బెల్ట్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి సంధ్య, సెక్రటరీ సైదులు, మాజీ సర్పంచ్ లు జక్క వెంకట్ రెడ్డి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి బండారు ఎల్లయ్య, కంచి రాములు,కళ్లెం సుదర్శన్ రెడ్డి, చేయూత ఫౌండేషన్ చైర్మన్ వాకిటి రామ్ రెడ్డి, పాలేర్ల నరసింహ,కందడి అనంతరెడ్డి, నక్కల నరేందర్ రెడ్డి, ఫైళ్ళ గణపతి రెడ్డి, ఫైళ్ళ బాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు మొకరాల మాధవి, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## బాల నృత్య కళాకారిణికి దుబాయి వారధి సంఘం ఆర్థిక సత్కారం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ రాయికల్ మండలం లోని రామాజీ పేట్ గ్రామానికి చెందిన బాల నృత్య కళాకారిణి బొమ్మకంటి అంజనశ్రీ నీ గ్రామానికి చెందిన దుబాయ్ వారధి సంఘం (యు.ఏ.ఈ) సభ్యులు,గ్రామ నాయకుల సమక్షంలో ఘనంగా ఆర్థిక సత్కారం చేశారు.ఈ సందర్భంగా మాజీ ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ పట్టుదల ఉంటే సాధించలేనిది ఏది లేదని,వికలాంగురాలైనప్పటికి అంజన శ్రీ ఆత్మస్థైర్యం కోల్పోకుండా గ్రామ,మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర,జాతీయ స్థాయిలో గ్రామ ఖ్యాతిని చాటుతున్న అంజన శ్రీ అందరికి ఆదర్శం అన్నారు.విద్యార్థులు,బాలికలు అంజన శ్రీ లాగా తాను ఎంచుకున్న కళలో రాణించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.ఈ సందర్భంగా కళాకారిణి అంజన శ్రీ ని దుబాయ్ వారధి సంఘం సభ్యులు,నాయకులు కలిసి ఘనంగా శాలువాతో సత్కరించి రూ.10 వేలతో పాటు,జ్ఞాపిక, ప్రశంస పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేందర్,హేమలత,గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేష్,మాజీ సర్పంచ్లు వాసరి రవి,దశ మందం వెంకటేశ్వర్లు,బెజ్జంకి మోహన్,మాజీ ఉప సర్పంచ్ ఆర్మూరు నరేందర్,దుబాయ్ వారధి సంఘం సభ్యులు ఆకుల సత్యం,మై విలేజ్ షో యు ట్యూబ్ ఫేం అంజిమామ,ఉపాధ్యాయులు లక్ష్మీకాంతం,రమేష్,కిరణ్,ప్రతాప్,రమ,జ్యోతి,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,గ్రామ నాయకులు రాములు, తిరుపతి,వెంకటేష్,గ్రామీణ వైద్యులు బొమ్మకంటి అనిల్ కుమార్,యువజన సంఘాల సభ్యులు తదితరురులు పాల్గొన్నారు.



## కొత్తగూడెం ఏరియాలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 15/ కొత్తగూడెం ఏరియాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు, వారి కార్యాలయంలో ఉదయం 8:45 గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం, ప్రధాన వేడుకలు ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్స్‌లో జరిగాయి, అక్కడ జిఎం షాలేం రాజు జెండా ఎగురవేసి, విద్యార్థుల కవాతును స్వీకరించారు.ఈ సందర్భంగా జిఎం షాలేం రాజు సింగరేణి సంస్థ సాధించిన విజయాలను వివరించారు. ఉత్పత్తిలో 103% లక్ష్యాన్ని సాధించామని, బొగ్గు ఉత్పత్తితో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో కూడా సంస్థ ముందుకు సాగుతోందని తెలిపారు. భవిష్యత్తులో కొత్తగా వీకే కోల్ మైన్స్ ఉపరితల గని పనులు ప్రారంభించనున్నట్లు చెప్పారు. సంస్థ అభివృద్ధికి ఉద్యోగులందరూ అంకితభావంతో పనిచేయాలని కోరారు.ఈ వేడుకల్లో భాగంగా, ఉత్తమ ఉద్యోగులను సన్మానించి, ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థులు దేశభక్తికి సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలకు సింగరేణి అధికారులు, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. చివరగా, డిప్యూటీ పర్సనల్ మేనేజర్ గోవర్ధన హరీష్ వందన సమర్పణతో ఈ వేడుకలు ముగిసాయి.



## పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ గారికి బెస్ట్ ఉత్తమ అవార్డు

మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్ఐ ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 15) పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కు ఉత్తమ అవార్డు లభించింది. స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలతో మోమేకమై ,శాంతి భద్రతలను పర్యవేక్షించడం, కేసులను చేదించడంతోపాటు తదితర అంశాలను పరిజ్ఞానంలోకి తీసుకొని పోలీసు ఉన్నత అధికారులు ఆయనను అవార్డుకి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శు క్రవారం మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో రాష్ట్ర కార్మిక ,ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.



## జాతీయ జెండా ఆవిష్కరణ లో ఆపశృతితలకిందులుగా ఎగురవేసిన తహసిల్దార్ సదానందం

ప్రజాగొంతుక భీమారం మండలం రిపోర్టర్:స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండాను తలకిందురుగా ఆవిష్కరించారు. ఈ ఘటన మంచిర్యాల జిల్లా భీమారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జరిగింది. భీమారం మండలం ఎమ్మార్వో సదానందం ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాటు చేశారు. ఈ వేడుకల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో జాతీయ పథకానికి అవమానం జరిగింది. జాతీయ జెండాను తలకిందులుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా వచ్చిన ప్రజా ప్రతినిధులు, మీడియా ప్రతినిధులు గమనించి చెప్పడంతో సరిచేసి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అయినప్పటికీ జెండాకు అవమానం జరిగిందని అక్కడికి వచ్చిన ప్రజలు, ప్రజాప్రతినిధులు తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ జెండా దేశానికి గర్వకరణం. భారతీయులందరూ గౌరవించే పతాకం. జాతీయ జెండాను ఎగురవేసే విషయంలో, సంరక్షించే విషయంలో కొన్ని నియమ నిబంధనలు ఉన్నాయి. వాటిని నిబద్ధతతో పాటించడం దేశ పౌరులుగా ప్రతి ఒక్కరు బాధ్యత జాతీయ జెండాకు సంబంధించి ఇప్పటికే నిబంధనలు ( ఫ్లాగ్ కోడ్ ) ఉండగా.. త్రివర్ణ పతాకం ఎగరేసినప్పుడు కాషాయం రంగు పైకి ఉండాలి అని నిబంధనలు వున్నాయి. భారతీయులందరూ గౌరవించే పతాకం. ఆ నిబద్ధతను శ్రద్ధతో నిర్వహించడం ప్రతి ఒక్కరి ప్రత్యేక బాధ్యత.



## కొత్త వెంకటేశ్వరరావు కి ప్రశంసా పత్రం అందించిన జిల్లా కలెక్టర్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం జిల్లా కలెక్టర్ చేత ఉత్తమ సహాయ సంక్షేమ అభివృద్ధి అధికారి గా ప్రశంస పత్రం అందుకున్న ఏ ఎస్ సి డి ఓ మధిర డివిజన్ అధికారి కొత్త వెంకటేశ్వరరావు. మదిర డివిజన్ పరిధిలో గల హాస్టల్ ల్లో సహాయ సంక్షేమ అధికారి గా ఎంతో కృషిచేసి విద్యార్థుల చదువుల పట్ల ఆరోగ్యం పట్ల ఇంకా అనేక విధాలగా పై ర్యాంకులు సాధించడానికి వారికి సహాయ సహకారాలు అందిస్తూ విద్యార్థులను ఉన్నత స్థానాలలో ఉంచినందుకు గాను కొత్త వెంకటేశ్వరరావు కి ఈ ప్రశంసా పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా మధిర డివిజన్ పరిధిలో గల హాస్టల్స్ వార్డెన్స్ అందరి తరపున హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## మహేశ్వరం ఏఈ చక్రపానికి..ఉత్తమ అవార్డు

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా. ఉత్తమ అవార్డు అందుకున్న మహేశ్వరం ఏఈ చక్రపాణి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం ఏఈ చక్రపాణి కి 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా.. మహేశ్వరం మండల కేంద్రంలో.. ఎక్కడ ఎలాంటి సమస్య ఉన్న తక్షణమే.. స్పందించి అధికారులను వెంటనే ఘటన స్థలానికి పంపించి.. విద్యుత్ సమస్యలు తీర్చడం పట్ల మహేశ్వరం ఏఈ చక్రపాణి కి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదుగా.. ఉత్తమ అవార్డు పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వినం నరేందర్ రెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొని మహేశ్వరం ఏఈ చక్రపాణిని ప్రశంసించారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# ఇందిరమ్మ ఇల్లుకు.. అడ్డుగా కరెంటు స్తంభం

కల్వకోల్ గ్రామంలో ఇందిరమ్మ లబ్ధిదారుడు.. రెండు నెలలుగా వినతి పట్టించుకోని అధికారులు.. ఇందిరమ్మ ఇల్లు కట్టడం కోసం వేచి చూస్తున్న బాధితులు (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కల్వకుల్ గ్రామంలో.. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు.. గత రెండు నెలల నుండి తన జాగలో.. కరెంట్ పోలు ఉంది అని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అయినప్పటికీ.. దానిని తీసివేయకపోవడంతో వేచి చూసిన అతను.. దాదాపు రెండు నెలలు ఆగిన వెంటనే.. ఇంకా ఎన్ని రోజులు కిరా ఇంట్లో ఉంటాము ఇందిరమ్మ ఇల్లు వచ్చింది కానీ కట్టుకోవాలంటే కరెంటు పోలో అడ్డంగా ఉంది



అంటూ.. పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయడం జరిగింది... దీనిపై వెంటనే అధికారులు స్పందించి.. కల్వకోల్ గ్రామంలో ఉన్నటువంటి ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి అవకాశం ఉన్నప్పటికీ తన స్థలంలో.. కరెంటు పోలు ఉండడంతో పనులన్నీ ఆగిపోవడం జరిగింది దయచేసి ఇప్పటికైనా మహేశ్వరం ఏ ఈ చక్రపాణి వెంటనే అధికారులని పంపించి కరెంటు స్తంభాన్ని తీసివేయాలని ఇందిరమ్మ లబ్ధిదారుడు వేడుకోవడం జరుగుతుంది



# సీఎం సహాయనిధి పేదల పెన్నిధి భట్టి విక్రమార్క చొరవతో 30 లక్షల సాయం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు మండల అధ్యక్షుడు గాలి దుర్గా రావు మరియు రాష్ట్ర కాంగ్రెస్ యువనేత బీపీ నాయక్ లు సీఎం సహాయనిధిని పేదలకు ఒక వరంగా అభివర్ణించారు. గౌరవ డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క చొరవతో బోనకల్‌లోని కాంగ్రెస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి సహాయనిధి కింద 19 గ్రామాల నుండి వచ్చిన లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా బీపీ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ సీఎం సహాయనిధిని పకడ్బందీగా అత్యంత పేదలకు నిరుపేదలకు అందిస్తున్నారని తెలిపారు. బోనకల్‌కు చెందిన భూక్యా చిన్ని షేక్ సహీనా గంగుల లక్ష్మీతో పాటు ఇతర లబ్ధిదారులకు రూ.30 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించారు.కార్యక్రమంలో గ్రామ శాఖా అధ్యక్షులు తోటపల్లి స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మరీదు శ్రీనివాసరావు అంతోటీ వెంకటేశ్వర్లు యార్లగడ్డ శ్రీనివాస్ భూక్యా భద్రు నాయక్ ఆళ్ళ నాగరాజు ఉమ్మినేని రమేష్ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ స్ఫూర్తితో తండాలు ప్రగతి పథంలో పయనించాలి... :ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్

ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి ఆగస్టు 15) రామాయంపేట మండలంలోని దంతేపల్లి జమ్లా తండాలో ఏర్పాటు చేసిన సేవాలాల్ విగ్రహం ఎంఎల్ఏ మైనంపల్లి రోహిత్ ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర దినోత్సవం నాడు సేవాలాల్ విగ్రహ ఆవిష్కరణ అభినందనీయం అని అన్నారు. తండాల్లో ఒకప్పుడు ఇబ్బందికర జీవన శైలి ఉండేదని,ఇప్పుడు అధునాతన సౌకర్యాలతో పల్లెలతో సమానంగా అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు.ప్రభుత్వం తండాల అభివృద్ధికి కట్టుబడి ఉందని





తెలిపారు.గత ప్రభుత్వంలో దళిత గిరిజన మరియు బహుజనుల పిల్లలు విద్యకు నోచుకోలేదని, బర్రెలు , గొర్రెలు, చేపలు అని విద్యను పేదలకు దూరం చేసి అవివేక సమాజ నిర్మాణం చేసి రాజ్యమేలాలని ఒక దుష్ట పన్నాగం పన్నారని ధ్వజం ఎత్తారు.కానీ నేడు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో విద్యకు పెద్ద పీఠ వేస్తున్నాం అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తో ప్రతి పేద వాడు ఉచిత విద్య అభ్యసించే అవకాశం ఉందని తెలిపారు.తండ ప్రజలు ఇదే చైతన్యం ఎల్ల వేళలా కొనసాగించాలని తను ఎల్లపుడూ గిరిజన జాతికి అండగా ఉంటానని తెలిపారు .



# దేశం మొత్తం లో బ్యాలెట్ పద్ధతి లో ఎన్నికలు పెట్టాలి.

హాఫిజ్ మొల్సబ్ అధ్యక్షులు బ్లాక్ కాంగ్రెస్ మెదక్.ప్రజాగొంతుక (మెదక్ ఆగస్టు 15 )రాహుల్ గాంధీ గారు బ్యాలెట్ పద్ధతి లో ఎన్నికలు పెట్టాలన్న వాదనను బల పరుచు తున్న ఎంపీ రఘునందన్ రావు గారికి ప్రత్యేక ధన్యవాదములు తెలుపు తున్న మని బ్లాక్ కాంగ్రెస్ మెదక్ అధ్యక్షులు హాఫిజ్ మొల్సబ్ పేర్కొన్నారు, ఎంపీ గారు బ్యాలెట్ పద్ధతి లో ఒక రాయేబారేలి లోనే కాకుండా దేశం మొత్తం లో బ్యాలెట్ పద్ధతి లో ఎన్నికలు పెట్టాలని సూచన చేశారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 15: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి విభాగాధిపతి డాక్టర్ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగాల ఫలితం స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని, వారి త్యాగాలను స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గుర్తుచేసుకొన్నారు.కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్మికవాడల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు 15 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం మండలంలోని సింగరేణి కాలనీలైన రుద్రంపూర్, గౌతంపూర్, మరియు ధన్‌బాద్‌లలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం అత్యంత ఘనంగా జరిగింది. దేశభక్తిని చాటిచెబుతూ చిన్నారులు, పెద్దలు ఉత్సాహంగా ఈ వేడుకల్లో పాల్గొన్నారు.ఆగస్టు 15, 2025న ఉదయం, కాలనీల ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ భవనాల వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక నాయకులు, పెద్దలు జెండాను ఎగురవేయగా, ప్రజలు జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాలల విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడి, స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ఆకట్టుకున్నారు.ఈ వేడుకల్లో పాల్గొన్న ప్రజలు దేశం సాధించిన ప్రగతిని



గుర్తుచేసుకుంటూ, భవిష్యత్తులో దేశాభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని అందరికీ గుర్తుచేస్తూ, ఐక్యత, సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాలు ప్రజలందరిలో దేశభక్తిని, స్ఫూర్తిని నింపాయి.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు:15 హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహోత్సవము ఘనంగా నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్,మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్,తక్కెళ్ళపల్లి సైదులు, పొదిల కృష్ణ, నామని సుధాకర్, కూన్ రెడ్డి, కృష్ణారెడ్డి,చెరుకుపల్లి ముత్యాలు,నకరేకంటి సైదులు మాదిగ,ప్రసాద్ నాయక్,షేక్అన్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్, యాదగిరి రెడ్డి, కొంగరి రమణయ్య, సింగారపు నాగేష్, శేఖర్ రెడ్డి,యేసు రాజు, పోలే మధు, హనుమంతరావు, పాషా, కిషోర్, నామ లింగయ్య, పానుగంటి కోటయ్య, కొండల్, శ్రీహరి, నాగరాజు,సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవా ఫౌండేషన్ లో కీర్తిశేషులు యన్నం వెంకటేశ్వర రెడ్డి జయంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు వృద్ధులకి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యుల కి ధన్యవాదాలు వెంకటేశ్వర రెడ్డి జయంతిని జ్ఞాపకం చేసుకుంటూ వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటున్నాము మధిర రెస్క్యూ టీం ఆదరణ ఫౌండేషన్ 9963115303 నిస్సి

# స్వతంత్ర దినోత్సవం రోజు విద్యార్థి మృతి

కమ్మరిగూడెం గ్రామంలో విషాదం వెంకటాపురం ఆగస్టు 15 ప్రజావంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్: ములుగు జిల్లా వెంకటాపురం మండలం, కమ్మరగూడెం గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. రెండో తరగతి చదువుతున్న తోకల నితీష్ కుమార్, (6) నా ఆరోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఉదయం, స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనటానికి నితీష్ స్నానం చేసి కొత్త దుస్తులు వేసుకొని పాఠశాలకి బయలుదేరే సమయంలో అకస్మాత్తుగా కడుపులో నొప్పి అని



కుప్పకూలాడు.తల్లిదండ్రులు హుటాహుటిన వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా డాక్టర్ గారు పరిశీలించి చికిత్స అందిస్తూ ఉండగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటనతో గ్రామంలో తీవ్ర విషాదఛాయలు అలముకున్నాయి.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025

# నంచర్లలో 79వ స్వాతంత్ర దినోత్సవం: రిటైర్డ్ ఎంఈఓ, క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఘన సన్మానం



మహమ్మదాబాద్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లామహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా, రిటైర్డ్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ (ఎంఈఓ) కే. వీరేందర్ జి మరియు నంచర్ల క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సంయుక్తంగా పదో తరగతి పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను మెమెంటోలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సంవత్సరం ప్రథమ స్థానం సాధించిన జే. సుమశ్రీ మరియు ద్వితీయ స్థానం సాధించిన ఎండి. ఆస్మిన్ బేగం లను సన్మానించారు. గత పది సంవత్సరాలుగా కే. వీరేందర్ జి తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం టాపర్లకు వెండి పతకాలు అందజేస్తూ వస్తున్నారు. ఈ సంవత్సరం కూడా వారు ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ, విద్యార్థులకు వెండి పతకాలు బహుకరించారు. అదే విధంగా, నంచర్ల క్రికెట్ క్లబ్ అసోసియేషన్ విద్యార్థులను శాలువాలతో సత్కరించి, వారి విద్యా ప్రతిభను కొనియాడింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ జరిగింది. విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవం యొక్క ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల గురించి ప్రసంగించారు. గ్రామ పెద్దలు పాఠశాల బాగోగులు మరియు స్వాతంత్ర్యం యొక్క విలువ గురించి తమ అనుభవాలను పంచుకున్నారు. పాఠశాలకు అవసరమైన సదుపాయాల గురించి ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులకు వివరించారు. పాఠశాలకు కావలసిన సదుపాయాలు వంటి అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి. బిక్షపతి, జిల్లా మాజీ చైర్మన్ జి. గోపాల్ రెడ్డి,జే.వీరాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ మండలం దండు మల్కాపూర్ గ్రామంలో నేతాజీ యువజన సంఘం ఆవరణలో సంఘ అధ్యక్షులు దేప శ్యాంసుందర్ జాతీయ జెండాను ఎగరవేసి, సంఘ సభ్యులతో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా దేప శ్యాంసుందర్ మాట్లాడుతూ సంఘ సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 78 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ముదిగొండ మహేష్, ఉపాధ్యక్షుడు రాచర్ల ఈశ్వర్, కార్యవర్గ సభ్యులు కంచర్ల మధుసూదన్, దౌడి రాజు, ఎల్లంకి దిలీప్,సీనియర్ సభ్యులు అత్తపురం భూపాల్ రెడ్డి,బొంతల ఓంప్రకాష్, ఈడుదుల ఐలయ్య, మునుకుంట్ల నర్సింహా గౌడ్, మల్కాజిగిరి బాబు,బుర్ర ముత్యాలు గౌడ్,దేపి నాగేష్,పబ్బు శ్రీనివాస్ గౌడ్,దౌడి యాదగిరి, ఈడుదుల మస్తాన్,మొగిలి మహేందర్,నెళ్ళికంటి హరిప్రసాద్, నాగేష్, అశోక్,బాబు,వేంకటేష్,కేశవ్,పరమేష్,శివ కుమార్ గౌడ్,లింగస్వామి,విజయ్,గణేష్, సైదులు,శ్రీకాంత్ శివ చారి,సాయి నేత, నరేష్,శివ క్రిష్ణ,సాయి,అరుణ్. అభి.బాలు,హర్ష తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థికి నగదు ప్రోత్సాహం అందజేత...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని 2024-25విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షలో విశ్వేశ్వరయ్య పాఠశాల విద్యార్థిని శ్రీనంధిత 571 మార్కులు సాధించింది. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం విశ్వేశ్వరయ్య పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పి. సాయిబాబా మరియు న్యూ గంజ్ మర్చంట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అర్.మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రూ. 10,000 నగదు ప్రోత్సాహక బహుమతిని అందించి విద్యార్థిని అభినందించారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి

ప్రెస్ క్లబ్ జేఏసీ అధ్యక్షుడు వాసవి రవి ప్రెస్ క్లబ్ జేఏసీ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని రాయికల్ ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షులు వాసరి రవి




అన్నారు.రాయికల్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ జేఏసీ కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాత్రికేయులంతా కలిసి సమిష్టిగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ జేఏసీ మండల అధ్యక్షుడు రవి మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసే వారధిలా ఉన్నారని అర్హులైన ప్రతి జర్నలిస్టుకి స్థలాలు మంజూరు చేసి ఇల్లు కట్టించేలా ప్రభుత్వం తోడ్పడాలని, పాత్రికేయ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు సమాజ శ్రేయస్సుతో పాటు,వ్యక్తిగత కుటుంబ శ్రేయస్సు కోసం కృషి చేయాలని అన్నారు. అనంతరం జాతీయ జెండా ఆవిష్కరణ చేసి,స్వీట్ల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జేఏసీ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్,ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్,సంయుక్త కార్యదర్శి గంగాధరీ సురేష్, సీనియర్ పాత్రికేయులు సింగిడి శంకరయ్య,పటేల్ నరేందర్ రెడ్డి,బొంగొని శ్రీనివాస్,ఏనుగంటి రవి,ఎండి రసూల్,వాసం లింబాద్రి,సింగనీ శ్యాంసుందర్,కల్లెం శ్రీనివాస్,ఇమ్మడివిజయ్,లింబాద్రిగౌడ్,కిరణ్,మల్లేష్, రమాపతి రావు, రాజు,గంగాధర్,ప్రవీణ్,రాజేష్,షాకీర్,రషీద్,జితేందర్,మహేష్, బొమ్మ కంటి అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ రాజ్యంలో.. పేదలకు న్యాయం జరుగుతుంది... డైనమిక్ లీడర్ నరసింహ చారి

మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ నరసింహ చారి (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచలూరు గ్రామంలో... మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డైనమిక్ లీడర్ నరసింహ చారి ఆధ్వర్యంలో మరియు రాచులూర్ గ్రామ మాజీ సర్పంచ్ కమలమ్మ లక్ష్మయ్య చేతుల మీదుగా ఇందిరమ్మ ఇల్లు ముగ్గు పోయడం జరిగింది.. డైనమిక్ లీడర్ నరసింహ చారి మాట్లాడుతూ.. పేదవాడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంలో అది ఇందిరమ్మ రాజ్యంలోనే.. సాధ్యమవుతుంది పేదల కళ్ళల్లో ఆనందం చూడడం మరియు అలాగే ఫ్రీ బస్సు మహిళలకు.. ఉచిత కరెంటు 500 కే గ్యాస్ రెండు లక్షల వరకు రుణమాఫీ. ఇలాంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నప్పటికీ.. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎక్కడ పేదలకు న్యాయం లేదు కానీ కాంగ్రెస్ ప్రభుత్వంలో మంచి పని చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నాలు చేస్తున్నారు ఇలాంటి ప్రయత్నాలు అన్నీ కూడా మానుకోవాలని పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పటికీ కొనసాగుతుందని డైనమిక్ లీడర్ నరసింహ చారి తెలియజేశారు



# గాంధీ నగర్లో జెండా ఆవిష్కరించిన కోలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ ఆగస్టు 25 ( ప్రజా గొంతుక )భారత దేశ 79 వ స్వాతంత్ర్యం దినోత్సవం సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ గాంధీ నగర్ లో మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండి.ఉస్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండా వందన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని జెండాను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి.అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ “దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ.. స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు” తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు శివ కుమార్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మహాదేవి, రాణి, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సోహెల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఐలయ్య కాకా, పాషా భాయ్, నయీమ్, సయ్యద్ యూసుఫ్, చిన్నమ్మ, లక్ష్మి రెడ్డి, సుల్తాన బేగమ్, భాగ్య, జానకీ, నీలా గుప్తా, సల్మాన్, ఆరిఫ్, రహీమ్ ఖాన్, ఆశు, అమీర్, సమీర్, అఫ్సర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, వెంకటేష్, వెంకటేష్ యాదవ్, ఇంద్ర, హేమలత, భాగ్య లక్ష్మి, కళావతి, బీబీ, ఆమెనా, సంగీత తదితరులు పాల్గొన్నారు.




# మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు15) సూర్యాపేట: జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ కార్యాలయం వద్ద శుక్రవారం భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా జాతీయ పతాకాన్ని ఐఎన్టీయుసీ జిల్లా అధ్యక్షులు కాసాని పాపయ్య గౌడ్,పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ షారూఖ్ ఆవిష్కరించి మాట్లాడారు. నాటి మహనీయుల త్యాగ ఫలితం నేటి స్వాతంత్ర్య ఫలాలు అని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. యూనియన్ కార్యాలయం వద్ద ఈ వేడుకలను నిర్వహించుకోవటం ఆనందంగా ఉందన్నారు. అందరూ ఐక్యంగా ఉండి సంఘ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు జంగం మహేష్, అధ్యక్షుడు షేక్ షారుక్, గోదల సైదులు, దేవత్ చిన్ని, కప్పల ఉపేందర్, ఆర్ ఫణి, పెరుమాళ్ల ప్రవీణ్, బడుగుల చంద్రశేఖర్ యాదవ్, మొండి కత్తి వెంకన్న, సిద్ధిఖ్, రత్నావత్ సైదులు, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

గొల్లపల్లి మండలం ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి గాజుల ప్రభాకర్ గొల్లపల్లి మండలం లో పలు అంగన్వాడీ కేంద్రాల్లో. 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది..ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన స్వాతంత్రోద్యమ నాయకులను స్మరించుకోవడం జరిగినది..అనంతరం మిటాయిలు, చాక్లెట్స్ పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లాల్ బి లలితా హరిత ఆయాలు పంచాయతీ కార్యదర్శి పిల్లలు వారి తలిదండ్రులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## ఉత్తమ అధ్యాపకుడికి అభినందన...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే. నరసింహులు ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక కావడం పట్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి యం. హృదయ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ జి .కృష్ణ, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు మరియు అధ్యాపకులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా స్థాయిలో ఉత్తమ అధ్యాపకుల ఎంపికలో భాగంగా మల్దకల్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే నర్సింలు ఎంపిక కావడం జరిగిందని తెలుపుతూ ఆయన చేసిన సేవకు మంచి గుర్తింపు లభించిందని గత 22 సంవ త్సరాల నుండి విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం తపన పడే వ్యక్తి, ఈ అవార్డుకు తగిన వ్యక్తి అని తెలియ జేశారు. వృత్తిపట్ల పూర్తి అంకితభావం, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని ఈయన శిష్యరికం లో చాలామంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలలో స్థిరపడ్డారని కొనియాడారు. ఈ సందర్భంగా కే నరసింహులు గద్వాలలో స్వతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ముఖ్య అతిథులచే మరియు జిల్లా అధికార యంత్రాంగం చే అవార్డు స్వీకరించడం జరిగిందని తెలియజేశారు .ఈ సంద ర్భంగా నరసింహులు మాట్లాడుతూ ఈ గుర్తింపు ఇంకా తన బాధ్యత పెంచిందని, తనను ఎంపిక చేసిన డిఐఈఓ, ప్రిన్సిపా ల్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రామాంజనే య గౌడ్ ,గోవర్ధన్ శెట్టి ,భాగ్యలక్ష్మి, మాధు రి ,రాఘవేంద్ర ,నీలవేణి,శ్రీకాంత్ ,బాలకృష్ణ, సుధాకర్ మరియు అధ్యాపకేతర సిబ్బంది శ్రీనివాసులు, హనుమంతు తదితరులు, అభినందనలు తెలిపారు.



## పోచమ్మ బస్తీ విద్యుత్ సమస్యలు పరిష్కరించాలంటూ ఏఈని కలిసిన యువ నాయకుడు

పురాతన స్థంభం విరిగి ప్రమాద భయం –కొత్త స్థంభం ఏర్పాటు హామీప్రజా గొంతుక. రాజేంద్ర నగర్ శంషాబాద్ మున్సిపాలిటీ లోని 8వ వార్డు యువ నాయకుడు తోకల మురళి కృష్ణ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శుక్రవారం విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌ను కలిశారు. పోచమ్మ బస్తీలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, తరచూ విద్యుత్ నిలిచిపోవడం, తీగలు తెగిపడటం వలన ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఈ సందర్భంగా వివరించారు.ముఖ్యంగా రాత్రివేళల్లో సమస్య మరింత ఎక్కువై ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే బస్తీలోని పురాతన విద్యుత్ స్థంభం విరిగి ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం సంభవించే అవకాశం ఉందని ఏఈ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై ఏఈ స్పందిస్తూ “సమస్యను గమనించాం. త్వరలోనే కొత్త స్థంభం ఏర్పాటు చేసి, తీగల మరమ్మతులు చేస్తాము” అని హామీ ఇచ్చారు.మురళి కృష్ణ మాట్లాడుతూ“ప్రజల భద్రత కోసం, విద్యుత్ సరఫరా సజావుగా కొనసాగేందుకు అధికారులు తక్షణం చర్యలు తీసుకోవాలి. సమస్య పూర్తిగా పరిష్కారం అయ్యే వరకు పర్యవేక్షణ కొనసాగిస్తాను” అని తెలిపారు.స్థానికులు ఈ చర్యను స్వాగతిస్తూ, సమస్య పరిష్కారం త్వరగా జరిగేలా చూడాలని కోరుకున్నారు.

## 13వ డివిజన్ నందు దానగల్ల అనిత యాదిగిరి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి బోడుప్పల్ బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వడివిజన్ రాజీవ్ నగర్ కాలనీ, దేవేందర్ నగర్ కాలనీ, గౌతమ్ నగర్ కాలనీలకు జెండా వందన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ దాన గళ్ళఅనితయాదగిరి విచ్చేయడం జరిగినది. మొదటగా రాజీవ్ నగర్ కాలనీ, డబుల్ బెడ్ రూమ్ దేవేందర్ నగర్ ఫేస్ 2కాలనీ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా వందన కార్యక్రమానికి విచ్చేసి జెండా ఎగురవేసి కాలనీవాసులకు స్వాతంత్ర దినోత్సవం శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం స్వీట్లు పంచడం జరిగినది .చివరగా గౌతమ్ నగర్ లో సీనియర్ నాయకులు రాపోలు రాముతో కలిసి జండా వందన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అనంతరం రాపోలు రాములు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు గడిచినప్పటికీ ఇంకా మన దేశం వెనుకబడి ఉంది కనీస అవసరాల కోసం భారతదేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వ్యక్తిగత అభివృద్ధి దేశానికి అభివృద్ధి అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 13 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపురాములు, ఇంచార్జ్ జొన్నరాజు , భూపతి సారయ్య, గౌస్, భగవంతు, ముత్యాలు, గణేష్ ,కుమార స్వామి,నానాజీ, మధు, కరుణాకర్ ,దుర్గయ్య , మాలెపాక శంకర్, శివ ,శేఖర్ కాంత్ ,ఉపేందర్ చారి, అబ్దుల్లా, శ్రీనివాస్ రెడ్డి, వేణు ,కిషోర్ తదితరులు పాల్గొనడం జరిగినది

# కొత్తపేట జెడ్పీహెచ్ఎస్ పాఠశాలకు ముప్పై ఐదు వేల రూపాయల మైక్ సెట్ అందజేత

విద్యార్థుల సౌకర్యార్థం ఉదారంగా ముందుకొచ్చిన మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ ప్రజా గొంతుక. షాద్‌నగర్



కేశంపేట మండలంలోని కొత్తపేట గ్రామ జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో మీటింగులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రతిరోజు ప్రార్థనల కోసం మైక్ సెట్ అవసరం ఉందని ఉపాధ్యాయులు గుర్తించారు. ఈ విషయాన్ని మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన విద్యార్థుల సౌకర్యార్థం ముప్పై ఐదు వేల రూపాయల వ్యయంతో నూతన మైక్ సెట్‌ను పాఠశాలకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ “ప్రతిరోజు నిర్వహించే సమావేశాలు, ప్రార్థనలు, సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థుల ప్రతిభను వెలుగులోకి తేవడానికి ఉపయోగపడతాయి. ఈ మైక్ సెట్ తో మా కార్యక్రమాలు మరింత చక్కగా జరిగే అవకాశం ఉంది. విద్యాభివృద్ధి పట్ల పసుల మల్లేష్ యాదవ్ చూపించిన ఉదారత ప్రశంసనీయం” అన్నారు. మాజీ ఎంపిటిసి పసుల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ “గ్రామంలోని పిల్లలు మెరుగైన సదుపాయాలతో చదువు కొనసాగించాలని కోరుకుంటున్నాను. భవిష్యత్తులో కూడా విద్యారంగం అభివృద్ధి కోసం సహకారం అందిస్తాను” అని తెలిపారు. మండల ఎంఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూ “గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావడం సంతోషకరం. మల్లేష్ యాదవ్ అందించిన మైక్ సెట్ విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుంది” అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కమ్లికర్ నవీన్ కుమార్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు జమాల్ ఖాన్, మాజీ సర్పంచ్ జగదీష్, మాజీ ఎంపిటిసి పసుల నరసింహా, మాజీ ఉప సర్పంచ్ నరేష్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గణేష్ గౌడ్, వార్డు సభ్యుడు కృష్ణ, పాలది శ్రీను, మామిడి యాదయ్య, బండారి దశరథ, అంజయ్య, నరసింహులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శివన్న గూడెం మాజీ సర్పంచ్ మేకల మారెమ్మ మృతి.



(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): భారత కమ్యూనిస్టు పార్టీ మర్రిగూడ మండలం శివన్నగూడెం మాజీ సర్పంచ్ కామ్రేడ్ మేకల మారెమ్మ పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జాతీయ కమిటీ సభ్యులు కామ్రేడ్ పల్ల వెంకట్ రెడ్డి గారు, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నెల్లికంటి సత్యం ఎమ్మెల్సీ , కామ్రేడ్ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరి రావు వారు మాట్లాడుతూ మారమ్మ మరణం సిపిఐ పార్టీకి, శివన్నగూడెం గ్రామానికి తీరనిలోటని, గ్రామ సర్పంచిగా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని వారు అన్నారు .వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు. ఈ అంతిమయాత్రలో పాల్గొన్న జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ అంజాచారి ,నలపరాజు రామలింగయ్య ,బోలుగూరి నరసింహ , జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈదుల బిక్షం రెడ్డి , సిపిఐ మండల కన్వీనర్ బుర్ర శేఖర్ , జిల్లా యువజన అధ్యక్షులు బూడిద సురేష్, మండల పార్టీ కార్యవర్గ సభ్యులు ఎరుకల నిరంజన్, జక్కుల అంజయ్య, ఆకుల రఘుమయ్య, కొట్టం యాదయ్య నల్లబోతు కొమురయ్య అయితగొని వెంకటయ్య ,ఎరుకల యాదయ్య, బొల్లం యాదయ్య, గునగొని శీను మేతర్ యాదయ్య ,అబ్బనగోని కృష్ణయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: జిల్లా కేంద్రంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ సిమెంట్ ఐరన్ హార్డ్వేర్ పెయింట్స్ శానిటరీ అసోసియేషన్ అధ్యక్షులు కె, ఫిరోజ్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. భారతదేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగానే భారత దేశానికి స్వాతంత్రం వచ్చిందని, వారు తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి దేశం కోసం పోరాడారని, అలాగే అనునిత్యం సైనికులు దేశరక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సరిహద్దుల్లో కాపలా కాస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సంకినేని గోపాల్ రావు, సోమ దయాకర్, తల్లాడ వెంకటేశ్వర్లు, రామడుగు శ్రీను, పూర్ణ, పట్టణ వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



## హాలియా మున్సిపాలిటీలో ఉత్తమ బిల్ కలెక్టర్గా అవార్డు పొందిన....బి శ్రీశైలం

(నల్గొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్, ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు: 15 79 వ భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నల్లగొండ జిల్లా కలెక్టర్ రేట్ కార్యాలయం ,పురపాలక సంఘం హాలియా కార్యాలయం నుండి ఉత్తమ బిల్ కలెక్టర్గా జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవిన్యూ)జే.శ్రీనివాస్ చేతుల మీదుగా బి .శ్రీశైలం గౌడ్ ఈ సంవత్సరం ఉత్తమ అవార్డు అందుకోవడం జరిగింది.

## రాహుల్ విద్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రాహుల్ విద్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు రామకృష్ణ జాతీయ నాయకులకు పుష్పాలంకరణ గావించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్మ రాజు పతాకావిష్కరణ గావించి స్వాతంత్ర సిద్ధికి జాతీయ నాయకులు వారు చేసిన కృషిని త్యాగాలను తెలియజేశారు. మనం సాధించు కున్న స్వాతంత్ర్యం ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను, నైతిక విలువలను గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో కొసరాజు హరి చరణ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జవ్వాది రవి,మేడిచర్ల సత్యనారాయణ, తడికల నరేష్,మేడబత్తిని వాసు, చింతూరు వెంకటరావు,పాఠశాల వైస్ ప్రిన్సిపల్ ఎం.వి.ఎల్.నరసింహారావు తెలుగు భాష ఉపాధ్యాయులు కొంగురు ప్రదీప్. ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక /వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్): వరంగల్ తూర్పులో విశ్వనాధ కాలనీ స్టార్ కిడ్స్ స్కూల్ లో 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ జెండా ఆవిష్కరించి 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ పోషాల పద్మ స్వామి గౌడ్ మాట్లాడుతూ....నాటి మహనీయుల త్యాగ ఫలితం నేటి స్వతంత్ర ఫలాలు అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలర్పించిన




మహనీయులను స్మరించుకుంటూ ముందుకు సాగాలన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన స్వాతంత్రోద్యమ నాయకులను స్మరించుకోవడం జరిగినది. అనంతరం శంభునిపేట జంక్షన్ లో వృద్ధులకు అరటి పండ్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మరియు టీచర్, ఆయాలు, పిల్లలు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ 15 08 2025 మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో ఘనంగా 79వ. స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ బాల లక్ష్మి. ఎంపీడీవో కార్యాలయం వద్ద. ఎంపీడీవో ఉమాదేవి పోలీస్ స్టేషన్ లో ఎస్సై రాజు జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలంపించారు. వివిధ విభాగాల ప్రభుత్వ కార్యాలయాల్లో. ప్రభుత్వ కళాశాల పాఠశాలలతో పాటు ప్రవేట్ పాఠశాల. అంగన్వాడీ కేంద్రాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. వివిధ పార్టీల రాజకీయ నాయకులు తమ తమ కార్యాలయం వద్ద జాతీయ జెండాను




ఆవిష్కరించారు. అదేవిధంగాఈసందర్భంగా తహసిల్దార్ బాల లక్ష్మి మాట్లాడుతూ. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే మన భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందని. ఆ మహనీయుల వల్ల మనమందరం ఈరోజు స్వేచ్ఛ జీవితాన్ని కొనసాగిస్తున్నామని అని అన్నారు

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి యువకిశోర్ పటాన్చెరు ఆగస్టు 15, పటాన్‌చెరు పట్టణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు మాదిరి ప్రిథ్వీరాజ్ పాల్గొని, మువ్వన్నెల జెండాను సగర్వంగా ఎగరేశారు, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జీహెచ్ఎంసీ కార్యాలయం, చైతన్య నగర్, సరై, ముదిరాజ్ భవన్, వ్యాయామశాల, లయన్స్ క్లబ్, బ్లాక్ ఆఫీస్, సినర్జీ బ్రిజ్, ఆటో స్టాండ్, ఆల్విన్ కాలనీ తదితర ప్రాంగణాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రిథ్వీరాజ్ పాల్గొన్నారు. అనంతరం ఎండీర్ ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ మాదిరి దేవేందర్ రాజు , కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ , ఎండీర్ యువసేన సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా మాదిరి



ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరమరణాలు, వారి త్యాగ స్ఫూర్తి సదా మనసులో నిలిచి ఉండాలి. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి” అని పిలుపునిచ్చారు. వేడుకల్లో పట్టణ ప్రముఖులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, యువతీ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి నినాదాలతో ప్రాంగణాన్ని మారుమోగించారు.



# శ్రీ శ్లోక స్కూల్ లో ఘనంగా స్వాతంత్ర్యం దినోత్సవ వేడుకలు

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15హాలియా లోని శ్రీశ్లోక స్కూల్ లో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల నృత్యాలు, ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సి ఐ. డి. సతీష్ రెడ్డి , తిరుమలగిరి యస్ ఐ. వీర శేఖర్ , హాజరై సి ఐ మాట్లాడుతూ సమరయోధుల పోరాట బలం అమర వీరుల త్యాగఫలితంమే ఈ దేశము. బ్రిటిష్ పాలకులపై తిరుగులేని విజయం సాధించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన ఎందరో మహానుభావుల త్యాగాలను స్మరించుకొని, మహాత్మా గాంధీ కలలు ఘన్న స్వరాజ్యం కోసం ప్రతి ఒక్కరం పాటుపడాలని, ఈ దేశం నాకేమీ ఇచ్చింది. అన్నది కాకుండా ఈ దేశానికి మనమేం ఇచ్చాము అనే ఆశయం వైపు ప్రతి ఒకరం అడుగులు వేయాలని ఆయన అన్నారు. స్కూల్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, పతాకావిష్కరణ చేసి విద్యార్థుల నృత్యాలను తిలకించి, ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు

నల్లగొండ జిల్లా ప్రతినిధి: షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు:15హాలియా కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జాతీయ జెండా పతాక ఆవిష్కరణ మహొత్సవము ఘనంగా నిర్వహించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి, మహాత్మా గాంధీ, తెలంగాణ తల్లి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహార్ మోహినుద్దీన్, తక్కెళ్ళపల్లి సైదులు, పొదిల కృష్ణ, నామని సుధాకర్, కూన్ రెడ్డి, కృష్ణారెడ్డి, చెరుకుపల్లి ముత్యాలు, నకరేకంటి సైదులు మాదిగ, ప్రసాద్ నాయక్, ఐ ఎన్ టి యు సి నియోజకవర్గ అధ్యక్షులు షేక్అన్వర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రంజిత్, యాదగిరి రెడ్డి, కొంగరి రమణయ్య, సింగారపు నాగేష్, శేఖర్ రెడ్డి, యేసు రాజు, పోలే మధు, హనుమంతరావు, పాషా, కిషోర్, నామ లింగయ్య, పానుగంటి కోటయ్య, కొండల్, శ్రీహరి, నాగరాజు, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్ ప్రాథమిక పాఠశాల కొయ్యలగూడెంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రేట్డ్ ఎల్ ఎఫ్ ఎల్ ఎచ్ఎం సురేందర్ రెడ్డి పాఠశాలలో సుమారు వందమంది పిల్లలకు టై బెల్ట్ ఐడి కార్డ్ స్పాన్సర్ చేయడం జరిగింది. అదేవిధంగా పిల్లలకు చదువులు చెప్పడం కాకుండా వారికి వ్యక్తిగతంగా పరిశుభ్రంగా క్రమశిక్షణలలో పెట్టడంలో ఆ స్కూల్ ఉపాధ్యాయురాలు సుజాత మేడం గారు ముందుండి స్కూల్ కి సంబంధించిన ప్రతి విషయాన్ని ప్రజాపతులకు తెలియపరచి స్కూల్ కి గాని పిల్లల గాని ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయడంలో ముందున్నందుకు ఎంతో ఆసక్తికరం. అలాగే ఇలాంటి ఉపాధ్యాయులు ప్రతి స్కూల్లో ఉంటే ప్రతి గవర్నమెంటు స్కూల్స్ చాలా డెవలప్మెంట్ చెందుతాయి. 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రాథమిక పాఠశాల కొయ్యలగూడెంలో ఈరోజు డై బెల్ట్ ఐడి కార్డ్స్ పిల్లలకు ఇప్పించినందుకు సురేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ఎచ్ ఎం యాదయ్య పోరెడ్డి సుజాత , నాగేష్ సార్ మరియు స్కూల్ ఔట్సోర్సింగ్ టీచర్స్ రజిని, వనిత , రుచిత తదితరులు పాల్గొన్నారు.



# నంచర్లలో 79వ స్వాతంత్ర దినోత్సవం: విద్యార్థులకు ఘన సన్మానం, బూట్ల పంపిణీ

మహమ్మదాబాద్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా రిటైర్డ్ మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కే. వీరేందర్ జి మరియు నంచర్ల క్రికెట్ క్లబ్ అసోసియేషన్ సంయుక్తంగా పదో తరగతి ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన జే. సుమశ్రీ, ఎండి. ఆస్మిన్ బేగంలను మెమెంటోలు, శాలువాలు, వెండి పతకాలతో సత్కరించారు. గత పది సంవత్సరాలుగా తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం కే. వీరేందర్ జి టాపర్లకు వెండి పతకాలు అందజేస్తూ వస్తున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ ప్రాముఖ్యత, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలపై ప్రసంగించారు. గ్రామ పెద్దలు పాఠశాల అభివృద్ధి అవసరాలపై తమ అభిప్రాయాలు వెల్లడించారు. అలాగే, గాధిర్యాల్ ప్రాథమికోన్నత పాఠశాలలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో 106 మంది విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ విద్యా సంస్థల వద్ద జాతీయ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేఎం. నారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బి. బిక్షపతి, మాజీ జిల్లా చైర్మన్ జి. గోపాల్ రెడ్డి, జే. వీరాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా శంషాబాద్లో సుమో స్టాండ్‌లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్ గుప్తాప్రజా గొంతుక, శంషాబాద్ శంషాబాద్ మున్సిపాలిటీలోని సుమో స్టాండ్ ప్రాంగణంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్ గుప్తా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఉపాధ్యక్షులు సయ్యద్ భాయ్, సుమో స్టాండ్ అధ్యక్షులు కుమ్మరి రాజు, సలాహాదారు




దస్తగిరి, తోకల శ్రీను, బస్తాండు యూనియన్ సభ్యులు, డ్రైవర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నందకిషోర్ గుప్తా మాట్లాడుతూ, “దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను మరిచిపోకూడదు. వారి ఆత్మబలిదానమే నేటి భారతదేశానికి పునాది. యువత స్వాతంత్ర్య స్ఫూర్తితో ముందుకు సాగి దేశాభివృద్ధికి తోడ్పడాలి” అన్నారు. సుమో స్టాండ్ అధ్యక్షులు కుమ్మరి రాజు మాట్లాడుతూ, “స్వాతంత్ర్యం మనకు లభించిందంటే అది అనేకమంది వీరుల పోరాట ఫలితం. ఈ రోజు మనం వారిని స్మరించుకుంటూ, సమాజం కోసం మన వంతు కృషి చేయాలి” అన్నారుస్థానిక ప్రజలు, డ్రైవర్లు, యూనియన్ సభ్యులు దేశభక్తి నినాదాలతో కార్యక్రమాన్ని సందడిగా మార్చారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.



# రెడ్డిపల్లి లో 79వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు చేయూత

గండీడ్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలంప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని సంకల్పంతో మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం లోని రెడ్డిపల్లి గ్రామంలో కీర్తిశేషులు పల్లె అనంతా రెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు పల్లె జనార్దన్ రెడ్డి అడ్వకేట్. పల్లె మహిపాల్ రెడ్డి. ప్రభుత్వ పాఠశాలలు చదివే విద్యార్థులకు టై, బెల్ట్. 40 జతల బూట్లు ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో. గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# ఆర్థిక సహాయం అందజేత

(నల్లగొండ జిల్లా ప్రతినిధి) షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్ ఆగస్టు :15జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, హాలియా హై స్కూల్ మొదటి ప్రధానోపాధ్యాయులు, కీర్తిశేషులు ముడుంబై రామానుజాచార్యులు స్మారకార్థం,గత సంవత్సరం హాలియా హై స్కూల్లో 10వ తరగతి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి నలుగురు విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో ఎం ఆర్ సి ఫౌండేషన్ సహకారంతో 20వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేసినట్లు మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి తెలిపారు. 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా హైస్కూల్లో ఏర్పాటు చేసినటువంటి కార్యక్రమంలో విద్యార్థులతో మాట్లాడుతూ దాతల సహకారంతో కష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వాడాల వెంకటయ్య, షేక్ మహమ్మద్ హుస్సేన్, గంజి శ్రీనివాసులు, షేక్ షర్ఫుద్దీన్ , చంద్రయ్య ,అరవింద్ కుమార్, అక్కయ్యబాబు, ఉపాధ్యాయులు శైలజ, రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి, అంజయ్య, నోవా, షాబుద్దీన్, రవీందర్, పార్వతమ్మ కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు

# సర్కార్ దవాఖానాలో ఐఏఎస్ సతీమణి ప్రసవం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్నది ఆనాటి ప్రభుత్వ ఆసుపత్రుల దైన్యస్థితిపై ఓ సినీ గేయ రచయిత రాసిన పాత పాట అది. నేడు ఈ పాటకు పదాలు మారాయి.స్వరం కూడా మారింది. సామాన్యుల నుంచి, ఐఏఎస్ ల వరకు ప్రభుత్వ



దవాఖానాకు పయనం కడుతున్న రోజులు వచ్చేసాయి. ఇది పచ్చి నిజం. ఇందుకు సజీవ సాక్ష్యం భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం ఉదయం ఐటీడీఏ పీవో రాహుల్ సతీమణి మనీషా రాహుల్ పురుడు పోసుకుంది. కచ్చితంగా ఆగస్టు 15 రోజునే పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది.పిఓ రాహుల్ తండ్రి అయ్యారు.ఈ చూడాముచ్చటైన సంఘటన తెలుసుకోవాలంటే పూర్తి కథనం చదవాల్సిందే.భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఏజెన్సీ ప్రాంతానికే పెద్దదిక్కు.ప్రసవాల విషయంలో ఆసుపత్రికి పెద్ద రికార్డే ఉంది. ఇది మూడు రాష్ట్రాల పేదోళ్ల పెద్ద ఆసుపత్రి. ఇక్కడ ప్రతిరోజు ఓపి పెద్ద సంఖ్యలోనే ఉంటుంది. ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పేదల నుంచి, పెద్దల వరకు కూడా ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు.




# పూర్వ విద్యార్థులు పాఠశాలకు బహుమతి వితరణ

ప్రజా గొంతుక న్యూస్, చిన్నంబావి, ఆగస్టు 15:%-%చిన్నంబావి మండలం బెక్కెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బెక్కెం గ్రామంలో 2004-05 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థులు జనవరి నెలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పూర్వ విద్యార్థులు హెచ్ఎం ను శాలువాతో సన్మానించడం జరిగింది. వారు చదివినటువంటి పాఠశాలకు హెచ్ఎం వి విజయ వర్ధిని, ఆధ్వర్యంలో యాభై వేల రూపాయల విలువగల 5 టేబుల్స్, చైర్స్, ను పాఠశాలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల, 2004 -05 %బూాజ% బ్యాచ్ పూర్వ విద్యార్థులు, గ్రామ పెద్దలు, యువకులు, పాల్గొనడం జరిగింది.



# పాకాలలో పూజలు చేసినతక్కళ్లపెల్లి రవీందర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కళ్లపెల్లి రవీందర్ రావు ఆధ్వర్యంలో పాకాల మైసమ్మ తల్లి మరియు రామక్కతల్లి గంగమ్మ తల్లి కి పూజలు నిర్వహించి పాకాల మత్తడి వద్ద,పసుపు కుంకుమ పూజలు నిర్వహించి,పాకాల కింద రైతాంగానికి సకాలంలో పంటలు పండి అధికదిగుబడి రావాలి,ఆయురు ఆయురారోగ్యాలత,సుఖ సంతోషాలతో,ఉండాలని తక్కళ్లపెల్లి రవీందర్ రావు వేడుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్, అయోధ్య నగర్ కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్నా,కార్యదర్శి పెండ్లి రాజు, యస్ టి సెల్ మండల మెంబెర్ భూక్యా ఈర్య,బీసీ సెల్ అధ్యక్షులు కొంతం రాజు,యస్ టి సెల్ అధ్యక్షులు బానోతు విజయ్, మండల పార్టీ నాయకులు బానోతు మల్లేష్,బానోతు రమేష్, శివరాత్రి యాకన్నా,సినియర్ నాయకులు గొట్టం జనార్ధన్,కర్రే మల్లయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కుస మునందర్,యస్ సి సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్,బీసీ సెల్ అధ్యక్షులు కాదురు సారయ్య, ఉప అధ్యక్షులు గాలి మల్లయ్య, యూత్ సభ్యులు బొంపెల్లి అనిల్,వజ్జ శ్రవణ్, వట్టం సతీష్,అలవాలా రమేష్, దూస కుమార్, నిమ్మల రమేష్,ఈర్ప లక్ష్మణ్,దుంపోజు హరీష్, పాల్గొన్నారు



# ఘనంగా మాజీ ఎం పి పి ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ రెడ్డి జన్మదిన వేడుకలు..

ప్రజా గొంతుక//హత్నూర ఆగస్టు15//హత్నూర మండలం మాజీ ఎం పి పి ఉపాధ్యక్షుడు శ్రీని వాస్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ప్రెస్ క్లబ్ తరపున శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీని వాస్ రెడ్డి మాట్లాడుతూ తన జన్మదినాన్ని గుర్తుంచుకొని వచ్చి నాకు శుభాకాంక్షలు తెలిపినందుకు నాకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వీరేశం,రామస్వామి,శ్రీనివాస్, దస్తగిరి, కరీం ఉన్నారు



# అంగన్వాడి కేంద్రంలో అంగరంగ వైభవంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిధుల.బాలకృష్ణ) ఆగస్ట్:15:అంగన్వాడి కేంద్రంలో అంగరంగ వైభవంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సిద్దిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామంలో శుక్రవారం నాడు అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయునిరాలు దాసరి కళావతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వాతంత్ర్య సమరయోధుల గురించి స్వాతంత్ర దినోత్సవ ప్రత్యేకతను గురించి పిల్లలకు వివరించారు. తదనంతరం అక్కడ ఉన్నటువంటి పిల్లలకు మరియు వారి తల్లిదండ్రులకు గ్రామస్తులకు వారు స్వీట్లు చాక్లెట్లు స్నాక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, మరియు మేక బాల సిద్ధయ్య, ఏలూరి కృష్ణ, భాస్కర్,భాను చందర్, ఈశ్వర్,శివ,అరుణ్ కుమార్, ముక్క నకేష్, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# పంద్రాగస్టుజెండా ఎగరవేసిన... డైనమిక్ లీడర్ నరసింహా చారి

రాచులూరు గ్రామంలో.. గ్రామ శాఖ అధ్యక్షుడు ఊదరి మహేష్ యాదవ్ (ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం రాచూరు గ్రామంలో డైనమిక్ లీడర్ నరసింహా చారి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో.. పంద్రాగస్టు జండా కార్యక్రమంలో డైనమిక్ లీడర్ నరసింహ చారి పాల్గొని రాచూరి గ్రామ అధ్యక్షుడు ఉదరి మహేష్ యాదవ్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో.. పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు , పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# తుక్కుగూడలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ జాతీయ పతాక ఆవిష్కరణ

(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం తుక్కుగూడ పట్టణ కేంద్రంలో సురంగుట్ట ఆటో డ్రైవర్స్ ఏఐటీయూసీ యూనియన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జాతీయ పతాకాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బీ.దత్తు నాయక్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ జాపాల సుధాకర్,శివన్న,ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొమ్మగళ్ళ రాజు,యూనియన్ ప్రధాన కార్యదర్శి సురేష్,రాములు నాయక్,గణేష్ గౌడ్ నాయక్,సురేష్ బాలు నాయక్,పాండురంగారెడ్డి,వెంకటేష్,శ్రీరాములు యూత్ తదితర యూనియన్ నాయకులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ ఎస్ సి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ

ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఎన్జీవో ఆధ్వర్యంలో నర్సంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి ఎన్ జి ఓ ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ ద్యాగల శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ద్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఆగస్టు 15వ తేదీని పురస్కరించుకుని భారత దేశవ్యాప్తంగా భారతీయులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండు బాబ్జీ, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ కడారి సురేష్, నర్సంపేట కన్వీనర్ నూనె రంజిత్ కుమార్, చెన్నారావుపేట మండల మహిళా చైర్మన్ ముంజ లక్ష్మి, చెన్నారావుపేట టౌన్ చైర్మన్ కారుపోతుల శ్రీదేవి, వైనాల రజిత లతో పాటు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు  చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025

## భాగస్వామ్య గ్రామీణ మూల్యాంకనం. ( పార్టిసి పెట్టరి రూరల్ అఫేస్రల్).



శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 15:మెదక్ జిల్లా మండల కేంద్రంలోని శివంపేటలో భాగస్వామ్యం గ్రామీణ అంచనా డీసీ ద్వార శాస్త్ర వేత విద్యార్థులు గ్రామ పటం ,ఊరి సమస్యలు -వాటికి పరిష్కారాలు, ఊరిలో వేసే పంటలు , మట్టి రకాలు,ఊరి జనాబా, అక్షరాస్యత రెట్,రైతుల రాకలు , వీటి గురించి ఊరి జనాలకి ,ఏవో మేడం %ఁ%ఏఇఓ లావణ్య వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి యూనివర్సిటీ విద్యార్థులు అయిన వి.అశ్విని, కే.ఐశ్వర్య, సి. అనూష, టి. ఐశ్వర్య, ఎం.అవర్ణ, పి. శ్రావణి తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల పట్టణం లో హెూం సేన ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెూం సేన గౌరవ అధ్యక్షులు, కోరుట్ల పట్టణ,మండల యూత్ కాంగ్రెస్ మండల సెక్రెటరీ కడకండ్ల నాగరాజు జెండా ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు దామ విజయ్, ఉపాధ్యక్షులు ఆశ కిరణ్, కోశాధికారి ఎండి ఉమేర్, కార్యదర్శి దామ మనోజ్, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):నాయి బ్రాహ్మణ ఉద్యోగుల పరపతి సంఘం,కుమార్ పల్లి,హనుమకొండ ఆఫీస్ భవనము నందు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగినది.జెండా ఆవిష్కరణను కార్యదర్శి మొగిలిచర్ల శ్రీధర్ చేతుల మీదుగా చేయడం జరిగినది.ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకకు జంపాల యుగంధర్,నాగవెల్లి సురేష్,చెన్నకేశవులు,నాగవెల్లి ప్రభాకర్,ఉద్యమారి రవీందర్,వనపర్తి చంద్రశేఖర్,సింగారపు కమల్ కుమార్,సింగారపు కిరణ్ కుమార్ హాజరైనారు.



## ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం|ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్ అన్నారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మహమ్మద్ ఓబేదుల్లా కొత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శుక్రవారం ఉదయం ముఖ్య అతిథి పోలీసు గౌరవ వందనం స్వీకరించి ,జాతీయ పతాకావిష్కరణ చేసారు. అనంతరం ముఖ్య అతిథి తన సందేశాన్ని తెలియజేసారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు, ట్రాన్స్ జెండర్లకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రవేశపెట్టిందని, దీని ద్వారా మన జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 155 కోట్ల 80 లక్షల రూపాయలను ఆదా అయ్యాయని పేర్కొన్నారు.

### ఘనంగా బాలికల పాఠశాల లో స్వతంత్ర వేడుకలు...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాలలో స్వతంత్ర వేడుకల సందర్భంగా.. పాఠశాల ప్రిన్సిపాల్ రాజానందం సార్ కి ఘనంగా ఉపాధ్యాయులు బృందం చిత్రపటం అందజేసి చాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ సందర్భంగా రాజానందం సారు మాట్లాడుతూ.. నా 30ఏళ్ల ఉపాధ్యాయ బృందం నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి విద్యార్థి విద్యార్థుల నుంచి నాకు గౌరవం దక్కింది అంటే దానికి నేను సంతోషిస్తున్న అన్నారు. అలాగే పది పాఠశాలల్లో మంచి మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఉపాధ్యాయులు ఒక్కొక్కరికి 5000/- రూపాయలు చొప్పున బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.

## జాతీయ జెండాను ఆవిష్కరించిన జువ్వాడి నర్సింగరావు



ప్రజా గొంతుక ప్రతినిధి ( ఇంద్రాల హరీష్),కోరుట్లకోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్త బస్టాండ్ వద్ద మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు ఆశయ సాధకులు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు జాతీయ జెండా ఆవిష్కరించారుఅనంతరం స్వీట్లు పంపిణీ చేసుకొని 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు లు పట్టణంలోని పలు ప్రధాన కూడళ్ళ వివిధ సంఘాలు యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరణ చేపట్టారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల పట్టణ మండల నాయకులు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సేవా కార్యక్రమాలు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఆగస్టు 15: మెదక్ జిల్లా.శివంపేట మండలంలోని కొత్తపేట శివారులో గల గ్లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసిటికల్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని గల వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల పంపిణీ మరియు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శివ సుబ్రహ్మణ్యం ఆదేశాల మేరకు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్ల మరియు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



### మొక్కలు నాటిన ఫ్రెండ్స్ స్టార్ యూత్ సభ్యులు

ప్రజా గొంతుక ప్రతినిధి (ఇంద్రాల హరీష్),కోరుట్ల కోరుట్ల మండలం పైడిమడుగు గ్రామంలో భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఫ్రెండ్స్ స్టార్ యూత్ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం లో చెట్లు నాటారు. ఈ కార్యక్రమం కు ఫ్రెండ్స్ స్టార్ యూత్ అధ్యక్షులు మల్లెపెల్లి నరేష్, ఉపాధ్యక్షులు నవీన్, పంచాయతీ కార్యదర్శి గంగజేల ,జనార్దన్ ,రాజేశం గంగారెడ్డి ,శ్రీనివాస్, రవి ,సురేష్ ,తదితరులు పాల్గొన్నారు..



## ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు.



రంగారెడ్డి,ఆగస్టు 15(ప్రజా గొంతుక)రంగారెడ్డి జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.పండుగ వాతావరణంలో పంద్రాగస్టు కార్యక్రమాలు కొనసాగాయి.జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది.ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజావ్యవహారాలు) వేం నరేందర్ రెడ్డి పుర ప్రముఖులను,అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు.గ్రామాణాభివృద్ధి,అటవీ శాఖ, హౌసింగ్, సంక్షేమ శాఖలు,సివిల్ సప్లయ్,వైద్యఆరోగ్య శాఖ,విద్యాశాఖ,అగ్నిమాపక,ఐసిడిఎస్ శాఖలకు సంబంధించి శకటాలు తిలకించిన అనంతరం పరిశ్రమలు,గ్రామాణాభివృద్ధి,వ్యవసాయం,ఉద్యానవన,పౌర సరఫరాలు,విద్యుత్ శాఖలకు సంబంధించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన అనంతరం తిలకించారు.

## చౌటుప్పల్ లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక చౌటుప్పల్చౌటుప్పల్ మండల కేంద్రంలో 79 వ భారత స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో కార్యాలయంలో ఎమ్మార్వో వీరాబాయి,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ సందీప్ కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్రాంరెడ్డి, చౌటుప్పల్ ప్రివెన్షన్ లో హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ అలివేలు,వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి నాగరాజు,గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాల వద్ద ప్రిన్సిపల్ జాతీయ జెండా ను ఎగురవేశారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, ఆర్ఐ రామ్ రెడ్డి,దూడల భిక్షం గౌడ్ ఎం డి ఖలీల్,కార్యలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్లోక స్కూల్ లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



నల్లగొండ జిల్లా ప్రతినిధి|ప్రజా గొంతుక న్యూస్: షేక్ షాకీర్: ఆగస్టు: 15 హాలియా లోని శ్రీశ్లోక స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల కృష్ణ, గోపికల వేషధారణలు ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక సి ఐ. డి. సతీష్ రెడ్డి, తిరుమలగిరి యస్ ఐ. వీర శేఖర్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ కుకుదాల ఆంజనేయులు మరియు డైరెక్టర్, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## 79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు చేయూత

గండీడ్ ఆగస్టు 15 ప్రజా గొంతుక న్యూస్ మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం



79స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు చేయూతను అందించాలని ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇదే పాఠశాలలో చదువుకున్నారు కాబట్టి కృతజ్ఞత భావనతో చేయూతని అందించాలని వారు పేర్కొన్నారు. రెడ్డిపల్లి పాఠశాల యందు చదరంగ బోర్డులను పంపిణీ చేశారు. అనంతరం కీర్తిశేషులు పల్లె అనంతరెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు పల్లె జనార్దన్ రెడ్డి అడ్వకేట్, పల్లె మహిపాల్ రెడ్డి, రెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల యందు విద్యార్థులకు టై, బెల్టులు ,40 జతల బూట్లు ఇప్పిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు



## యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో సమీక్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం|ప్రస్తుత అవసరం మేరకే రైతులు యూరియా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో యూరియా పంపిణీ పై వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే రైతులు యూరియా కొనుగోలు చేయాలని, ఈ అంశాన్ని మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని, ఎట్టి పరిస్థితుల్లో యూరియాను ముందస్తుగా కొనుగోలు చేసే నిల్వ చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో యూరియా నిలువలు బాగా ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దని వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల పర్యటన సందర్భంగా రైతులకు తెలియజేయాలని, రైతులు భయాభ్రాంతులకు గురై పెద్ద ఎత్తున బస్తాలు కొనకుండా రైతులను చైతన్య పర్చాలని అన్నారు. గ్రామాలలో ఒకే వ్యక్తి తరచుగా యూరియా కొనే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాలలో ఇప్పటివరకు యూరియా అందని రైతుల వివరాలు సేకరించి వారికి యూరియా అందేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో కొంతమంది ఎరువుల డీలర్లు వారి బంధుమిత్రులకు యూరియాను ఎక్కువ మొత్తంలో అమ్ముతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, యూరియా విక్రయాలలో అక్రమాలకు పాల్పడే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి బి. శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి బి.అంజని, ఏడీఏ కాంతారావు, మండల వ్యవసాయ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

శనివారం 16 ఆగస్టు 2025

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## మన అమ్మ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య

# దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు15) సూర్యాపేట: 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని మన అమ్మ ఆసుపత్రి వద్ద అత్యంత ఎత్తులో అతి పెద్ద జాతీయ పతాకాన్ని శుక్రవారం మన అమ్మ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డీఆర్ స్వరూప లక్ష్మి, ఎగురవేసి మాట్లాడారు. జాతిపిత మహాత్మా గాంధీ వంటి ఎందరో మహనీయుల త్యాగ ఫలితంగా అహింసా, శాంతి, సత్యాగ్రహ పద్ధతుల ద్వారా, రెండు శతాబ్దాల బ్రిటిష్ వలస పాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ జాతీయతా భావం, ఐక్యత, దేశభక్తి, పెంపొందేలా స్వాతంత్ర వేడుకల్ని యావత్ జాతి నిర్వహించడం హర్షనీయమని అన్నారు. అమరుల త్యాగ ఫలితంగానే భారతీయ పౌరులు స్వాతంత్ర్యం ఫలాలు పొందుతున్నారని తెలిపారు. కార్యక్రమంలో మన అమ్మ ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రేవంత్ చిత్ర పటానికి పాలాభిషేకం

ప్రజాగొంతుక న్యూస్ గుర్రంపోడ్: నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల కేందంలో పిఏసిఎస్ చైర్మన్ చనమల్ల యాదవరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు చిత్ర పటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్బంగా యాదవరెడ్డి మాట్లాడుతూ తమ పదవి కాలం ముగిసిన నేపత్యంలో మరో ఆరు నెలలు పదవి బాధ్యతలు పొడిగించి, రైతులకు సేవ చేసే అదృష్టం కల్పించడం సంతోషించ దగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ పామనుగుండ్ల వెంకన్న,డైరెక్టర్లు పొనుగోటి అర్జున్ రావు, కొమ్ము సుదర్శన్, గుండగోని సత్యనారాయణ, వెలుగు సంధ్య సత్యనారాయణ,పాలడుగు సువార్త గిరి, సాయి కుమార్, శంకర్ రమేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:15::సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపూర్ గ్రామంలో, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పంచాయతీ కార్యదర్శి రజియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వారు స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆదర్శాలకు పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగంలోని విలువలు హక్కుల కోసం పాటుపడాలన్నారు. చట్టాల పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్ఫూర్తి ఇచ్చిన సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం గొప్ప ఆదర్శాలకు తిరిగి అంకితం చేసే రోజుగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయ బృందం, మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలకు ఆహ్వాన పత్రిక ను

# ఆవిష్కరించిన ఎమ్మెల్యే...



జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 15 (ప్రజా గొంతుక ): గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మల్దకల్ మండలం పరిధిలోని సద్దలోనిపల్లి గ్రామంలో కృష్ణాష్టమి సందర్భంగా ఈనెల 16,17,18 తేదీ నాడు జరిగే స్వయంభు శ్రీ కృష్ణ స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్సవాములు ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఎమ్మెల్యే గారికి మొదటి ఆహ్వాన పత్రికను ఇచ్చి శ్రీకృష్ణ స్వామి బ్రహ్మోత్సవాలు వేడుకల పాల్గొనాలని ఆలయ కమిటీ చైర్మన్ కోరారు.ఆలయ కమిటీ చైర్మన్, గ్రామస్తులు ఎమ్మెల్యే కి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కురవ శ్రీనివాసులు, ఈవో పురేందర్ తూం కృష్ణ రెడ్డి, గంట రమేష్, రామ్ గోపాల్, ధర్మ నాయుడు, శేఖర్ రెడ్డి, మొయినుద్దీన్, మౌలిల్ నాయకులు తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల

# అభివృద్ధి ధర్మనిధి ఏర్పాటు ....

(నల్లగొండ జిల్లా ప్రతినిధి )షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్:ఆగస్టు:15 తెలంగాణ రాష్ట్రము లో నల్లగొండ జిల్లాలోని అనుముల మండలం కొత్తపల్లి పాఠశాలలో మొట్టమొదటిసారిగా పాఠశాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధి ని సేకరించడానికి ఒక హుండీ ని ఏర్పాటు చేసి పిల్లల తోనే దాన్ని గ్రామ పెద్దల సమక్షంలో ఆవిష్కరణ చేసారు. ఈ హుండీ లో పాఠశాలలో వివిధ సందర్భాలలో జరిగే సమావేశాలకు, జాతీయ పండుగలప్పుడు, తల్లిదండ్రుల సమావేశాలకు విచ్చేసిన అతిధులు, గ్రామ పెద్దలు, యువత, తల్లిదండ్రులు మొదలైన వారు, పాఠశాల ను సందర్శించే నాయకులు, అధికారులు ఎవరైనా సరే స్వచ్ఛందంగా ఈ హుండీ లో విరాళంగా తమకు తోచినంత డబ్బు రూపేణా వేస్తే దాన్ని పాఠశాల అభివృద్ధికి ఉపయోగించాలనే ఉద్దేశ్యం తో ఏర్పాటు చేసినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయిని మాధవి అన్నారు. గుడికి వెళ్ళినపుడు ఎలాగైతే విరాళంగా, కానుకలు చెల్లిస్త మో అలాగే జ్ఞానం అందించే బడి లో కూడా ఇలా చేస్తే బడి అభివృద్ధి కి మరింత తోడ్పడుతుందని తెలిపారు. ఇలా పాఠశాల అభివృద్ధి ధర్మనిధి ని ఏర్పాటు చేయడం చాలా మంచి విషయమని, ఇలా మన రాష్ట్రము లోనే ఎక్కడా లేదని సరి కొత్తగా, బడి కి ఉపయోగ పడేలా వున్న ఈ ఆలోచన హర్షనీయమని పలువురు గ్రామస్తులు, పెద్దలు అందరూ ఎమ్ పి పి ఎస్ కొత్తపల్లి పాఠశాల ఉపాధ్యాయులను కొనియాడారు.



## ఎన్నికల ముందు

# కాంగ్రెస్ పార్టీ కీ బిగ్ షాక్

ప్రజాగొంతుక (మెదక్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్. స్థానిక సంస్థల ఎన్నికల ముందు కాంగ్రెస్ కు షాక్ తగిలింది.. మెదక్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి అవుసుల భవాని రాజీనామా చేసింది.. శుక్రవారం పెద్ద శంకరంపేట లో ఉన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించింది.. సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా ఎన్నికైనప్పటి నుంచి పార్టీ సరియైన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీ నిర్వహించే కార్యక్రమాలకు సమాచారం ఇవ్వకపోవడం వివక్ష కాదా అని ప్రశ్నించారు..ఎన్నికలకు ముందు ఎమ్మెల్యే సంజీవరెడ్డి, ఎంపీ సురేష్ కుమార్ శెట్కార్ గెలుపు కోసం ఒక మహిళగా ప్రతి ఇంటికి వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగానని ఆ సందర్భంలో ఎంతోమంది పెద మహిళలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చాను కాని కనీసం ఇందిరమ్మ కమిటీలో కూడా శంకరంపేట మండలంలో నా పేరు లేకపోవడం కాంగ్రెస్ పార్టీలో మహిళలకు ఏ విధమైన వివక్ష ఉందో నాయకులు నా రాజీనామాతో ఇప్పుడైనా గుర్తించాలని అన్నారు.బీసీ మహిళనైన నేను జిల్లా అధ్యక్ష పదవిలో ఉండి కార్యకర్తలకు ప్రజలకు న్యాయం చేయలేకపోతున్నానని ఆత్మాభిమానం చంపుకొని పార్టీలో ఉండలేనని తన రాజీనామాను పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు మొగిలి సునీత కు తమ రాజీనామా పత్రాన్ని ఫ్యాక్స్ ద్వారా పంపుతున్నట్లు తెలిపారు.

# పేదవాడి సొంతింటి కలను నెరవేర్చిన రేవంత్ సర్కార్.

మద్దూరు::(ప్రజాగొంతుక.ప్రతినిది.బాలకృష్ణ) ఆగస్ట్:15::సిద్ధిపేట జిల్లా, మద్దూరు మండలం, గాగిల్లాపురం గ్రామంలో శుక్రవారం నాడు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులైన సుంకోజు సంగీత శ్రీశైలం లతో భూమి పూజ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు సుంకోజు శ్రీశైలం మాట్లాడుతు, గత పది సంవత్సరాల ముందు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక అర్హుడైన



నిరుపేద దళిత కుటుంబాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టిదే, మరియు పది సంవత్సరాల తర్వాత కూడా ప్రస్తుత రోజుల్లో, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించిన ఘనత కూడ కాంగ్రెస్ పార్టీదే అని స్పష్టంగా తెలియజేశారు. ఇది నిజమైన ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. ఈ గత పది సంవత్సరాల కాలం, రాబందుల రాజ్యంలో, నిరుపేదలకు రానీ ఇండ్లు ఇప్పుడు ప్రజా రాజ్యంలో రావడం అనేది సంతోషకరమైన విషయమని తెలియజేశారు, రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో, ప్రతిపక్ష పార్టీలకు పలు నాయకులకు తగిన విధంగా, తప్పని విధంగా, బుద్ధి చెప్తామని అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు రాని మరికొందరు అధైర్య పడవద్దని మరికొద్ది రోజుల్లో రెండవ విడత విడుదల కాబోతుందని తెలియజేశారు. గ్రామ ప్రజలందరూ ఎల్లకాలం సంతోషం తో సంతోషంగా ఉండాలని వారి సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిరుపేదల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జనగాం డీసీసీ అధ్యక్షులుకొమ్మూరి ప్రతాప్ రెడ్డి మరియు మండల కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రజియా, మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇట్టబోయిన కనక చంద్రం, గ్రామ శాఖ అధ్యక్షుడు బండి బాలయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బండి అనూష గణేష్, మేక మల్లేశం మరియు గ్రామశాఖ,చింతల శ్రీను, మేక శ్రీను, నారదాసు పాండారి, నరదాసు నర్సింహాలు ఏలూరి మల్లయ్య, గండు రాములు, ఏలూరి బాలనర్సు మరియు లబ్ధిదారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ ఎంపీడీవో గా నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య

ప్రజా గొంతుక ప్రతినిధి /ఖమ్మం నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య ఖమ్మం జిల్లా ఉత్తమ ఎంపీడీఓ గా అవార్డు అందుకున్నారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఖమ్మం లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు.మండలం లో పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా పట్ల ఆయన చేసిన సేవలకు గుర్తుగా ఈ అవార్డు లభించింది. నేలకొండపల్లి ఎంపీడీఓ ఎర్రయ్య కు అవార్డు రావడం పట్ల పలువురు ఎంపీడీఓ ఎర్రయ్య కు అభినందనలు తెలిపారు...

## కిరాణా, ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



ప్రజా గొంతుక న్యూస్,(ఆగష్టు15) సూర్యాపేట : జిల్లా కేంద్రంలోని కిరాణా అండ్ ఫ్యాన్సీ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో భాగంగా ఆ సంఘం పట్టణ అధ్యక్షులు వెన్న రామచంద్రా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛ , స్వాతంత్ర్యంను అనుభవిస్తున్నామని అన్నారు.ఆ మహనీయుల త్యాగం మరువలేనిదని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి పాలవరపు నరసింహారావు, కోశాధికారి చల్లా విశ్వనాథం,పాలవరపు వెంకటేశ్వర్లు, వీరవెల్లి రామ్మూర్తి, గునక నరసయ్య, గన్నారపు లక్ష్మీ నరసయ్య, సంఘ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ ఐ మోహన్ బాబును కలిసి ఘనంగా సన్మానించిన టీజేఏ జిల్లా కమిటీ

ప్రజా గొంతుక న్యూస్ హుజూర్ నగర్ హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా జిల్లా అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో హుజూర్ నగర్ ఎస్ ఐ గా నూతన బాధ్యతలు చేపట్టిన బి మోహన్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా టీజేఏ కోశాధికారి కొత్తపల్లి మధుసూదన్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ భీమపంగు వెంకటేశ్వర్లు,కోల్లోజు నాగేంద్ర చారి మేళ్లచెరువు మండల టీజేఏ అధ్యక్షుడు కొమ్ము మహేష్, బయ్యారపు రవీంద్ర, పెందుర్తి సతీష్, గోరంట్ల శ్రీనివాస్ మహమ్మద్ యాసిన్ పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న మెదక్ జిల్లా జడ్జి నీలిమ



ప్రజాగొంతుక (పాపన్నపేట ఆగస్టు 15)శుక్రవారం రోజు మెదక్ జిల్లా జడ్జ్ నీలిమ గారు కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకోవడం జరిగింది వీరికి ఆలయ అర్చకు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికి రాజగోపురం నందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది శ్యామ్ రాజ్ సాయిబాబా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

# జాతీయ జెండా ఆవిష్కరణ

శేరిలింగంపల్లి ప్రతినిధి, ఆగష్టు 15 (ప్రజాగొంతుక) : మియాపూర్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ఆధ్వర్యంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే గాంధీ ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. ఈ వేడుకల్లో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, నార్నె శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ%ొ% దేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిన అమరవీరుల త్యాగాలను ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు వెళ్లాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
శనివారం 16 ఆగస్టు 2025



## సరస్వతి మాత విగ్రహా ఆవిష్కరణ.

ప్రజా గొంతుక కొమరవెల్లి : మండలంలోని కిస్తంపేట గ్రామ%శీ% లోని ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి మాత విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట చేసారు. దేవి ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో బిఆర్ఆర్ ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ విగ్రహ ప్రతిష్టాపన నిర్వహించారు. అనంతరం బిఆర్ఆర్ ఫౌండేషన్ బొంగు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో చదివే పిల్లలకు మంచి గుణం, విద్యను రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట మాజీ ఎంపీటీసీ,మాజీ సర్పంచ్, గ్రామ పెద్దలు పలు పార్టీల నాయకులు యువకులు పిల్లలు పాల్గొన్నారు.



## విద్యార్థికి ఆర్థిక సహాయం అందించిన గిద్దెల రమేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం స్వతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహించాలని మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ జెడ్పిహెచ్ఎస్ పడమటి కేశవపూర్ పాఠశాలలో పదో తరగతి చదివిన హర్షవర్ధన్ కు 548 మార్కులు రావడంతో ప్రోత్సహిస్తూ ఆర్థిక సహాయంగా ఐదువేల రూపాయలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు, ప్రజలకు ఎప్పుడూ అండగా ఉంటానని తెలియజేశారు. ఉన్నంత చదువులు చదివి, ఉన్నంత శిఖరాలకు ఎదగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.



## పురగిరి క్షత్రియ పెరిక సంఘం వద్ద జెండా ఆవిష్కరించిన దాచేపల్లి మల్లేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండల కేంద్రంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘం వద్ద జాతీయ జెండా ను అధ్యక్షుడు దాచేపల్లి మల్లేష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు 79వ స్వతంత్రదినోత్సవశభాకాంక్షలుతెలియజేశారు. సత్యనారాయణ,బాలరాజు,( శీధర్,హరి,ఆంజనేయులు ,అనిల్ కుమార్ ,నాగేష్, వెంకటేష్, సిద్ధులు ,కంఠం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక చేర్యాల: పట్టణంలో 79 వ స్వాతంత్రం దినోత్సవ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో పాత బస్టాండ్ దగ్గర జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆనంతరం మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోల్ చంటి మండల పార్టీ అధ్యక్షుడు అనంతుల మల్లేశం మాజీ ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ మాట్లాడుతూ ఎందరో మహనీయులు దేశం కోసం తృణప్రాయంగా జీవితాలను అంకితం చేసి అర్పించిన త్యాగాలు రక్తతర్పణం స్వాతంత్ర ఫలం అని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఇన్చార్జి శివ గారి అంజయ్య,పట్టణ ప్రధాన కార్యదర్శి గోనే హరి, కార్యదర్శి బురగోని తిరుపతి గౌడ్, వార్డు ఇన్చార్జులు, మంచాల కొండయ్య, పచ్చి మడ్ల సిద్ధిరాములు గౌడ్, నాయకులు ఎండి ఇక్బాల్, బుట్టి ఆగమల్లు, సిద్ధి లింగం గుప్తా ,బిరెడ్డి ఇన్నారెడ్డి, కాశెట్టి భాగయ్య, రాళ్ల బండి పరిపూర్ణ%శీ%, పాక పరుశరాములు, చింతల పరశు రాములు, రాచకొండ శ్రీను, కూరపాటి మధు, పచ్చి మడ్ల మానస, బుడిగే శ్రీను గౌడ్, కాలకోట రవీందర్రావు, బోడిగం మైపాల్ రెడ్డి, యాట నాగయ్య, పచ్చిమడ్ల బాచి గౌడ్ , భూమిగారి రాజేందర్, బండి సుదర్శనం గౌడ్ , పాక బాలయ్య ఔచర్ల కిషోర్, బంగారు గళ్ళకిరణ్, బుర గోని రంజిత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ జెండాను ఆవిష్కరించిన పిఎసిఎస్ చైర్మన్

## పిఎసిఎస్ చైర్మన్ ను సన్మానించిన జర్నలిస్టు లు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. పిఎసిఎస్ సంఘం కార్యాలయం వద్ద జాతీయ జెండాను చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ డైరెక్టర్లు, సీఈవో బాలస్వామి, నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం సహకార సంఘాల పాలకవర్గాల గడువు ఆరు నెలలు కొనసాగించడంతో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ బచ్చన్నపేట జర్నలిస్టు లు శాలువలతో సన్మానించారు.



## ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.



ప్రజా గొంతుక కొమురవెల్లి : అందరిని సమానంగా చూస్తూ స్వాతంత్ర ఫలాలు సమానంగా అందిన నాడే నిజమైన స్వాతంత్రం తెచ్చుకున్నామని కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ శాఖల్లో నిర్వహించిన 79వ స్వాతంత్ర పంద్రాగస్టు వేడుకల్లో మహదేవుని శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 79వ స్వాతంత్ర వేడుకలు వాడవాడల ఎంతో ఘనంగా జరుగుతూ మువ్వన్నెల జెండా పతాకం ఎగుర వేస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త లింగంపల్లి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి సానాది భాస్కర్, కార్యదర్శులు సార్ల లింగం, పంజాల మల్లేశం, బుడుగె బిక్షపతి, సాములపల్లి రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు లింగంపల్లి కనకరాజు, ఫ్యాక్స్ డైరెక్టర్ బత్తిని నర్సింలు గౌడ్, ఆర్గనైజర్ సెక్రెటరీ జంగాని రవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు బొచ్చు ఎల్లయ్య యాదవ్, బీసీ సెల్ అధ్యక్షుడు గొల్లపల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరుపుల రాజు, మండల, సోషల్ మీడియా చింతల రమేష్, పబ్బోజు రాములు, మేడికుంట శ్రీనివాస్, పోతుగంటి రవి, పుట్ట రమేష్, దొడ్ల విష్ణు, సార్ల కనుకయ్య, ఏదుల గణేష్ ఉప్పల వంశీకృష్ణ, ఎక్కలదేవి మల్లికార్జున్, గుండ మహేష్, దువ్వల శ్రీనివాస్, ఎనిశెట్టి కిరణ్, గోదాల నవీన్, లింగంపల్లి మహేష్,వడ్డూరి రవి, సెలవేరు మల్లేశం, కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు.



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామంలో ఉన్నటువంటి మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల లో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు బచ్చన్నపేట బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ మరియు వారి స్నేహితులు కన్నె అశోక్, కుక్కల కిషన్, లు కలిసి విద్యార్థులకు యూనిఫామ్, టై బెల్ట్, మరియు షూ అందజేయడం జరిగింది. అలాగే వారు మాట్లాడుతూ మేం చదువుకున్నటువంటి పాఠశాలలో విద్యార్థులకు సహాయం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు చదువుకొని గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలకు మరియు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. అలాగే ప్రతి తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలు కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు.

## గంజాయి సరఫరా వ్యక్తుల అరెస్టు



నల్లగొండ జిల్లా ప్రతినిధి: ప్రజా గొంతుక న్యూస్: ఆగస్టు:15నల్గొండ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, హాలియా పోలీసులు ఈ రోజు ఉదయం పంగవానికుంట తండా శివారున, ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ దగ్గర అల్వాల్ "%ళ%" రోడ్ వద్ద గంజాయి సరఫరా చేసుకుంటున్న ముగ్గురు వ్యక్తులను పట్టుకున్నారు. అరెస్టయిన వారు: 1. వజ్రాల రాజశేఖర్ తండ్రి మల్లయ్య, వయసు: 22 సం%శ్రీశ్రీ%లు, కులం: ముదిరాజు, వృత్తి: టైలర్, నివాసం: సిరిగిరిపాడు గ్రామం, వెల్దుర్తి మండలం, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్2. కుందాల వేణు తండ్రి వెంకన్న, వయసు: 19 సం%శ్రీశ్రీ%లు, కులం: వడ్డెర, వృత్తి: %ణజీ% ఆపరేటర్, నివాసం: పెంగవాణనికుంట తండా, అనుముల మండలం, నల్గొండ జిల్లా3. గురజాల మహేందర్ తండ్రి వెంకటయ్య, వయసు: 26 సం., కులం: మాదిగ, వృత్తి పెయింటర్, నివాసం: అల్వాల్ గ్రామం, తిరుమలగిరి (సాగర్) మండలం, నల్గొండ జిల్లాపై నేరస్తుల వద్ద నుండి 1.650 కిలోల గంజాయి (విలువ రూ.40,000/-), ఒక పల్సర్ బైక్ (%ఝూ-36-హా=%-6365), మరియు రూ.2,000/- నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ గంజాయి సరఫరాకు సంబంధించిన గడిగంటి అచ్చయ్య మరియు తిరుమలకొండ యేసుబాబు పరారీలో ఉండగా, వీరి కోసం శోధిస్తున్నారు. కావున వీరిపై %చీణూూ% చట్టం కింద కేసు నమోదు చేసి పై ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపరుస్తాము. ఈ ఆపరేషన్లో కృషి చేసిన డి. సతీష్ రెడ్డి, సిఐ హాలియా ని, సాయి ప్రశాంత్, ఎస్ఐ హాలియా ని మరియు హాలియా పి.ఎస్. సిబ్బందిని మిర్యాలగూడ %ూణూూ% శ్రీ రాజశేఖర రాజు అభినందించారు.



## బిజెపి పార్టీ నాయకుల ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

మద్దూరు (ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ) ఆగస్ట్:15::79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా, సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మోకు ఉదయ్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో శుక్రవారం నాడు జాతీయ పథకాన్ని ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా వారు మండల ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి, స్వాతంత్ర్య సమరయోధుల పోరాట బలం, అమర వీరుల త్యాగఫలం, బ్రిటీష్ పాలకులపై తిరుగులేని విజయం, సామ్రాజ్యవాదుల సంకెళ్లు తెంచుకుని, భరతజాతి విముక్తి పొందిన చరిత్రాత్మకమైన రోజు అని వారికి తెలియజేశారు. ప్రజా స్వామ్యాన్ని విరాజిల్లుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ ప్రజల గొంతుకు న్యాయం చేస్తూ భవిష్యత్తులో ప్రజల ఆకాంక్షల కొరకు ప్రభుత్వాలు పనిచేస్తూ సాధించుకున్న స్వాతంత్ర్యంలో అందరం కలిసి ప్రజాస్వామికంగా రక్షించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ష ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



(ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 15:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 6వ డివిజన్‌లోని గుర్రంగూడ, శ్రీనివాసపురం మరియు పంచాయతీ రాజ్ నగర్ కాలనీల్లో భారీ వర్షాల ప్రభావిత ప్రాంతాలను పర్యటించిన మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నీరు నిల్వ సమస్యలపై కాలనీవాసులతో మాట్లాడి కారణాలు తెలుసుకున్నారు.

## మండల కేంద్రం లో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు



ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల కేంద్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి,జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతోమంది త్యాగధనుల పోరాటం ఫలితంగా మన దేశం స్వాతంత్ర్యం పొందిందని,స్వాతంత్ర్య పోరాట వీరులను గుర్తు చేసుకున్నారు. దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా మహేష్ రెడ్డి



ప్రజా గొంతుక,చౌడాపూర్: చౌడాపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న మహేష్ రెడ్డి విధి నిర్వహణలో తన బాధ్యతలను తూచా తప్పకుండా పాటిస్తూ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న తన సేవలను,గ్రామ అభివృద్ధిలో తన యొక్క పనిని గుర్తించి 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తనను ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా గుర్తించి కలెక్టర్ ప్రతీక్ జైన్ చేతుల మీదగా నేరెళ్లపల్లి మహేష్ రెడ్డి ఉత్తమ ఉద్యోగి అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల ప్రజలు అభినందనలు తెలిపారు.